


# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ విశాఖపట్నం పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర సంపుటి:45 సంచిక సోమవారం 29 సెప్టెంబర్ 2025 ఎడిటర్ కంచర్ల కంచర్ల అచ్యుతరావు పే పేజీలు 16 వేల రూ7/-

శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నం తూర్పుగోదావరి పశ్చిమగోదావరి కృష్ణ గుంటూరు ప్రకాశం నెల్లూరు కర్నూలు కడప హైదరాబాద్

మృతుల కుటుంబాలకు

## 20లక్షల ఆర్థికసాయం

భాదితుకుల 2లక్షలు సాయం అందిస్తా

ఈసాయం వారి కుటుంబాల్లో వెలుగులు నింపదు

భాథిత కుటంబాలకు

తనపార్టీ ఎప్పుడూ అండగా ఉంటుంది

టీవీకే అధినేత విజయ్ వెల్లడి



2లో

# రాష్ట్ర వ్యాప్తంగా 60 వేల సభలు

### జిఎస్‌టి, ప్రభుత్వ కార్యక్రమాల ప్రచారం కోసం నిర్వహించండి-టిడిపి నేతలకు బాబు పిలుపు



అమరావతి బ్యూరో : జిఎస్‌టి 2తో పాటు ప్రభుత్వ కార్యాక్రమాలు వివరించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 60 వేల సభలు నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు నాయడు ఆ పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. టిడిపి ఎమ్మెల్యేలు, నేతలతో ఆదివారం ఆయన టెలికాన్ఫ్‌రెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిఎస్‌టి సంస్కరణల ఫలాలు, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు అక్టోబర్ 19వరకు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, 1.60కోట్ల కుటుంబాలను కలవాలని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలు హిట్ అవ్వడంత ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతోందన్నారు. మెగా డిఎస్సి మెగా హిట్ అయ్యిందని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలో 4.71లక్షల మందికి ఉద్యోగాలిచ్చామన్నారు. తల్లికి వందనం, స్త్రీ శక్తి,అన్నదాత సుఖీభవ, దీపం-2 వంటి పథకాలు విజయవంతం చేశామని తెలిపారు. అన్న క్యాంటీన్ల ద్వారా పేదల కడుపులు నింపుతున్నామన్నారు. హంద్రీనీవా పూర్తి చేసి కుప్పంకు నీళ్లు ఇచ్చామన్నారు. పోలవరంతో ఇతర సాగునీటి ప్రాజెక్టులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నామని వెల్లడించారు. సముద్రం పాలవుతున్న నీటిఉపయోగించుకుంటే కరువు లేకుండా చేయొచ్చన్నారు. అక్టోబర్ 4వ తేదిన 'ఆటోడ్రైవర్ల సేవలో ..' కార్యక్రమాన్ని ప్రారంభించి ఆటో, క్యాబ్ డ్రైవర్లకు వర్తింపచేస్తామన్నారు. ప్రతి లబ్ధిదారునికి రూ.15వేలు ఇస్తున్నామని తెలిపారు. వ్యవస్థలను గాడిలో పెట్టి సక్రమంగా నిర్వహించినప్పుడు, సంస్కరణలను సమర్ధవంతంగా అమలు చేసినప్పుడు ప్రజలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై తరువాయి2లో

8 రాష్ట్రాల్లో ఉపఎన్నికలకు


## 470 మంది పరిశీలకులు



2లో

# అక్టోబర్ 2న ఖాదీ వస్త్రాలే ధరించండి

### మన్‌కీ బాత్‌లో ప్రధాని మోదీ



'న్యూఢిల్లీ (మనసులోమాట)సెప్టెంబర్28:వికసిత్ భారత్' లక్ష్య సాధనకు దేశ ప్రజలు స్వయం సమృద్ధి బాటలో నడవడం తప్పనిసరని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇందుకోసం స్వదేశీ తయారీ ఉత్పత్తులే విక్రయించాలని దేశ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మన్‌కీ బాత్ 126వ కార్యక్రమంలో ఆదివారం మోదీ మాట్లాడుతూ.. అక్టోబర్ 2న గాంధీ జయంతి ని పురస్కరించుకొని ప్రజలంతా ఖాదీ వస్త్రాలు కొనుగోలు చేసి.. ధరించాలని కోరారు. స్వాతంత్ర్య పోరాట సమయంలో స్వదేశీ ఉత్పత్తులపై మహాత్మా గాంధీ ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించారన్నారు. కాలక్రమంలో ఖాదీకి ప్రజాదరణ క్షీణించినప్పటికీ.. గత 11 ఏళ్లుగా మళ్లీ ఖాదీ ఉత్పత్తి పెరిగిందని అన్నారు.ప్రపంచ ఆర్థిక రంగం అస్థిరతను, అనిశ్చితిని ఎదుర్కొంటున్న తరుణంలో మిగతా దేశాల మాదిరిగానే మనం కూడా సొంత ఆర్థిక ప్రయోజనాల విషయంలో అప్రమత్తంగా తరువాయి2లో

నా కోసం కాదు..

## భవిష్యత్తు తరాల కోసం ఫ్యూచర్ సిటీ



2లో

ఉత్సాహవంతులైన నిరుద్యోగులకు... విలేకరులకు కంచర్ల మీడియా గ్రూప్ నుంచి అద్భుతమైన ఉద్యోగ అవకాశాలు

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఎలక్ట్రానిక్, ప్రింట్ మరియు డిజిటల్ మీడియాలో సరికొత్త సంచలనం

"కంచర్ల మీడియా గ్రూప్"

సంబంధిత ఉద్యోగాలు

- మార్కెటింగ్ టీమ్ లీడర్స్
- మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్
- జిల్లా బ్యూరోలు
- స్టాఫ్ రిపోర్టర్లు
- స్ట్రింగర్స్/రూరల్ రిపోర్టర్స్
- సర్క్యులేషన్ ఇంచార్జ్ లు
- డిటిపి ఆపరేటర్స్
- సబ్ ఎడిటర్స్
- డెస్క్ ఇంచార్జ్ లు
- యాడ్ డిజైనర్స్
- కంటెంట్ రైటర్స్
- యాంకర్స్/ న్యూస్ ప్రెజెంటర్స్
- ప్రోగ్రామ్ మేనేజర్ లు
- వీడియో ఎడిటర్స్
- వీడియో గ్రాఫర్స్
- అకౌంటెంట్
- రిసెప్షనిస్ట్
- ఆఫీసు బాయ్స్

విశాఖపట్నం, విజయనగరం మరియు శ్రీకాకుళం జిల్లాలకు, ఆ జిల్లాలలోని మండలాలకు టీమ్ లీడర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్/ప్రమోటర్స్ మరియు రిపోర్టర్స్ అత్యవసరంగా కావలెను

- అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత - కొత్తవారికి అవకాశం
- స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడును
- జీతం : రూ.10, 000/- నుండి 40, 000/- లు వరకు ( టిఏ & డిఏ లు అదనం)
- ప్రతీ ఏటా జీతం పెరుగుదల..
- ప్రతీ ఒక్కరికీ ప్రమాద బీమా మరియు ఆరోగ్య బీమా సౌకర్యం

కంచర్ల మీడియా గ్రూపుతో.. మీ భవిష్యత్తుకు భరోసా...

నేరుగా సంప్రదించండి : 81254715809/0891-4540746

వేదిక :

కంచర్ల మీడియా గ్రూప్
విశాఖపట్నం,విజయవాడ, తిరుపతి, హైదరాబాద్
Email : admin@kancharlatv.com/marketing.kancharlamedia@gmail.com



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
సోమవారం 29 సెప్టెంబర్ 2025

# మృతుల కుటుంబాలకు 20లక్షల ఆర్థికసాయం

కరూర్ (మనసులోమాట)సెప్టెంబర్28: తమిళ సినీ నటుడు, టీవీకే అధినేత విజయ్ తన ప్రచార సభలో జరిగిన దుర్ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కరూర్‌లో జరిగిన తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు భారీ ఆర్థిక సాయాన్ని ప్రకటించి తన బాధ్యతను చాటుకున్నారు. ఈ విషాద ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 20 లక్షల చొప్పున పరిహారం అందించనున్నట్లు విజయ్ తెలిపారు. అలాగే గాయపడి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి రూ. 2 లక్షల ఆర్థిక సాయం అందజేయనున్నట్లు వెల్లడించారు. తాను ప్రకటించిన ఈ మొత్తం వారి కుటుంబాల్లో వెలుగులు నింపలేదని, వారికి జరిగిన నష్టాన్ని పూడ్చలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు తాను, తన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని విజయ్ హామీ ఇచ్చారు. కాగా శనివారం కరూర్ పట్టణంలో విజయ్ నిర్వహించిన ప్రచార సభకు భారీగా జనం తరలివచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో జరిగిన తొక్కిసలాటలో 39 మంది ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన తమిళనాడులో తీవ్ర విషాదాన్ని నింపింది.

**తొక్కిసలాట నా హృదయాన్ని ముక్కలు చేసింది**

తమిళనాడులోని కరూర్‌లో తన ప్రచారసభలో జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రముఖ నటుడు, టీవీకే పార్టీ వ్యవస్థాపకుడు విజయ్ స్పందించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. "నా హృదయం ముక్కలైంది. నేను భరించలేని బాధ, దుఃఖంలో ఉన్నాను. ఆ బాధ పదాల్లో వర్ణించలేనిది. కరూర్‌లో ప్రాణాలు కోల్పోయిన నా ప్రియమైన సోదరులు, సోదరీమణుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" అని విజయ్ పేర్కొన్నారు. తమిళనాడు కరూర్‌లో విజయ్ ప్రచార ర్యాలీలో ఈ తొక్కిసలాట ఘటన చోటుచేసుకుంది. ఇందులో 39 మంది ప్రాణాలు కోల్పోగా.. 50 మందికి పైగా గాయపడ్డారు. విజయ్ ప్రసంగిస్తుండగా.. కొందరు ఒక్కసారిగా ఆయనకు సమీపానికి వచ్చేందుకు ప్రయత్నించారు. దీంతో తొక్కిసలాట జరిగింది. షెడ్యూల్ ప్రకారం మధ్యాహ్నం రావాల్సిన విజయ్.. ఆరు గంటలు ఆలస్యంగా కరూర్‌కు చేరుకోవడం, ఊహించిన దానికంటే ఎక్కువ మంది ప్రజలు ర్యాలీలో పాల్గొనడమే ఈ ఘటనకు కారణాలుగా తెలుస్తోంది. తొక్కిసలాటపై దర్యాప్తునకు రాష్ట్ర ప్రభుత్వం విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసింది.

**కరూర్ తొక్కిసలాట ఘటనపై మద్రాస్ హైకోర్టుకు విజయ్**

శనివారం తమిళనాడులోని కరూర్‌లో తమిళగ వెట్రీ కజగంఅధినేత విజయ్ నిర్వహించిన ర్యాలీలో తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఈ తొక్కిసలాటపై స్వతంత్ర దర్యాప్తు కోరుతూ విజయ్ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. తొక్కిసలాటపై స్వయంగా విచారణ కోరుతూ హైకోర్టు అత్యవసర విచారణకు అనుమతించింది. పూజ సెలవుల కారణంగా కోర్టు వారం రోజులు మూసివేయబడినప్పటికీ ఈ అత్యవసర పిటిషన్‌ను న్యాయమూర్తి అంగీకరిస్తూ సోమవారం కేసు విచారణకు వచ్చే అవకాశం ఉందని సమాచారర్యాలీ జరుగుతుండగా రాళ్లు రువ్వడంతో పాటు పోలీసులు లాఠీ ఛార్జ్ చేయడంతో గందరగోళ పరిస్థితులు నెలకున్నట్లు టీవీకే పిటిషన్ లో పేర్కొంది. ఈ సంఘటనకు సంబంధించి టీవీకే 'కుట్ర కోణం' జరిగిందని, స్వతంత్ర సంస్థ ద్వారా పార్టీ మద్రాస్ హైకోర్టును సుమోటోగా దర్యాప్తు కోరుతున్నట్లు తెలుస్తోంది. రిటైర్డ్ జడ్జి అరుణా జగదీశన్ నేతృత్వంలోని కమిషన్ ఆదివారం మధ్యాహ్నం కరూర్‌కు చేరుకుంటుందని ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ చెప్పిన తర్వాత ఇది జరిగింఆగస్టులో ర్యాలీలు నిర్వహించడానికి అధికారులను అనుమతించేందుకు ఆదేశించాలని టీవీకే పార్టీ హైకోర్టును ఆశ్రయించింది. అప్పట్లో ఈ తొక్కిసలాట వంటి అవాంఛనీయ సంఘటన జరిగితే జవాబుదారీతనంపై కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. విజయ్ తన సమావేశాలు చట్టబద్ధంగా జరిగేలా చూసుకోవాలని, గర్భిణీ స్త్రీలు, వికలాంగులు ర్యాలీలకు హాజరు కావద్దని కోరడం ద్వారా ఇతరులకు ఒక ఉదాహరణగా ఉండాలని కోర్టు మౌఖికంగా వ్యాఖ్యానించినట్లు తెలిసిందిఆరోగ్య కార్యదర్శి పి. సెంథిల్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ.. మొత్తం 95 మంది ఆసుపత్రిలో చేరారని, 51 మంది ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలో, మిగిలిన 44 మంది ప్రైవేట్ ఆసుపత్రులలో చేరారు. 39 మంది ప్రాణాలు కోల్పోయినట్లుగా ఆయన స్పష్టం చేశారు. విజయ్ మరియు టీవీకే పార్టీ మృతుల కుటుంబానికి రూ. 20 లక్షలు, గాయపడిన వారికి రూ. 2 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు.

# రాష్ట్ర వ్యాప్తంగా 60 వేల సభలు

మొదటి పేజీ తరువాయి

తప్పుడు ప్రచారం చేయడమే వైసిపి పనిగా పెట్టుకుందని విమర్శించారు. ఆ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి డుమ్మా కొట్టారని, మండలిలో మాత్రం ఎమ్మెల్సీలు రకరకాల డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం చేసే మంచి పనితో పాటు, వైసిపి చేసే దుష్ప్రచారాలను, డ్రామాలను ప్రజలకు వివరించాలని బాబు పార్టీ నేతలకు సూచించారు.

ఏ పని చేసినా ప్రజామోదం ఉందా? లేదా? అనేది చూసుకోవాలని చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలు, నేతల పనితీరుపై అనునిత్యం ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నామని తెలిపారు. మంచి చేసిన వారిని ప్రోత్సహిస్తానని, మాటలు చెప్పి కాలక్షేపం చేసేవారికి తన వద్ద స్థానం లేదన్నారు.

# అక్టోబర్ 2న ఖాదీ వస్త్రాలే ధరించండి

మొదటి పేజీ తరువాయి

ఉండాలని, స్వదేశీ ఉత్పత్తుల వాడకానికి పెద్దపీట వేయాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలు కూడా విభేదాలను పక్కనబెట్టి దీనిపై దేశవ్యాప్త విప్లవానికి నడుం బిగించాలని, కేవలం భారతీయులు తయారుచేసిన వస్తువులనే కొనుగోలు చేయాలన్నారు. భారత పుత్రికలు ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కోగలరు.. భారత నావికాదళానికి చెందిన ఇద్దరు అధికారిణులు, లెఫ్టినెంట్ కమాండర్ దిల్నా, లెఫ్టినెంట్ కమాండర్ రూపల ధైర్య సాహసాలను ప్రధాని మోదీ ప్రశంసించారు. సముద్ర గర్భంలో వారు చూపుతున్న తెగువను కొనియాడారు. భారత పుత్రికలు కఠినమైన పరిస్థితులను సైతం సమర్థంగా ఎదుర్కొంటూ ముందుకు సాగుతున్నారన్నారు. మన్‌కీ బాత్‌లో భాగంగా వారిరువురితో ఫోన్‌లో సంభాషించారు. భగత్ సింగ్, లతా మంగేష్కర్‌లకు నివాళి..స్వాతంత్ర్య సమర యోధుడు భగత్ సింగ్ భారతరత్న, ప్రముఖ గాయని లతా మంగేష్కర్‌ల జయంతి సందర్భంగా ప్రధాని మోదీ వారికి శ్రద్ధాంజలి ఘటించారు. దేశ స్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్ ఉరికంబం ఎక్కారని..దానికి ముందు ఆయన ఆంగ్లేయులకు లేఖ రాశారని అన్నారు. ఇందులో తమను ఉరి కంబాలకు బదులు తూటాలతో చంపాలని భగత్‌సింగ్ కోరినట్లు తెలిపారు. ఆ లేఖ ఆయన సాహసానికి నిదర్శనమని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో భగత్ సింగ్ ఎప్పుడూ ముందుండే వారన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని యువతకు సూచించారు. ప్రముఖ గాయని లతా మంగేష్కర్ పాడిన దేశభక్తి గీతాలు ప్రజలపై తీవ్ర ప్రభావాన్ని చూపా-యన్నారు. భారతీయ సంస్కృతి, సంగీతంపై ఆసక్తి ఉన్న ఎవరైనా ఆమె పాటలను విని మంత్రముగ్ధులైపోతారని కొనియాడారు.

# నా కోసం కాదు.. భవిష్యత్తు తరాల కోసం ఫ్యూచర్ సిటీ

హైదరాబాద్,(మనసులోమాట)సెప్టెంబర్28: రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీరాన్‌పేటలో దాదాపు 30 వేల ఎకరాల్లో నిర్మించే ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ భవనానికి, రావిర్యాల-ఆమన్ గల్ గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్-1కు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం మీరా‰న్‌పేటలో ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్ మాట్లాడుతూ... ఫ్యూచర్ సిటీపై కొందరు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని, తనకు ఇక్కడ భూములు ఉన్నందువల్లే ఫ్యూచర్ సిటీ కడుతున్నానని అంటున్నారని సీఎం పేర్కొన్నారు. నా కోసం కాదు.. భవిష్యత్తు తరా కోసం ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నామని చెప్పారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి, నారా చంద్రబాబు నాయుడు ముందుతరాల కోసం ఆలోచించారు. అందువల్లే హైటెక్ సిటీ, శంషాబాద్ ఎయిర్ పోర్ట్, ఓఆర్ఆర్ వచ్చాయని, గత పాలకుల నుంచి మంచి ఉంటే నేర్చుకోవాలని వ్యాఖ్యానించారు. ఎన్నాళ్లన్ని ఇంకా విదేశాల గురిచి చెప్పుకుంటాం.. మనం కూడా అలా తయారు కావాలి కాదా.. అని అన్నారు. నాకు పదేళ్ల సమయం ఇవ్వండి.. న్యూయార్క్ ను మరిపించే నగరం కడతా, 70 ఏళ్ల గడిచిపోయ్యాయి. ఇప్పుడు కూడా మన గురించి ప్రపంచం మన గురించి మాట్టాడుక్కు పనులు చేయొద్దా అని ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధి పనుల వల్ల కొందరికి ఇబ్బందులు కలగవచ్చు, భారత్ ఫ్యూచర్ సిటీకి ఏం తక్కువ..? అన్ని అవకాశాలు ఉన్నాయి అని సీఎం మాట్లాడారు. అందుకే ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నానికి 12 లైన్ల రోడ్డు వేయబోతున్నామని, అలాగే చన్నైకి బుల్లెట్ ట్రైన్ వయా అమరావతికి కేంద్ర ప్రభుత్వం ఒప్పుకుందన్నారు. ఫ్యూచర్ సిటీలో 500 ఫార్చ్యూన్ కంపెనీలు కొలువు తీరాలన్నది నా స్వప్నం అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్ లో ప్రస్తుతం 80 ఫార్చ్యూన్ కంపెనీలే ఉన్నాయని, ఫ్యూచర్ సిటీ విషయంలో చిన్న చిన్న సమస్యలు ఉంటే పరిష్కరించుకుంటామని, చిన్న చిన్న విషయాలకు కోర్టులకు వెళ్లి ఇబ్బంది పడవద్దని సీఎం అభ్యర్థించారు.

## 8 రాష్ట్రాల్లో ఉపఎన్నికలకు

# 470 మంది పరిశీలకులు

న్యూఢిల్లీ బ్యూరో : బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, ఎనిమిది రాష్ట్రాల్లో ఉపఎన్నికల కోసం మొత్తం 470 మంది సీనియర్ అధికారులను ఎన్నికల సంఘం పరిశీలకులుగా నియమించింది. ఈ విషయాన్ని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పరిశీలకుల్లో 320 మంది ఐఎఎస్, 60 మంది ఐపిఎస్, 90 మంది ఐఆర్ఎస్/ఐఆర్ఎఎస్/ఐసిఎఎస్ తదితర సేవలకు చెందిన వారు ఉన్నారు. వీరు ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, విశ్వసనీయతను నిర్ధారించడమే లక్ష్యంగా పర్యవేక్షిస్తారని ఎన్నికల సంఘం తెలిపింది. ఎన్నికల సమయంలో చట్టం, శాంతి భద్రతల పరిస్థితిని పరిశీలించేందుకు జనరల్, పోలీసు పరిశీలకులు వ్యవహరించగా, అభ్యర్థులు ఖర్చు చేసే ఎన్నికల వ్యయాన్ని పరిశీలించేందుకు ఎక్స్పెండిచర్ పరిశీలకులను నియమించామని కమిషన్ తెలిపింది. ఈ ఏడాది చివరిలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు మరో ఏడు స్థానాల్లో ఉప ఎన్నికలు నిర్వహించేందుకు ఇసి సిద్ధవ-ువుతోంది. తెలంగాణ (జూబ్లీహిల్స్)తో పాటు జమ్మూకాశ్మీర్ (బద్గామ్, నాగ్రోటా), రాజస్థాన్ (అంటా), జార‰ండ్ (ఘాట్శిలా), పంజాబ్ (తర్న్ తారన్), మిజోరాం (డంపా), ఒరిస్సా (నౌపాడా)లో ఉపఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల నిర్వహణలో భాగంగానే ఎన్నికల సమ-యంలో అవకతవకలకు తావులేకుండా చూడటం, క్షేత్రస్థాయిలో నిష్పక్షపాత పోటీ వాతావరణం కల్పించడం కోసం జనరల్, పోలీసులు, ఖర్చుల పరిశీలకులను ఇసి నియమించింది. అక్టోబర్ తొలివారంలో బీహార్‌లో ఎన్నికల సంసిద్ధతపై సమీక్ష నిర్వహించనున్న ఇసి.. అంతకుముందు రోజే పరిశీలకులకు దిశానిర్దేశం చేయనుంది. 243 మంది సభ్యులున్న బీహార్ అసెంబ్లీ గడువు ఈ ఏడాది నవంబర్ 22తో ముగియనుంది. బీహార్‌లో ఇప్పటికే ఓటర్ల జాబితాకు సంబంధించి ప్రత్యేక సమగ్ర సవరణను (ఎస్ఐఆర్) పూర్తి చేయగా. ఇందుకు సంబంధించిన అంశం సుప్రీం కోర్టు విచారణలో ఉంది.

# ఏపీలో తగ్గనున్న విద్యుత్ ఛార్జీలు

**ట్రూ అప్ ను ట్రూ డౌన్ చేసిన ప్రభుత్వం**

**నవంబర్ నుంచి అమల్లోకి రానున్న విద్యుత్ ఛార్జీల తగ్గింపు ధరలు**



అమరావతి(మనసులోమాట)సెప్టెంబర్28: ఏపీ ప్రజలకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. గత ప్రభుత్వం మోపిన విద్యుత్ ఛార్జీల భారాన్ని తగ్గిస-ున్నట్లు ప్రకటించింది. ట్రూఅప్ పేరుతో వైసీపీ ప్రభుత్వ హయాంలో వసూలు చేసిన సుమారు 923.55 కోట్లను ప్రస్తుతం మినహాయించనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు ఏపీఈఆర్‌సీ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నవంబర్ నెల నుంచి వచ్చే ఏడాది అక్టోబర్ వరకు విద్యుత్ బిల్లుల భారం తగ్గనుంది. గత ఐదేళ్లలో ట్రూఅప్ పేరుతో విద్యుత్ ఛార్జీల బాదుడే తెలిసిన వినియోగదారులకు కూటమి ప్రభుత్వం ట్రూడౌన్ (ఛార్జీల తగ్గింపు) ను పరిచయం చేస్తోందని విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను డిస్కంలు రూ. 2,758.76 కోట్లకు ట్రూఅప్ కోసం దాఖలు చేయగా ఏపీఈఆర్‌సీ మాత్రం రూ. 1,863.64 కోట్లకే ఆమోదం తెలిపింది. డిస్కంలు వినియోగదారుల నుంచి రూ. 2,787 కోట్లు వసూలు చేశాయి. దీంతో ఆ మొత్తం నుంచి రూ. 1,863.64 కోట్లను మినహాయించి మిగిలిన రూ. 923.55 కోట్లను వినియోగదారులకు తిరిగి చెల్లించాలని ఏపీఈఆర్‌సీ ఆదేశించింది. దీంతో ఈ మొత్తాన్ని ట్రూడౌన్ ఛార్జీల రూపంలో నవంబర్ నుంచి వచ్చే ఏడాది అనగా 2026 అక్టోబర్ వచ్చే విద్యుత్ బిల్లుల్లో సర్దుబాటు చేస్తారు. దీని వల్ల యూనిట్‌కు 13 పైసలు చొప్పున వినియోగదారులకు లబ్ధి చేకూరనుంది.

**ట్రూఅప్.. ట్రూడౌన్..**

ట్రూఅప్ అంటే ఛార్జీల పెంపు అయితే.. ట్రూడౌన్ అంటే ఛార్జీల తగ్గింపు. వినియోగదారుల నుంచి ట్రూఅప్ పేరుతో వసూలు చేసిన మొత్తం కన్నా తక్కువ ఖర్చు అయితే.. డిస్కంల దగ్గర నుంచి ఆ మిగిలిన మొత్తాన్ని వసూలు చేసి వినియోగదారులకు సర్దుబాటు చేయడాన్నే ట్రూడౌన్ అంటారు.

# డిప్యూటీ సీఎం పవన్‌కు సీఎం చంద్రబాబు పరామర్శ



**ప్రధాని పర్యటన, ఆటో డ్రైవర్ల సేవలో, జీఎస్టీ ఉత్సవ్‌పై భేటీలో చర్చ**

హైదరాబాద్(మనసులోమాట)సెప్టెంబర్28: తీవ్ర జ్వరంతో బాధపడుతోన్న ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరామర్శించారు. హైదరాబాద్‌లోని పవన్ కళ్యాణ్ నివాసానికి సీఎం చంద్రబాబు ఆదివారం వెళ్లారు. ఆరోగ్య పరిస్థితిని గురించి పవన్ కళ్యాణ్‌ను అడిగి తెలుసుకున్నారు. జ్వరం నుంచి ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అక్టోబర్ 4వ తేదీన ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభించనున్న నేపథ్యంలో ఆ అంశంపై డిప్యూటీ సీఎం తో చర్చించారు. ఆటో డ్రైవర్ల కోసం చేపట్టే ఈ పథకం కూడా మన్ననలు పొందుతుందనే విశ్వాసం ఉన్నట్లు పవన్ తెలిపారు. జీఎస్టీ 2.0 సంస్కరణలలో భాగంగా రాష్ట్రంలో చేపట్టనున్న జీఎస్టీ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహణపైనా చర్చించారు. వచ్చే నెల 16వ తేదీన ప్రధాని మోదీ శ్రీశైలం రానున్న సందర్భంగా రోడ్ షో నిర్వహణ విజయంతం చేసే అంశంపై ఇర-ువురు నేతలు మాట్లాడుకున్నారు. వీటితో పాటు డీఎస్సీ అంశం కూడా ఇద్దరు నేతల మధ్య చర్చకు వచ్చింది. మెగా డీఎస్సీని విజయవంతంగా నిర్వహించి ఒకేసారి 15,941 మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇవ్వడాన్ని పవన్ కళ్యాణ్ ప్రస్తావించారు. ఉద్యోగాలకు ఎంపికైనవారికి నియామక పత్రాలు అందించే కార్యక్రమాన్ని నిర్వహించి యువతలో మనోధైర్యాన్ని, స్ఫూర్తిని నింపారని ముఖ్యమంత్రి చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.

# మోసానికి చిరునామాగా ఆంగ్ల భాష కీర్తి గడించింది

**రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ డిమాండు**



-రాజమండ్రి, సెప్టెంబరు 28 (మనసులో మాట):
న్యాయ స్థానాల్లో సైతం మాతృ భాషలోనే తీర్పులు అమలు చేస్తేనే ఆంగ్ల నేరాలు తగ్గుముఖం పడతాయని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పీసీ) ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన పార్టీ వారాంతపు సమావేశంలో ఆర్పీసీ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ అన్నారు. మోసాలకు, అక్రమాకలకు, అధికార దుర్వినియోగ చర్యలకు ఆంగ్ల భాష ప్రసిద్ధి చెందిందని, అత్యధిక మోసాలు అన్నీ ఆంగ్ల భాషలోనే జరుగుతుండటం గమనార్హం అన్నారు. ఆంగ్ల దేశాల వలే ఆంగ్ల భాషకు కూడా ఒక రకమైన ఆధిపత్య ధోరణికి మార్గం ఉంటుందని, ఆంగ్ల భాష పుట్టుకలోనే మోసం, దగా, ఆధిపత్యంతో కూడిన మూలాలు బలంగా ఉంటాయన్నారు. బలవంతంగా ఆంగ్ల భాషను యావత్తు భారతీయులపై రుద్దుతున్నారని, ఆంగ్ల భాష భారతీయులకు శత్రు భాష అని ప్రతి భారతీయుడు విశ్వసిస్తాడన్నారు. ఆంగ్ల భాష, ఆంగ్ల దేశాలు భారతీయుల చెడు కోరేవని, ఆ భాష, ఆ దేశాల స్వభావం విష పాములను పెంచి పోషిస్తున్నట్టేనని భారతీయులు భావిస్తారన్నారు. ఆంగ్ల భాష, ఆంగ్ల దేశ సంప్రదాయాలకు బానిసలుగా మారుతున్న మన కార్పొరేట్ పాలకులు ఆ భాషతో అనేక కుంబకోణాలు , అనేక నేరాలకు కేంద్ర బిందువుగా చారిత్రక స్థానం కైవసం చేసుకుంటున్నారని అన్నారు. ప్రపంచం మొత్తంగా జరిగే ప్రతి మోసానికి ప్రధాన చిరునామాగా ఆంగ్ల భాష కీర్తింప బడుతుందని ఆయన తీవ్ర ఆరోపణ చేశారు. అనేక కార్పొరేట్ నేరగాళ్లు ఆంగ్ల భాషను అస్త్రంగా మార్చుకుని లక్షల కోట్లు ఆర్థిక నేరాలకు మార్గం చేసుకుంటున్నారని మేడా ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి అధికారిక మోసం, కుట్ర, దగాలకు ఆంగ్ల భాష వెన్నంటే ఉంటుందని, ప్రతి మోసానికి ఆంగ్ల భాష ఒక ఆయుధం వలే ఉంటుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగే అధికార దుర్వినియోగ కార్యకలాపాలన్ని ఆంగ్ల భాషను ప్రోత్సహించేదిగానే ఉంటుందని, ఇందుకు అనేక బలమైన కారణాకు సైతం ఉంటాయన్నారు. మాతృ భాషలో పాలనా సంస్కారణలను అమలు చేస్తే మోసం చేయటం, మోసపోవటం అంత సులువైనది కాదని గుర్తించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఆంగ్ల భాషను రద్దుచేసి మాతృ భాషలను ప్రోత్సహించే విధంగా చట్టాలను సవరించాలని మేడా కోరారు. ఆంగ్ల భాష మోసాలకు, కుంభకోణాలకు కేంద్ర బిందువుగా మారింది అనటంలో ఏ మాత్రం సందేహం లేదన్నారు. ఆంగ్ల భాషకు ఒక సాంప్రదాయం, సంస్కృతి, ఒక గౌరవ ప్రతిష్ట ఆ భాషకు గల పుట్టుకలోనే లేదని, ఆంగ్ల భాష ఎందుకో నేడు మోసాలను శాసించే స్థాయిలో కూర్చుందన్నారు. ప్రతి నేరం వెనుక ఆంగ్ల భాష ప్రమేయం, తోడ్పాటు ఖచ్చితంగా ఉంటుందన్నారు. నేరస్తుడుకి ఒక ముడి సరుకు వలే ఆంగ్ల భాష అండగా నిలుస్తుందని, సామాన్యులకు, నిజాయితీగా బ్రతకటానికి ఏ మాత్రం పనికిరాని భాష ఆంగ్లం అని తెలిసి కూడా పాలకులు ఆంగ్ల భాషను నెత్తిన పెట్టుకుని మోస్తున్నారన్నారు. అన్ని రకాల నేరాలకు ఒక భూతం వలే ఆంగ్ల భాష నడుస్తోందన్నారు. మాతృ భాషలో నిజాయితీ, గౌరవం, ప్రేమ, ఆప్యాయత, అనురాగం, స్వచ్ఛత, మమతానురాగాలు నిలువెత్తున కనపడుతుంటాయన్నారు. కసాయి తనానికి, ఆధిపత్యాల తోను ప్రపంచ వినాశనాన్ని కోరుకునే ఆంగ్ల భాషకు భారతీయులు పాతరేయాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల బోర్డులు అన్నీ మాతృ భాషలోనే వుండే విధంగా ప్రభుత్వాలు చర్యలకు ఆదేశించాలన్నారు. ప్రభుత్వ కార్యకలాపాల అన్నింటా ప్రతి చర్య కూడా మాతృ భాషను ప్రేమించే విధంగా ఉండాలని సూచించారు. ఆంగ్ల భాషను ఒక టీష్యు పేపర్ వలే వినియోగించుకోవాలి తప్ప నెత్తిన పెట్టుకుని పూజించరాదన్నారు. న్యాయ స్థానాల్లో సైతం మాతృ భాషల్లోనే మొత్తం పూర్తి ప్రక్రియ జరిగే విధంగా సంస్కరణలు అమలు జరగాలన్నారు. అత్యున్నత భారత దేశ ప్రధాన న్యాయమూర్తులు సైతం అనేక సందర్భాల్లో మాతృ భాషల్లోనే తీర్పులు వెలువడే విధంగా ప్రణాళికలు అమలు చేయటంపై ఉన్నత న్యాయస్థానం దృష్టి సారిస్తుందని చెప్పిన ఘటనలు వున్నాయన్నారు. భారత దేశ వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లోను, న్యాయ స్థానాల్లోను ఆంగ్ల భాషను పూర్తిగా రద్దుచేసి మాతృ భాషలను అమలు చేసే విధంగా విప్లవాత్మాక తిరుగుబాటు వస్తుందని, ఆంగ్లం వద్దు , మాతృ బాష ముద్దు అనే నినాదాన్ని దేశ వ్యాప్తంగా రగిలించాలని మేడా పిలుపునిచ్చారు. ఆంగ్లం మాట్లాడటం అవమానం అనే రోజులు భారత్ లో మొదలవుతాయని, ముందు ముందు రోజులు ఆంగ్లం మాట్లాడటం అవమానకరం అనే పరిస్థితులు భవిష్యత్తు సమాజం నిర్దేశిస్తుందన్నారు. ముందు ముందు అఖండ భారత్ లో యావత్తు ప్రజలు ఆలోచన చేస్తారని, యావత్తు అఖండ భారతీ-యులు అందరూ స్వదేశీ మాతృ భాష ఉద్యమాల్లో పాల్గొనాలని ఆర్పీసీ అధ్యక్షులు మేడా శ్రీనివాస్ పిలుపు నిచ్చారు.

సమావేశానికి ఆర్పీసీ నాయకులు పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఆర్పీసీ నాయకులు డీవీ రమణమూర్తి, సిమ్మా దుర్గారావు, దుడ్డే త్రినాద్, వర్ధనపు శరత్ కుమార్, వల్లి శ్రీనివాసరావు, గుడ్ల దుర్గా ప్రసాద్, చల్లా సాంబశివరావు, బసా సోనియా, కాకర ప్రసాద్, రెడ్డి స్వర్ణలత, కోట సుశీల, చల్లా దుర్గారావు, కందివలస రమణ, కందివలస హైమావతి, యర్రా బాల మురళి కృష్ణ, ముగ్గుల రాజేష్, అల్లాడ రమేష్, సుంకర వెంకట భాస్కర రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ త్యాగనిరతి నేటి యువతకు స్ఫూర్తి



రాజమండ్రి, సెప్టెంబరు 28 (మనసులో మాట):సర్దార్ భగత్ సింగ్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సీపీఐ సీనియర్ నాయకులు నల్లా రామారావు, పీఎంపీ జిల్లా అధ్యక్షుడు బళ్ళా శ్రీనివాసరావు అన్నారు. భగత్ సింగ్ 118 వ జయంతి సందర్భంగా స్థానిక రాజేంద్రనగర్ లో భగత్ సింగ్ విగ్రహం వద్ద జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా భగత్ సింగ్ విగ్రహానికి సీపీఐ సీనియర్ నాయకులు నల్లా రామారావు, నల్లా భ్రమరాంబ, పీఎంపీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బళ్ళా శ్రీనివాసరావు లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నల్లా రామారావు మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో భగత్ సింగ్ పాత్ర మరవలేనిదని, భగత్ సింగ్ దేశం కోసం ప్రాణ త్యాగం చేశారని కొనియాడారు. బళ్ళా శ్రీనివాసరావు మాట్లాడుతూ భగత్ సింగ్ 1907 సెప్టెంబరు 28 న బంగా అనే గ్రామంలో జన్మించారని, 23 సంవత్సరాల వయస్సులోనే దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ త్యాగనిరతి నేటి యువతకు స్ఫూర్తి అన్నారు. ప్రతీ ఏడు జయంతిని వర్ధంతిని నిర్వహిస్తున్న నల్లా రామారావు, నల్లా భ్రమరాంబ దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బొట్టా వీరబాబు, కేటీ శ్రీనివాస్, కొడమటి బవరాజు, పేర్ని నూకరాజు, కొణపల సుబ్రహ్మణ్యం, గుంటముక్కల కుమార్ వేగు, కొండపల్లి ప్రసాద్, కర్రా మురళి, గుత్తి నాగు, జెట్టి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం వినియోగంలో కర్ణాటక టాప్



భారత్‌లో తయారయ్యే విదేశీ మద్యం వినియోగంలో దక్షిణాది రాష్ట్రాలు ముందున్నాయి. మద్యం అమ్మకాలకు సంబంధించి గత ఆర్థిక సంవత్సరం లో 58శాతం రాబడి ఈ రాష్ట్రాల నుంచే వచ్చింది. దేశవ్యాప్తంగా విస్కీ వినియోగంలో కర్ణాటక తొలి స్థానంలో నిలిచిందని (అమ్మకాల్లో 17శాతం) కన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఆల్కహాలిక్ బేవరేజ్ కంపెనీస్ వెల్లడించింది.పుదుచ్చేరితోపాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలు మద్యం అమ్మకాల్లో జోరును కొనసాగించాయి. దేశవ్యాప్తంగా 40.17 కోట్ల విస్కీ కేసుల అమ్మకాలు జరగగా.. దక్షిణాది రాష్ట్రాల్లోనే 58శాతం వినియోగం కనిపించింది. ఈ రాష్ట్రాల్లో 23.18 కోట్ల కేసులు అమ్ముడైనట్లు సీఐఏబీసీ వెల్లడించింది కర్ణాటకలో అత్యధికంగా 6.88 కోట్ల కేసులు (17శాతం) అమ్ముడవగా, 6.47 కోట్ల కేసులతో తమిళనాడు (16శాతం) రెండో స్థానంలో నిలిచింది. ఆంధ్రప్రదేశ్ (3.55 కోట్లు), తెలంగాణ (3.1 కోట్లు), కేరళ (2.29 కోట్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. 0.28 కోట్ల కేసుల అమ్మకాలతో పుదుచ్చేరి 19వ స్థానంలో నిలిచింది. మహారాష్ట్రలో గతేడాది 2.71 కోట్ల విస్కీ కేసులు అమ్ముడయ్యాయి.ఉత్తరాది రాష్ట్రాల్లో ఉత్తర్‌ప్రదేశ్‌లో అత్యధికంగా 2.50 కోట్ల కేసులతో జాతీయ స్థాయిలో ఆరో స్థానంలో నిలిచింది. రాజస్థాన్, దిల్లీ, హరియాణా రాష్ట్రాలు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.గతేడాదితో పోలిస్తే దక్షిణాదిలో ఒకశాతం వినియోగం పెరగగా.. యూపీలో 6శాతం పెరిగింది. ఝార్ఖండ్, రాజస్థాన్, పుదుచ్చేరిలలో 10శాతానికి పైగా వృద్ధి కనిపించింది.ఏటా రాష్ట్రాలు గణనీయంగా పన్నులు పెంచడంతోపాటు మద్యం విధానాల్లో మార్పులు తెస్తుండటం ద్వారా అమ్మకాలపై ప్రభావం పడుతోందని సీఐఏబీసీ డైరెక్టర్ జనరల్ అనంత్ ఎస్ అయ్యర్ పేర్కొన్నారు.



# రూ.334 కోట్లమేర అవినీతి.. చైనా మాజీ మంత్రికి మరణశిక్ష



: అవినీతిపై ఉక్కుపాదం మోపుతున్న చైనా.. కట్టడిచర్యల్లో భాగంగా తాజాగా వ్యవసాయ, గ్రామీణ వ్యవహారాలశాఖ మాజీ మంత్రి టాంగ్ రెన్‌జియాన్‌కు మరణశిక్ష విధించింది. రూ.334 కోట్ల మేర లంచాలు తీసుకున్న వ్యవహారంలో ఆయన )పై ఈ మేరకు చర్యలు తీసుకుంది. అదేవిధంగా ఆయన రాజకీయ కార్యకలాపాలపై జీవితకాల నిషేధం విధిస్తూ.. జిలిన్ ప్రావిన్స్‌లోని కోర్టు తీర్పు చెప్పింది. ఆయన వ్యక్తిగత ఆస్తులను జప్తు చేయాలని, లంచం సొత్తునూ స్వాధీనం చేసుకుని దేశ ఖజానాకు అప్పగించాలని ఆదేశించిందిటాంగ్ రెన్‌జియాన్ 2007-24 మధ్యకాలంలో అధికార దుర్వినియోగం చేస్తూ.. వ్యాపారాలు, కాంట్రాక్టులు, ఉద్యోగాల వంటి విషయాల్లో అవకతవకలకు పాల్పడినట్లు కోర్టు పేర్కొంది. బదులుగా 268 మిలియన్ యువాన్లకు (రూ.334 కోట్లు)పైగా నగదు, విలువైన వస్తువులను స్వీకరించినట్లు ప్రభుత్వ వార్తాసంస్థ పేర్కొంది. కేసు విచారణ సమయంలో టాంగ్ తన నేరాన్ని అంగీకరించారు. ఈ క్రమంలోనే కోర్టు ఆయనకు మరణశిక్ష విధించింది. అయితే.. విచారణకు సహకరించిన అంశాన్ని పరిగణనలోకి తీసుకుని శిక్ష అమలును రెండేళ్లపాటు నిలిపివేసిందిట్రంప్‌నకు పెట్టె చూపించి.. బుట్టలో వేసుకొచైనా అధ్యక్షుడిగా జిన్‌పింగ్ 2012లో అధికారంలోకి వచ్చిన అనంతరం పాలక కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా (%జూజ%).. భారీ అవినీతి నిరోధక ఉద్యమం చేపట్టింది. ఇందులో భాగంగా ఇప్పటివరకు పది లక్షల మందికిపైగా అధికారులపై చర్యలు తీసుకుంది. ఇందులో ఉన్నతస్థాయి సైనిక అధికారులు కూడా ఉన్నారు.

# భారత్ విషయాల్లో జోక్యం చేసుకోం: రష్యా



రష్యా (మనసులోమాట)సెప్టెంబరు 28 :ఈ ఏడాది చివర్లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్‌లో పర్యటించనున్నట్లు ఆ దేశ విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల కు ఆయన హాజరయ్యారు. అనంతరం భారత విలేకరులతో మాట్లాడారు.డిసెంబరులో పుతిన్ భారత్‌లో పర్యటించేందుకు సిద్ధమవుతున్నారని లవ్రోవ్ తెలిపారు. ఇరు దేశాల మధ్య విస్తృతమైన ద్వైపాక్షిక అజెండా ఉందన్నారు. వాణిజ్యం, సైనిక, సాంకేతికత, కృత్రిమ మేధ వంటి కీలక విషయాల్లో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య జరిగే సాధారణ దౌత్య చర్చల్లో భాగంగా ఈ ఏడాదిలో విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ మాస్కోలో పర్యటించే అవకాశం ఉందని, తాను కూడా భారత్‌లో పర్యటిస్తానని తెలిపారు.వాణిజ్యం, ఇంధన సంబంధిత అంశాల్లో భారత్ చర్యల్లో తాము జోక్యం చేసుకోమని లవ్రోవ్ స్పష్టం చేశారు. వీటిపై స్వయంగా నిర్ణయాలు తీసుకొనే సామర్థ్యం ఆ దేశానికి ఉందన్నారు. చమురు వాణిజ్య విధానాలపై భారత వైఖరిని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా చమురు కొనుగోళ్లపై ఇంతకుముందు జైశంకర్ పేర్కొన్న విషయాలను లవ్రోవ్ మరోసారి ప్రస్తావించారు. అమెరికా తన చమురును అమ్మాలనుకుంటే.. దీనికి సంబంధించిన నిబంధనలపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని జైశంకర్ పేర్కొన్నట్లు తెలిపారు. కానీ, యూఎస్‌తో కాకుండా రష్యా లేదా ఇతర దేశాలతో వాణిజ్యం కొనసాగించడం అనేది తమ సొంత విషయమని ఆయన తెలిపినట్లు వెల్లడించారు. దీనిని ఉదహరిస్తూ భారత్‌కు ఆత్మగౌరవం ఉందని లవ్రోవ్ వ్యాఖ్యానించారు.

## మావోయిస్టులతో
# కాల్పుల విరమణ ప్రసక్తే లేదు అమిత్ షా



ఆయుధాలు వదిలేసి చర్చలకు వచ్చే విషయంలో మావోయిస్టుల్లో భిన్నాభిప్రాయాలు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఈ వ్యవహారంపై కీలక వ్యాఖ్యలు చేశారు. మావోయిస్టుల కాల్పుల విరమణ ప్రతిపాదనను తిరస్కరిస్తున్నట్లు ప్రకటించారు. ఆయుధాలు వదిలేసి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తామన్నారు. భద్రతాదళాలు వారిపై ఒక్క బుల్లెట్ కూడా ప్రయోగించబోవని హామీ ఇచ్చారు. దిల్లీలో 'నక్సల్ రహిత భారత్'పై నిర్వహించిన సెమినార్ ముగింపు సమావేశంలో ఆయన ఈమేరకు ప్రసంగించారుగందరగోళం సృష్టించేందుకే మావోయిస్టుల నుంచి ఇటీవల ఓ లేఖ బయటకు వచ్చింది. ఇప్పటివరకు జరిగింది పొరపాటు అని, కాల్పుల విరమణ ప్రకటించాలని, తాము లొంగిపోవాలనుకుంటున్నామని అందులో పేర్కొన్నారు. ఒకవేళ మావోయిస్టులు లొంగిపోవాలనుకుంటే.. కాల్పుల విరమణ అవసరం లేదు. ఆయుధాలను వీడి ముందుకు రండి. ఒక్క బుల్లెట్ కూడా పేలదు. రెడ్‌కార్పెట్‌తో స్వాగతం పలుకుతాం. పునరావాసం కల్పిస్తాం" అని అమిత్ షా (%బూఎఔ ాష్ఘుష్త్ర%) తెలిపారు. అభివృద్ధి లేకపోవడమే మావోయిస్టు హింసకు దారితీసిందనే వామపక్షాల వాదనలను తోసిపుచ్చారు. ఈ హింస కారణంగానే దేశంలోని అనేక ప్రాంతాలు దశాబ్దాల తరబడి అభివృద్ధికి దూరంగా ఉండిపోయాయన్నార-ంమావోయిస్టుల్లో తీవ్ర విభేదాలు"దేశంలో నక్సలిజం సమస్య ఎందుకు తలెత్తింది? వారికి సైద్ధాంతిక, ఆర్థిక, చట్టపరమైన మద్దతును ఎవరు అందిస్తున్నారు? వీటన్నింటినీ అర్థం చేసుకోనంత వరకు.. నక్సలిజంపై పోరాటం ముగియదు. మావోయిస్టుల హింసపై మౌనం వహించిన వామపక్ష పార్టీలు.. 'ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్'ను ప్రారంభించినప్పుడు మాత్రం మానవ హక్కుల గురించి మాట్లాడటం ప్రారంభించాయి. మావోయిస్టులను ఆ పార్టీలు ఎందుకు రక్షించాలి? గిరిజన బాధితుల హక్కులను కాపాడేందుకు నక్సల్ సానుభూతిపరులు ఎందుకు ముందుకు రారు?" అని అమిత్ షా ప్రశ్నించారు. వచ్చే ఏడాది మార్చి 31 నాటికి నక్సలిజాన్ని తుదముట్టిస్తామని పునరుద్ఘాటించారు.

## టంప్‌ను బుట్టలో వేసుకోవడానికి
# పాకిస్థాన్ నాయకులు ప్రయత్నాలను ముమ్మరం చేశారు



అమెరికా (మనసులోమాట)సెప్టెంబరు 28 : అధ్యక్షుడు గత వారం పాక్ ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్ , ప్రధాని షెహబాజ్ షరీఫ్ శ్వేత సౌధంలో ఆయన్ను కలిశారు. ఈ సందర్భంగా ట్రంప్‌నకు ఓ చెక్కపెట్టెను బహూకరించారు. దానిలో పాక్‌లో వెలికి తీసిన అరుదైన ఖనిజాలు ఉన్నాయి. ఈ చిత్రాన్ని శ్వేతసౌధం విడుదల చేసింది. పాక్ ఆర్మీ చీఫ్ ఆ పెట్టెలోని రంగురాళ్లను చూపుతూ ఏదో చెబుతుండగా.. ట్రంప్ వాటిని ఆసక్తిగా చూస్తున్నట్లు అందులో ఉంది. ంర్‌ఎర్త్ మినరల్స్‌లో చైనా ఆధిపత్యానికి గండికొట్టాలని ట్రంప్‌ఎప్పటి నుంచో చెబుతున్నారు. ఈ క్రమంలో రేర్‌ఎర్త్ మినరల్స్ వెలికితీతపై అమెరికా ఆసక్తిగా ఉంది. దీనిలో భాగంగానే అమెరికాకు చెందిన ఓ కంపెనీ 500 మిలియన్ డాలర్లు పాక్‌లో పెట్టుబడి పెట్టేందుకు అంగీకరించింది. పాక్ సైన్యానికి చెందిన ఫ్రంటియర్ వర్క్స్ ఆర్గనైజేషన్-యూఎస్ స్ట్రాటజిక్ మెటల్స్ సంస్థ ఓ ఎంవోయూపై సంతకాలు చేశాయి. దీని ప్రకారం ఆ దేశంలో పాలీ మెటాలిక్ రిఫైనరీని ఏర్పాటు చేయనున్నారు.మా గురించి మాట్లాడేటప్పుడు'.. భారత్‌పై నోరుపారేసుకున్న అమెరికా మంత్రి'పాకిస్థాన్ వద్ద రేర్ ఎర్త్ మినరల్స్ ఖజానా ఉంది. దీంతో దేశ రుణభారం చాలా వరకు తగ్గిపోనుంది. అతి త్వరలోనే పాక్ సుసంపన్న సమాజాల్లో ఒకటిగా మారుతుంది" అని మునీర్ స్థానిక మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

# 80 శాతం వృద్ధ నేతల వల్లే



అమెరికా (మనసులోమాట)సెప్టెంబరు 28 : ప్రపంచ సమస్యల్లో 80 శాతం వృద్ధ నేతలు అధికారాన్ని పట్టుకుని వేలాడడం వల్లే వస్తున్నాయని అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా వ్యాఖ్యానించారు. పిరమిడ్లతో సహా ప్రతిదానిపైనా తమ పేర్లను చెక్కడం వల్ల సమస్యలు వస్తున్నాయని అన్నారు. 77 ఏళ్ల వయసులో అగ్రరాజ్యానికి అధ్యక్షుడిగా ఉన్న డొనాల్డ్ ట్రంప్‌ను ఉద్దేశించే ఆయన ఈ వ్యాఖ్యలు చేశారని అంతా భావిస్తున్నారు. లండన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఒబామా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రిటిష్ చరిత్రకారుడు డేవిడ్ ఒలుసొగాతో జరిగిన సంభాషణలో ఆయన ఈ మేరకు పేర్కొన్నారు. ప్రపంచ సమస్యలలో 80 శాతం.. మరణానికి భయపడే వృద్ధులు అధికారాన్ని పట్టుకుని వేలాడుతూ ఉండడం వల్లే అని చెప్పడం సముచితం. వారు ఏదీ వదులుకోరు. వారు పిరమిడ్‌లను నిర్మిస్తారు. వారు ప్రతిదానిపైనా తమ పేర్లను ఉంచుతారు" అని అన్నారు. 2018 నుంచి 2017 వరకు అమెరికా అధ్యక్షుడిగా పని చేసిన బరాక్ ఒబామా 2019లోనూ.. 'సాధారణంగా వృద్ధులు, ముఖ్యంగా బాగా ముదిమి వయసుబారిన పడిన వాళ్లు, అధికారం అనే మార్గం నుంచి బయటకు వెళ్లరు' అని వ్యాఖ్యానించారు.

# 66 వేలు దాటిన మృతుల సంఖ్య



గాజా (మనసులోమాట)సెప్టెంబరు 28 : యావత్తు ప్రపంచం నుంచి తీవ్రస్థాయిలో విమర్శలు ఎదురవుతున్నప్పటికీ.. గాజాపై ఇజ్రాయెల్ దాడులు ఆపడం లేదు. దాదాపు రెండేళ్లుగా కొనసాగుతున్న ఈ దాడుల్లో మరణించిన వారి సంఖ్య 66 వేలు దాటింది. ఈ విషయాన్ని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆదివారం వెల్లడించింది. ఆదివారం నాటికి మృతుల సంఖ్య 66,005కు చేరుకుంది తెలిపింది. మరో 1,68,162 మంది గాయపడ్డారని వెల్లడించింది. గత 24 గంటల్లోనే 79 మంది మరణించినట్లు తెలిపింది. అయితే.. మొత్తం మృతుల సంఖ్యలో సామాన్య పౌరులు, యుద్ధంలో పాల్గన్న వారు ఎంతమంది ఉన్నారనే విషయంపై స్పష్టత ఇవ్వలేదు. అలాగే, పాలస్తీనా ప్రజలను ఇజ్రాయిల్ తప్పుదోవ పట్టిస్తోందని గాజాలోని ప్రభుత్వ మీడియా కార్యాలయం విమర్శించింది. మధ్య, దక్షిణ ప్రాంతాలను సురక్షితమైన మానవతావాద జోన్లుగా చిత్రీకరించి ప్రజలకు అక్కడికి తరలి వెళ్లాలని ఇజ్రాయిల్ బెదిరిస్తోందని ఆరోపించింది. అయితే ఆ ప్రాంతాలపై కూడా ఇజ్రాయిల్ దళాలు దాడులు చేస్తున్నాయని తెలిపింది. దక్షిణ ప్రాంతానికి వెళ్లిపోవాలని చెబుతూ కూడా పౌరులపై ఇజ్రాయిల్ దాడులు కొనసాగిస్తోందని మండిపడింది. ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని అంతర్జాతీయ సమాజాన్ని కోరింది. లేనిపక్షంలో మరిన్ని ఊచకోతలకు పచ్చజెండా ఊపినట్లు అవుతుందని హెచ్చరించింది. ఇజ్రాయిల్ దాడులు ముమ్మరం కావడంతో గాజాలోని కొన్ని ఆస్పత్రులను మూసివేశారు. నగరంలోని ప్రధాన ఆస్పత్రుల్లో ఒకటైన జోర్డాన్ ఫీల్డ్ హాస్పిటల్‌పై భారీగా బాంబు దాడులు జరగడంతో 107 మంది రోగులను, సిబ్బందిని అక్కడి నుంచి ఖాళీ చేయించాల్సి వచ్చింది.ఇజ్రాయిల్ దాడుల కారణంగా గాజా జనాభాలో దాదాపు 90 శాతం మంది నిరాశ్రయులుగా మారారు. మరణాలతోపాటు పెద్దఎత్తున విధ్వంసం, మానవతా సంక్షోభం, కరవుతో పరిస్థితులు మరింత దుర్భరంగా మారాయి. కొన్నిరోజులుగా గాజా సిటీ లక్ష్యంగా ఇజ్రాయెల్ తన దాడులను ముమ్మరం చేసింది. మరోవైపు.. ప్రపంచ దేశాలు నెతన్యాహు సర్కారు తీరును తీవ్రంగా తప్పుపడుతున్నాయి. ఇటీవల ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, బ్రిటన్, కెనడా దేశాలు పాలస్తీనాను దేశంగా గుర్తించాయి.

# ముగ్గురు మావోయిస్టులు మృతి

ఛత్తీస్‌గఢ్(మనసులోమాట)సెప్టెంబరు 28 : భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. కాంకేర్ జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టుల కు మధ్య కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. కాంకేర్, గరియాబంద్ జిల్లాల సరిహద్దులోని రావాస్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో డీఆర్‌జీ బలగాలు ఆ ప్రాంతానికి చేరుకున్నాయి. ఈ క్రమంలో ఉదయం నుంచి ఇరువైపుల నుంచి ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్లు ఎస్పీ తెలిపారు. ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలు, ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. మృతుల్లో మావోయిస్టుల ఏరియా కమిటీ సభ్యులు కూడా ఉన్నట్లు గుర్తించామన్నారు. కాల్పులు ముగిసిన తర్వాతే మృతులపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశముందన్నారు.



ప్రస్తుత ఆపరేషన్‌తో కలిపి.. ఈ ఏడాది చత్తీస్‌గఢ్‌లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 252 మంది మావోయిస్టులు హతమయ్యారని తెలిపారు.




మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
EDITORIAL

## వన్యప్రాణులను సంరక్షిద్దాం

లి భారతదేశం 600కు పైగా వన్యప్రాణుల అభయారణ్యాలు, 106 జాతీయ ఉద్యానవనాలతో అద్భుతమైన వన్యప్రాణులకు నిలయం. ఈ రక్షిత ప్రాంతాలు బెంగాల్ పులి, భారతీయ ఖడ్గమృగం, మంచు చిరుత జాతుల ను సంరక్షించడానికి మాత్రమే కాకుండా పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడం కీలకం. జిమ్ కార్బెట్, కాజిరంగ, రణథంబోర్ వంటి జాతీయ ఉద్యానవనాలను కాపాడటంలో ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి.వన్య ప్రాణులను కాపాడుకోవ డం.. ఇప్పుడు ప్రపంచ వ్యాప్తం గా ప్రతిదేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో ఒకటి. అంతర్జాతీయ సమాజం ముందు అతిపెద్ద సవాల్‌గా మారింది.ఈ పరిస్థితుల్లో వన్య ప్రాణులను పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. దీని తో పాటు పర్యావరణా న్ని కూడ తప్పక కాపాడుకోవాలి. ఇది ఏ ఒక్కరి వల్ల అయ్యే పని కాదు. అందరూ చేయి చేయి కలిపి సమష్టిగా ముందుకు సాగితేనే ఫలితాలను అందుకోగలంఈ సమస్య పరిష్కారానికి ఐక్యరాజ్య సమితితో సహా అనేక దేశాలు తమ వంతు ప్రయత్నిస్తున్నాయి. ఏటా ఈ దిశగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నా యి. కేవలం ఆయా దేశాల ప్రభుత్వాలే కా కుండా అనేక స్వచ్ఛంద సంస్థలు, ఎంతోమంది పర్యావరణ ఉద్యమకారులు ఇం దులో భాగస్వాములు అవుతున్నారుఇందులో భాగంగా సెప్టెంబర్ 4వ తేదీన జాతీయ వన్యప్రాణి దినోత్సవం జరుపుకుంటున్నాం. 'అంతరించిపోతున్న జంతు వులను రక్షించడం, స్థిరమైన జీవనాన్ని ప్రోత్సహించడం గురించి అవగాహన పెంచడంపై దృష్టి సారించాలి' అనే థీమ్ ఎంచుకున్నారు. మన పరిసరాల్లో ఉన్న జీవ జాతులు, వన్య ప్రాణులు.. వాటి సంరక్షణపై అవగాహన కల్పించడం దీని ప్రధాన ఉద్దేశ్యంస్వార్థ ప్రయోజనాల కోసఈ భూమిని మనుషులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం అనేక రకాలుగా నష్టపరుస్తున్నాడు. ఆహారం, జీవనాన్ని ఇచ్చే భూమిని నాశనం చేస్తున్నాడు. జల, వా యు, గాలి కాలుష్యం, పారిశ్రామిక గృహ వ్యర్థాలు, చెత్తాచెదారం వల్ల భూసారం దెబ్బతింటోంది. మన దేశంలోనే ప్రతి రోజూ 15 వేల టన్నుల కంటే ఎక్కువగా చెత్త ఉత్పత్తి అవుతోంవివిధ రకాల ప్లాస్టిక్ వ్యర్థాలు కొన్ని వందల సంవత్సరాల వరకు భూమిలో నాశనం కాకుండా నిల్వ ఉండి భూమి ఉత్పాదక శక్తిని తగ్గిస్తున్నాయి. పశు పక్ష్యాదులు వీటిని తినడం వల్ల చనిపోతున్నాయి. ప్లాస్టిక్ కాలుష్యం తీవ్ర ప్రమాదానికి సంకేతం. అడవులు మాత్రమే 60వేల వృక్ష జాతులకు, 80 శాతం ఉభయచర జాతులకు, 75 శాతం పక్షి జాతులకు నిలయం గా ఉన్నాయిఅ దే సమయంలో 1.6 బిలియన్లకు పైగా ప్రజలకు ఆహారం, ఔషధం, ఆదాయం రూపంలో సహజ మూలధనంతో మద్ద తు ఇస్తున్నాయి.ఒక మిలియన్ కంటే ఎక్కువ జీవజాతులు అంతరించిపోయే ప్రమాదం ఉందని అంచనా వేయబడింది. తీవ్రతరం అవుతున్న ట్రిపుల్ ప్లానెటరీ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నందున, వన్యప్రాణుల సంరక్షణకు వినూత్నమైన ఆర్థిక సహాయం అత్యవసరంవన్యప్రాణుల సంరక్షణ చటపపంచ జీడీపీలో సగానికి పైగా ప్రకృతిపై ఆధారపడి ఉంటుంది. జీవవైవిధ్య న ష్టం ఆర్థిక స్థిరత్వానికి ముప్పుగా మారుతుంది. పెట్ లైఫ్ స్టుల్ నిపుణురాలు, రచయిత్రి కొలీన్ పైజ్ 2005లో జాతీయ వన్యప్రాణుల దినోత్సవాన్ని స్థాపించారు. వన్యప్రాణుల సంరక్షణకారుడు స్టీవ్ ఇర్వి న్ గౌరవార్థం ఈ దినోత్సవాన్ని జరుపుకోవాలని కొలీన్ నిర్ణయించారు. భారతదేశం 600కు పైగా వన్యప్రాణుల అభయారణ్యాలు, 106 జాతీయ ఉద్యానవనాలతో అద్భుతమైన వన్యప్రాణులకు నిలయఈ రక్షిత ప్రాంతాలు బెంగాల్ పులి, భారతీయ ఖడ్గమృగం, మంచు చిరుత జాతుల ను సంరక్షించడానికి మాత్రమే కాకుండా పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడం కీలకం. జిమ్ కార్బెట్, కాజిరంగ, రణథంబోర్ వంటి జాతీయ ఉద్యానవనాలను కాపాడటంలో ప్రభుత్వాలు కృషి చే స్తున్నాయి. భారత ప్రభుత్వం 1972 వన్యప్రాణుల సంరక్షణ చట్టం వంటి వన్యప్రా ణుల సంరక్షణ చట్టాలను రూపొందించింపాజెక్ట్ టైగర్, ప్రాజెక్ట్ ఎలిఫెంట్ లాంటి కార్యక్రమాలు ఐకానిక్ జాతుల జ నాభాను స్థిరీకరించడంలో ఆశాజనకమైన ఫలితాలను సాధించాయి. దేశంలో జనా భా విస్ఫోటం వల్ల వ్యవసాయాభివృద్ధి, పారిశ్రామికీకరణ, నగరీకరణ, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, జలవిద్యుత్ ప్రాజె క్టుల నిర్మాణం, రోడ్లు, రైలు మార్గాల అభివృద్ధి మొదలైన కార్యకలాపాలవల్ల అడవు ల విస్తీర్ణం క్రమంగా తగ్గు తోంది. దీంతో పర్యావరణ సమతుల్యానికి విఘాతం కలుగుతోండవులు తగ్గిపోవడంతో వన్యప్రాణుల జీవనానికి ముప్పు వాటిల్లుతోంది. అందుకే స్థిరమైన అభివృద్ధిని (సస్టే యినబుల్ డెవలప్‌మెంట్)ను దృష్టిలో పెట్టుకుని భారత ప్రభుత్వం 1980లో స మగ్ర అడవుల పరిరక్షణ చట్టా న్ని రూపొందించింది. పదో పంచవర్ష ప్రణాళికల్లో స మగ్ర అడవుల పరిరక్షణ పథకాన్ని అమల్లోకి తెచ్చింది. 1988లో అటవీ విధానా న్ని, 2006లో జాతీయ పర్యావరణ విధానాన్ని రూపొందించి అమల్లోకి తీసుకొచ్చిందిఅవగాహన అవసరవన్య ప్రాణులు ఆహార గొలుసులో ఒక భాగం. పర్యావరణ వ్యవస్థలో సమతుల్యతను కాపాడుకోవడానికి అవి బాధ్యత వహిస్తాయి. పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి, వన్యప్రాణులు వాటి ని రక్షించాలి. అడవుల పరిరక్షణ, నిర్వహణ అంశం భారత రాజ్యాంగం ప్రకారం ఉ మ్మడి జాబితాలో ఉండటంతో అడవుల ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా నిర్వహిస్తున్నాయి. ఈ సంవత్సరం ప్ర త్యేక కార్యక్రమాలను దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. వన్యప్రాణుల గురించి, వాటి సంరక్షణ గురించి నేటి యువతరానికి అవగాహన అవసరఅందరం కలిసికట్టుగా సమాజ హితం కోసం వన్యప్రాణుల సంరక్షణకు న డుం బిగిద్దాం. వన్యప్రాణు ల సంరక్షణకు ప్రభుత్వం తీసుకొచ్చిన చ ట్టాలపై పూర్తిగా అవగాహన కల్పించుకు ందాం. సమాజంలో భాగమైన వన్యప్రాణులను సంరక్షణకు ప్రతి ఒక్కరు ఉ ద్య మంలో చర్యలు తీసుకోవాలి. అప్పుడే వా టి రక్షణకు చర్యలు లభిస్తాయి. యువతరానికి మరింత అవగాహన కల్పించడం భ విష్యత్తు పరిరక్షణకు ప్రథమ కర్తవ్యం.

# నెత్తురు వృధా కాదు

### భగత్‌సింగ్ జయంతి సందర్భంగా



తెల్లవాడు నిన్ను నాడు భగత్ సింగ్ అన్నాడు. నల్లవాడు నిన్ను నేడు నక్సలైట్ అన్నాడు.ఎల్లవారు నిన్ను రేపు వేగుచుక్క అంటారు. అని శ్రీశ్రీ అన్నట్టు..అలాగే నిజం నిప్పులాంటిదని చిన్నప్పుడు తెలుసుకున్నా...అది చెప్పినవాడినే కాల్చేస్తుందని నిన్ను చదివాకే తెలుసుకున్నాభగత్ సింగ్ జ్వలించే నిప్పు కణిక. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పాలిట సింహ స్వప్నం. అసమానతలపై ఎగసిపడ్డ విప్లవ పతాకం ఆనాడు ఇంక్విలాబ్ జిందాబాద్ అని నినదిస్తూ దేశ స్వాతంత్ర్యం కోసం తెల్లదొరలపై భగత్ సింగ్ ప్రభృతులు చేసిన తిరుగుబాటు యావత్ దేశాన్ని ఆకర్షించింది. భారతమాత విముక్తి కోసం కేవలం 23 ఏళ్ల వయస్సులోనే నవ్వుతూ ఉరి కొయ్యను ముద్దాడారు. సామ్రాజ్యవాద, మతోన్మాద వ్యతిరేక పోరాటంలో భావి తరాలకు దిక్సూచిగా నిలిచారు.భగత్ సింగ్ పంజాబ్ రాష్ట్రంలోని ఖత్కల్ ఖలీ అనే గ్రామంలో 1907 సెప్టెంబర్ 28న సర్దార్ కిషన్ సింగ్, విద్యావతి దంపతులకు జన్మించాడు. 1919లో జలియన్‌వాలా బాగ్ ఉదంతం జరిగినప్పుడు భగత్ సింగ్ వయస్సు సరిగ్గా పన్నెండేళ్లు. కుటుంబ సభ్యులతో కలిసి లాహోర్ నుండి అమృత్‌సర్ లోని జలియన్‌వాలా బాగ్‌లో భారతీయుల నెత్తురుతో తడిచిన నేలను సందర్శించి చలించిపోయాడు భగత్ సింగ్. చిన్న వయసులోనే దేశం పట్ల ప్రజల పట్ల మక్కువ పెంచుకున్నాడు. స్వాతంత్ర్య సంగ్రామంలోకి.....గాంధీ ఇచ్చిన సహాయ నిరాకరణ పిలుపుకు ఆకర్షితుడై భగత్ సింగ్ ఆ ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్నాడు. సహాయ నిరాకరణ ఉద్యమాన్ని అర్ధంతరంగా మధ్యలో నిలిపి వేయడంతో తీవ్ర అసంతృప్తి చెందాడు. 1926లో లాహోర్ కేంద్రంగా తన సహచరులైన చంద్రశేఖర్ ఆజాద్, భగవతి చరణ్, బటుకేశ్వరదత్, అష్ఫకుల్లాఖాన్, శివవర్మ లాంటి వారితో కలిసి విప్లవకారుల బహిరంగ వేదికను భగత్ సింగ్ నాయకత్వంలో ఏర్పాటు చేశారు. దాని పేరే నౌ జవాన్ భారత సభ. దీనికి భగత్ సింగ్ ప్రణాళిక రాస్తూ దేశంలో 90 శాతం జనాభా కోసం స్వరాజ్యం సాధించడం సభ లక్ష్యం. యువకులను, రైతులను, కార్మికులను చురుగ్గా రాజకీయాల్లోకి సమీకరించింది. మత రాజకీయాలకు అతీతంగా సోషలిజం పట్ల సంపూర్ణ విశ్వాసం ప్రకటించింది. తమ రాజకీయ కార్యక్రమంలో మత సామరస్యం ముఖ్యమైన అంశమని సభ ప్రకటించింది. విప్లవాన్ని కొనియాడుతూ ఇంక్విలాబ్ జిందాబాద్, హిందూస్థాన్ జిందాబాద్ అంటూ నినాదాలు ఇచ్చింది సభ.స్వాతంత్ర్యం అంటే బ్రిటిష్ పాలకుల నుండి విముక్తి పొందడమే కాదు, సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించాలి. ప్రజలందరూ సామరస్యంతో మానసిక బానిసత్వం నుండి బయటపడిన రోజునే మనం సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించినట్లని భావించాడు భగత్ సింగ్. అంతేకాదు స్వాతంత్ర్యం అంటే అధికార మార్పిడి కాదని ఒక మనిషిని ఇంకో మనిషి, ఒక జాతిని ఇంకో జాతి దోపిడీ చేసే వ్యవస్థను పూర్తిగా రద్దు చేయడమేనన్నాడు.

గో బ్యాక్ సైమన్ కమిషన్ 1928లో భారత రాజకీయ పరిస్థితులను పరిశీలించడానికి జాన్ సైమన్ ఆధ్వర్యంలో బ్రిటిష్ ప్రభుత్వం ఒక కమిషన్ నియమించింది. దీంట్లో ఒక్క భారతీయుడు కూడా లేకపోవడంతో ఇది అన్యాయమని కమిషన్‌కు వ్యతిరేకంగా లాలా లజపతి రారు 'గో బ్యాక్ సైమన్ కమిషన్' అంటూ నిరసన తెలిపారు. నిరసన సమయంలో పోలీసుల చేతుల్లో తీవ్ర గాయాల పాలైన లాలా లజపతి రారు నెల రోజుల్లో మరణించారు. దీనికి ప్రతీకారం తీర్చుకోవాలని భగత్‌సింగ్ బృందం నిర్ణయించింది. వారి మరణానికి కారణమైన బ్రిటిష్ పోలీస్ అధికారి స్కాట్‌ను ఎలాగైనా చంపాలని నిర్ణయించారు. మిత్రుడు ఇచ్చిన పొరపాటు సమాచారంతో సాండర్స్ అనే ఒక పోలీస్ అధికారిని కాల్చిచంపి బ్రిటిష్ ప్రభుత్వానికి ఒక హెచ్చరిక పంపారు. సాండర్స్ కేసులో ప్రధాన నిందితులుగా చేర్చిన కోర్టు వారికి ఉరి శిక్ష విధించింది.కులం, మతం పట్ల భగత్ సింగ్‌విశ్వమానవ సౌభ్రాతృత్వం కోసం మనుషులంతా ఒక్కటే అనే భావన కోసం భగత్ సింగ్ గట్టిగా నిలబడ్డాడు. స్వాతంత్ర్య పోరాటానికి, దేశ ప్రగతికి కులతత్వం పెద్ద అవరోధం అన్నాడు. అంటరానివాడు అని కొంతమందిని చదువుకు, ఊరికి దూరంగా ఉంచడం అత్యంత హేయమైన చర్య అన్నాడు. మతోన్మాదం పట్ల యువత ఎంత అప్రమత్తంగా ఉండాలో చెప్పాడు. ఈ దేశం లౌకిక దేశంగా ఉండాలని ఆయన పదేపదే ప్రస్తావించాడు. వాస్తవానికి భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ లకు ఉరి వేయాల్సింది మార్చి 24న కానీ ఒక రోజు ముందు అది కూడా సూర్యాస్తమయం తర్వాత లాహోర్ సెంట్రల్ జైలులో ఉరి తీశారు.

ఎం.విజయ భాస్కర్
విజయనగరం (మనసులో మాట)


# తమలపాకు మంచిదట



ఇంట్లో జరిగే పూజలు, శుభకార్యాలకు, ముత్తైదువులకు వాయనమివ్వడానికి.. పూలు పండ్లతో పాటు ఎక్కువగా ఉపయోగించేది తమలపాకులే. ఇలా శుభప్రదంగా వాడే తమలపాకులు కొన్ని రకాల అనారోగ్యాల్నీ దూరం చేస్తాయంటున్నారు నిపుణులు. ఇందుకు వీటిలోని ఔషధ గుణాలే కారణమట! మరి, అవేంటో తెలుసుకుందాం రండి..ఇంట్లో జరిగే పూజలు, శుభకార్యాలకు, ముత్తైదువులకు వాయనమివ్వడానికి.. పూలు పండ్లతో పాటు ఎక్కువగా ఉపయోగించేది తమలపాకులే. ఇలా శుభప్రదంగా వాడే తమలపాకులు కొన్ని రకాల అనారోగ్యాల్నీ దూరం చేస్తాయంటున్నారు నిపుణులు. ఇందుకు వీటిలోని ఔషధ గుణాలే కారణమట! మరి, అవేంటో తెలుసుకుందాం రండి..కొంతమంది తమలపాకులను రోజూ నములుతుంటారు. దీనివల్ల శరీరంలో కొన్ని రకాల ఆరోగ్య సమస్యలుంటే తొలగిపోతాయట. పెద్ద కప్పు నీటిలో కొన్ని తమలపాకులు వేసి నీళ్లు సగమయ్యేంత వరకు మరిగించాలి. ఈ నీటిని తాగడం వల్ల కూడా పలు ప్రయోజనాలు పొందచ్చట.ఇవి నోటి దుర్వాసనను దూరం చేస్తాయట. అలాగే చిగుళ్ల నుంచి వచ్చే బ్లీడింగ్‌ని ఆపి.. దంతాలను దృఢపరిచే గుణం తమలపాకులకు ఉందంటున్నారు నిపుణులు. చర్మంపై అలర్జీ, దురద.. మొదలైన సమస్యలను కూడా తమలపాకులు దూరం చేస్తాయట. వీటిలో ఉండే యాంటీసెప్టిక్ గుణాలే ఇందుకు కారణం. బాలింతల రొమ్ముల్లో పాలు గడ్డకట్టుకుపోవడం వల్ల భరించలేని నొప్పి వస్తుంది. ఈ సమయంలో తమలపాకులను కొద్దిగా వేడి చేసి ఛాతీ పైన ఉంచితే ఉపశమనం కలుగుతుంది.గాయాలు మానడానికి తమలపాకుల్ని ఉపయోగిస్తారు. కొన్ని తమలపాకుల నుంచి తీసిన రసాన్ని గాయంపై రాసి.. దానిపై మరో తమలపాకును ఉంచి కట్టు కట్టాలి. ఫలితంగా గాయం మానే అవకాశం ఉందంటున్నారు నిపుణులు.తమలపాకుల్ని నమిలి, ఆ రసాన్ని మింగడం వల్ల జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేస్తుంది. అందుకే భోజనం చేశాక తాంబూలం వేసుకోవడం మంచిదంటారు.

వెన్నునొప్పితో బాధపడేవారు.. తమలపాకులకు కొద్దిగా నూనె రాసి వెన్నునొప్పి ఉన్నచోట మర్దన చేస్తే నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుందంటున్నారు నిపుణులు.

## మహిళల జీవితంలో రోజువారీ ఎదురయ్యే పరిస్థితులు



ఒత్తిడి మెదడుకే కాదు... శరీరానికి కూడా మహిళల జీవితంలో రోజువారీ ఎదురయ్యే పరిస్థితులు, సవాళ్లు, బాధ్యతలు... ఒత్తిడీ, ఆందోళనలకు ప్రధాన కారణాలు. అయితే, వీటి ప్రభావం కేవలం మానసిక ఆరోగ్యంపైనే ఉంటుంది అనుకుంటారు చాలామంది. కానీ శరీరానికీ ఇది చేటు చేస్తుంది అంటున్నారు నిపుణులు.మహిళల జీవితంలో రోజువారీ ఎదురయ్యే పరిస్థితులు, సవాళ్లు, బాధ్యతలు... ఒత్తిడీ, ఆందోళనలకు ప్రధాన కారణాలు. అయితే, వీటి ప్రభావం కేవలం మానసిక ఆరోగ్యంపైనే ఉంటుంది అనుకుంటారు చాలామంది. కానీ శరీరానికీ ఇది చేటు చేస్తుంది అంటున్నారు నిపుణులు. దీని తీవ్రత శరీరాన్ని వీడిపోవడానికి కొన్ని రోజుల విశ్రాంతి అవసరం అవుతుందట. సరైన సమయంలో గుర్తించకపోతే దీర్ఘకాలిక వ్యాధులకూ ఇది కారణమవుతుందట. ఎలా అంటే... మన శరీరం భావోద్వేగాల ఒత్తిడిని ముప్పుగా పరిగణిస్తుంది. దాంతో నాడీవ్యవస్థ మేల్కొని ఆ ముప్పుని ఎదుర్కొనేందుకు కార్టిసాల్, అడ్రినల్ హార్మోన్ల స్థాయుల్ని పెంచుతుంది. ఫలితంగా ఒత్తిడి వచ్చే తక్షణ ప్రమాదం తప్పుతుంది. కానీ అదే సమయంలో శరీరంపై ఈ హార్మోన్ల ప్రతికూల ప్రభావాలు మొదలవుతాయి. హృదయ స్పందన రేటు పెరుగుతుంది. కండరాలు బిగుతుగా మారుతాయి దాంతో వెన్ను, తల, భుజాల నొప్పులు మొదలవుతాయి. అందుకే ఒత్తిడి ఉండే వాతావరణానికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిది అంటున్నారు నిపుణులు. కుదరకపోతే సెలవులు పెట్టి విశ్రాంతి తీసుకోమంటున్నారు. లేదా ఈ బర్నవుట్ నుంచి బయటపడేందుకు ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలని సూచిస్తున్నారు.

# జలుబు తగ్గించే శొంఠి



.చిటికెడు శొంఠి పొడి ... ఎన్నో అనారోగ్య సమస్యలకు చెక్ పెడుతుందట. మరి అవేంటో తెలుసుకుందామా! నెలసరి నొప్పులకు కారణమయ్యే ప్రోస్టాగ్లాండిన్ల స్థాయులు తగ్గించే సమ్మేళనాలు శొంఠిపొడిలో ఉంటాయి. అందుకే, రుతుక్రమ సమయంలో చిటికెడు ఈ పొడిని ఏ రూపంలో తీసుకున్నా మంచిదేనట. నొప్పి తీవ్రత తగ్గుతుంది. అంతేకాదు, మార్నింగ్ సిక్‌నెస్‌తో బాధపడేవారు రోజూ శొంఠి టీ తాగితే సమస్య దూరమవుతుంది. వర్షంలో తడిచినప్పుడే కాదు... వాతావరణ మార్పుల వల్లా జలుబూ, దగ్గు వంటి సమస్యలు వేధిస్తుంటాయి. ఇవి కాస్తయినా అదుపులోకి రావాలంటే... చిటికెడు శొంఠి పొడిని నీళ్లలో కలిపి మరగబెట్టండి. దానికి కాస్త తేనె కలిపి గోరువెచ్చగా ఉన్నప్పుడు తాగితే సరి. గొంతులో గరగరలతో పాటు సమస్యా తగ్గుతుంది. ఇందులోనే కాస్త లవంగ పొడిని కూడా చేర్చుకుంటే శ్వాస కోస ఇబ్బందులూ తగ్గుతాయి. హాయిగా నిద్ర పడుతుంది. మందకొడిగా ఉండే వాతావరణంలో జీర్ణ సంబంధిత సమస్యలు వస్తుంటాయి. ఆకలి వేయదు. నోటికి రుచీ ఉండదు. ఇలాంటప్పుడు వేడి వేడి అన్నంలో కాస్త శొంఠిపొడి, నెయ్యి వేసుకుని మొదటి ముద్ద తినండి. ఇది అజీర్తిని పోగొట్టి ఆకలిని పుట్టిస్తుంది. బాలింతల్లో పాలు పడేందుకూ సాయం చేస్తుంది. శొంఠిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ కాంపౌండ్స్ అయిన జింజెరాల్స్, షోగోల్స్ ఆర్థరైటిస్ యిటిస్‌ని అదుపులో ఉంచుతాయి. అనాల్జసిక్ లక్షణాలు... కండరాలు, కీళ్ల నొప్పుల్ని తగ్గిసాయి.

## ఒత్తిడి

ఒత్తిడి. ఇది పెద్దలను మాత్రమే కాదు, పిల్లలనీ ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. అందులోనూ, శారీరక అనారోగ్యాలతో బాధపడే చిన్నారుల్లో ఇది మరీ ఎక్కువ. దీన్ని ఎంత త్వరగా గుర్తించగలిగితే అంత తొందరగా వాళ్లు మానసిక సమస్యల బారిన పడకుండా చూడొచ్చు. అందుకు పరిష్కారంగా జుట్టు శాంపిళ్ల ద్వారా పిల్లల్లోని దీర్ఘకాల ఒత్తిడిని గుర్తించొచ్చని చెబుతున్నాయి యూనివర్సిటీ ఆఫ్ వాటర్‌లూ తాజా పరిశోధనలు. మిగతా విద్యార్థులతో పోలిస్తే దీర్ఘకాల శారీరక వ్యాధులతో బాధపడే పిల్లలు... మానసిక సమస్యల బారిన పడే ప్రమాదం అధికం. తరచూ స్కూల్ మానేయాల్సి రావటం, మందులు వాడుతుండటం, ఆత్మహత్యా ఆలోచనలు... ఇలాంటివన్నీ వారి జీవన నాణ్యతను తగ్గిసాయి. వారి భావోద్వేగాల మీద తీవ్ర ప్రభావం చూపిస్తాయి. కాబట్టి, తాజా పరిశోధనల ద్వారా అలాంటి పిల్లలను ముందే గుర్తించేందుకు వీలుంటుంది. తగిన చికిత్సా విధానాలు అందించే అవకాశం ఉందంటున్నారు పరిశోధకులు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
సోమవారం 29 సెప్టెంబర్ 2025


## పైడితల్లమ్మ పండగకు
# సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

**వెల్లడించిన మంత్రులు కొండపల్లి, గుమ్మడి**



విజయనగరం(మనసులోమాట)సెప్టెంబర్28: ఉత్తరాంధ్ర భక్తుల ఇలవేల్పు శ్రీ పైడితల్లి అమ్మవారి ఉత్సవాలు కు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఆహ్వానించినట్లు ఉమ్మడి విజయనగరం జిల్లా మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. అమ్మవారి పండగ అక్టోబర్ 6, 7 తేదీల్లో జరగనున్న సందర్భంగా సీఎం చంద్రబాబుకు అమ్మవారి ఉత్సవ ఆహ్వాన పత్రికను ఆదివారం అందించినట్లు వారు తెలిపారు. రాష్ట్రపండగగా పైడితల్లమ్మ పండగ జరుగుతున్న నేపద్యంలో పండగకు హాజరుకావాలని కోరినట్లు పేర్కొన్నారు. ఈసంధర్బంగా పండగకు సంబందించిన ఏర్పాట్లు తదితర విషయాలపై సీఎం వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రతిఏటా మాదిరిగానే అమ్మవారి పండగ జరుగుతందని, భక్తులు రద్దీ ఎక్కువుగా ఉన్న నేపద్యంలో పటిష్ట బందోబస్తుతో పాటు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రులు సీఎంకు వివరించారు. ముఖ్యంగా పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని సీఎంను కోరినట్లు మంత్రులు తెలిపారు. ట్రాఫిక్ కు అతరాయం కలగకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్డించారు

# జీవీఎంసీ సొమ్ముపై 'జల'గలు

**ట్యాంకర్ల గుత్తేదారులతో అధికారుల కుమ్మక్కు**
**ద్విచక్ర వాహన నెంబర్లతో ట్రిప్పులు చూపించి బిల్లులు స్వాహా**
**నకిలీ రసీదుల అక్రమాలపై చర్యలు శూన్యం**
**ప్రైవేటు ట్యాంకులో నీరు నింపుతున్న జీవీఎంసీ ట్యాంకర్**




విశాఖపట్నం: మహా విశాఖ నగర పాలక సంస్థ మంచి నీటి సరఫరా విభాగంలో అక్రమాలకు అంతులేకుండాపోయింది. కొందరు ఇంజినీర్లు, గుత్తేదారులు కుమ్మక్కై బిల్లులు స్వాహా చేస్తున్నారు. ట్యాంకర్లు ట్రిప్పులు వేస్తున్నట్లు చూపిస్తున్నా... అవి ద్విచక్ర వాహనాలు కావడం గమనార్హం. ప్రైవేటుగా విక్రయించే నీటికి నకిలీ రసీదులు సృష్టించిన భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చినా విచారణ అటకెక్కించారు. సహ చట్టంతో వెలుగులోకి: టౌన్ సర్వీస్ రిజర్వాయర్ (టీఎస్ఆర్) నుంచి నగరాన్ని మూడు జోన్లుగా చేసి నీటిని సరఫరా చేసేందుకు ట్యాంకర్లకు టెండర్లు పిలుస్తారు. ఇందులో 5వేల లీటర్లు, 2వేల లీటర్ల సామర్థ్యం ఉన్న 24 ట్యాంకర్లకుపైగా ఏడాదికి టెండర్లు పిలిచి వర్క్ఆర్డర్లు ఇస్తారు. ఒక్కో ట్యాంకర్‌కు ఏడాదికి రూ. 10లక్షల వరకు బిల్లులు చెల్లిస్తారు. వీరు జీవీఎంసీ పరిధిలో అవసరమైన ప్రజా మరుగుదొడ్లు, వనాలకు నీటిని అందించాలి. అయితే రెండు ట్యాంకర్లు తిప్పడానికి వర్క్ఆర్డర్లు తీసుకుని ఒకటే తిప్పుతూ, రెండోదాని బిల్లులు అధికారులతో కుమ్మక్కై జేబుల్లో వేసుకుంటున్నారు. ఈ క్రమంలో ట్యాంకర్ నెంబరుకు బదులు ఏకంగా ద్విచక్రవాహనాల నెంబర్లు రికార్డుల్లో ఎక్కించేస్తున్నారు. 2023–24లో వర్క్ఆర్డర్ ఇచ్చిన ట్యాంకర్ల వివరాలు తెలపాలని సహ చట్టం కింద కోరగా ద్విచక్ర వాహనానికి రిజిష్టర్ అయిన నెంబరును ట్యాంకరుగా చూపించడం గమనార్హం. ఆటోలు, ట్రాక్టర్ల నెంబర్లు ట్యాంకర్‌లుగా పేర్కొంటూ వార్డుల్లో తిరుగుతున్నట్లు చూపి బిల్లులు స్వాహా చేస్తున్నట్లు సమాచారం.

టీఎస్సార్ ప్రాంగణం

జీపీఎస్ ఏదంటే...: ట్యాంకర్ల కాంట్రాక్టు ఇద్దరే గుత్తేదారులకు కొన్నేళ్లుగా అధికారులు కట్టబెడుతున్నారు. ఈ గుత్తేదారులు ఒక టెండరులో చూపించిన ట్యాంకర్ల నెంబర్లనే మరో టెండర్లలో చూపిస్తున్నా కళ్లుమూసుకుని వర్క్ఆర్డర్లు ఇచ్చేస్తున్నారు. ఏపీ 31ఎక్స్ 2343 అనే ట్యాంకరుకు ఒక వర్క్ఆర్డర్ ఉండగా, మరో టెండరులోనూ ఇదే నెంబరుపై వర్క్ఆర్డర్ ఇచ్చినట్లు వెలుగులోకి వచ్చింది. సదరు గుత్తేదారులు ఉద్యానశాఖ మొక్కలకు, జీవీఎంసీ మరుగుదొడ్లకు కాకుండా ప్రైవేటుగానూ నీళ్లు అమ్మేస్తున్నారు. జీవీఎంసీ పరిధిలో టెండర్లు పిలిచిన 24 ట్యాంకర్లకు జీపీఎస్ వివరాలు కోరితే...డివైజ్ ఇన్‌స్టాల్ చేయలేదని, సాఫ్ట్‌వేర్ సమస్య అని, ఆఫ్‌లైన్‌లో ఉందని, విఫలమైందని కథలు చెబుతూ అక్రమాలకు అధికారులు గంతలు కడుతున్నారు. నకిలీ రసీదుల్లో అధికారుల పాత్ర?: టీఎస్సార్ వద్ద నీటి కొనుగోలుకు సంబంధించిన రసీదు పుస్తకం సైతం నకిలీది తయారు చేసి జీవీఎంసీ ఆదాయానికి భారీగా గండి కొట్టారు. సదరు ఉద్యోగిపై ఎలాంటి చర్యల్లేకుండా పెందుర్తికి బదిలీ చేసి చేతులు దులిపేసుకున్నారు. ఈ నకిలీ రసీదుల వ్యవహారంలో కొందరు అధికారుల పాత్ర బయటకు రాకుండా జాగ్రత్తపడ్డారు. మూడు నెలల క్రితం నకిలీ రసీదు బయటపడగా, ఈ నెల ఒకటిన మరోసారి నకిలీ రసీదులు వెలుగు చూడగా వాల్తేరు బ్లాక్ సిక్స్ వద్ద గుత్తేదారుల ప్రైవేటు ట్యాంకర్‌ను పట్టుకున్నారు. విచిత్రమేమంటే ఆ గుత్తేదారుకే తాజాగా మూడు ట్యాంకర్లు జీవీఎంసీలో పెట్టుకునేందుకు వర్క్ఆర్డర్లు ఇచ్చారు.



## పినగాడిలో భారీ అన్నసమారాధన.

ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణ మూర్తి.





పెందుర్తి(మనసులోమాట) సెప్టెంబరు 28బీ పెందుర్తి మండలం, పినగాడి గ్రామంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. ఆ గ్రామానికి చెందిన టీడీపీ సీనియర నాయకులు భైలపూడి ఉమామహేశ్వరరావు దంపతులు ఆద్వర్యంలో ప్రతీరోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు జరుపుతున్నారు. అలాగే ఆదివారం గ్రామంలో భారీ అన్నసమారాధన నిర్వహించారు. సుమారు మూడు వేల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు. అలాగే శివయ్య ఫాల్జీ బ్రిక్స్ ఇండస్ట్రీస్ లో, నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు ప్రసాదాలను వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రజల్లో భక్తిభావం పెరిగిందని, అన్ని ప్రాంతాల్లోను ఆద్యాత్మిక కార్యక్రమాలు విరివిగా నిర్వహిస్తుండటం అభినందనీయమన్నారు. అలాగే పినగాడిలో భారీ కార్యక్రమాలు నిర్వహిస్తున్న భైలపూడి ఉమామహేశ్వరరావు దంపతులను బండారు అభినందించారు.

## అమృత్ భారత్ వచ్చేసింది..



విజయనగరం (మనసులోమాట) సెప్టెంబరు 28: బ్రహ్మపుర–ఉద్నా మధ్య నడిచే అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు విజయనగరం, బొబ్బిలి రైల్వే స్టేషన్లలో శనివారం ఘన స్వాగతం పలికారు. ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్ విధానంలో బ్రహ్మపురలో రైలును ప్రారంభించగా.. విజయనగరం స్టేషన్‌కు శనివారం మధ్యాహ్నం చేరుకుంది. రైలుకు స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రయాణికులను అలరించాయి. పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర జెండా ఊపి రైలు ప్రారంభించారు. అదే రైలులో ఆయన వెళ్తూ.. ప్రయాణికులతో ముచ్చటించారు. ఏడీఆర్ఎం మనోజ్‌కుమార్ సాహు, ఎస్‌డీవో సాయి రాజు, భాజపా నాయకులు రెడ్డి పావని, కె.రాజేష్ వర్మ తదితరులు పాల్గొన్నారు. బొబ్బిలిలో పుర అధ్యక్షుడు రాంబార్కి శరత్‌బాబు, సీనియర్ రైల్వే మాస్టర్ కోటేశ్వరరావు తదితరులు రైలుకు స్వాగతం పలికారు.

## ఎమ్మెల్యే పంచకర్ల ఆర్థికసాయంతో వృద్ధులకు వీల్ చైర్లు.



పెందుర్తి(మనసులోమాట) సెప్టెంబరు 28: పెందుర్తి ఎమ్మెల్యే, ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా జనసేన అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు ఆర్థిక సహాయంతో సమకూర్చిన వీల్ చైర్లను అర్హులైన వృద్ధులకు ఎన్డీఏ కూటమి నాయకులు ఆదివారం అందచేసారు. జీవిఎంసీ 94, 95 వార్డులు పరిధిలోని పురుషోత్తపురంలో అర్హులైన వృద్ధులకు 30 వేలు విలువచేసే 3 వీల్ చైర్లను పెందుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉరిటి లక్కీగోవింద్ చేతుల మీదుగా అందచేసారు. ఈ సందర్భంగా లక్కీ గోవింద్ మాట్లాడుతూ మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు అని కొనియాడారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా వెంటనే స్పందించే నాయకుడు పెందుర్తి ఎమ్మెల్యే కావడం ఈ ప్రాంత ప్రజల అద్రుష్టమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి తెలుగు యువత అధ్యక్షులు కోటిబోని శ్రీను యాదవ్, చీర రాజు, కోరాడ శ్రీను, దాకారపు ఈశ్వరరావు, జోగి ఏర్నిరాజు, బాదంపూడి కృష్ణ, ఉరిటి శ్రీను, నమ్మి ఆశోక్, రాజేష్, హర్షవర్ధన్, శేఖర్, కృష్ణ, సింగంపల్లి మోహన్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కన్యకాపరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రులు

**త్రిశక్తిదేవి అలంకరణ లో కన్యకాపరమేశ్వరి అమ్మవారు.**
**మహిళా భక్తులచే కోటి కుంకుమార్చన**
**బాలాలయంలో అమ్మవారికి భక్తులచే స్వయంగా క్షీరాభిషేకం**

విశాఖపట్నం(మనసులోమాట)సెప్టెంబర్28: కురుపాం మార్కెట్లో కొలువైయున్న 148 సంవత్సరాల చరిత్ర కలిగిన కన్యకాపరమేశ్వరి





ఆలయంలో శరన్నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆరవరోజు ఆదివారం అమ్మవారు త్రిశక్తిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి ఆలయంలో తెల్లవారుజామున మూలవిరాట్ కు పాలు, పెరుగు, గంధం, పసుపు, కుంకుమ, సుగంధ ద్రవ్యములుతోపాటు వివిధ రకాల పండ్ల రసములతో కలిపి మొత్తం108 ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారిని వివిధ రకాల పూలతో సుందరంగా త్రిశక్తిదేవి రూపంలో అలంకరించి భక్తులకు దర్శనం భాగ్యం కలిగించారు. ఆలయ మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దుర్గాదేవికి భారీసంఖ్యలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్లు పూసర్ల సురేష్ కుమార్, సుగ్గుశివ, కంకటాల సతీష్ తదితరులు పాల్గొన్నారు. ఆలయమండపంలో ఆస్థాన పురోహితులు ఆర్ బి బి కుమార్ శర్మ నేతృత్వంలో సుమారు 350 మంది మహిళలచే ఉదయం, సాయంత్రం కోటి కుంకుమార్చన నిహించినట్లు తెలిపారు. సోమవారం అమ్మవారు సరస్వతీదేవి అలంకరణలో దర్శనమివ్వనున్నారు. 1500 మంది విద్యార్థులతో సరస్వతీ పూజా కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆలయ వర్గాలు తెలిపాయి.

# కార్మికుల జోలికొస్తే ఖబడ్దార్.

ఏఐటీయూసీ నేత ఎస్.కె రెహమాన్
వ్యాపారుల ఆస్తులు ధ్వంసం చేసే హక్కు ఎవరిచ్చారు.
సీపీఐ జిల్లా నాయకులు ఆర్ శ్రీనివాస్

పెందుర్తి(మనసులోమాట) సెప్టెంబరు 28: కార్మికుల జోలికొస్తే ఖబడ్దార్ అంటూ ఏఐటియుసీ నేత ఎస్.కే.రెహమాన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. చిరు వ్యాపారుల ఆస్తులను ద్వంసం చేసే హక్కు అదికారులకు ఎవరు ఇచ్చారని సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు ఆర్. శ్రీనివాసరావు ప్రశ్నించారు. శ్రీ ముత్యమాంబ చిరు వ్యాపారస్తుల సంఘం 627/2014 గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షులు వై రాంబాబు అధ్యక్షతన జీవిఎంసీ 93 వ వార్డు పరిధిలోని నాయుడుతోట గాయత్రి ఆలయం సమీపంలో వేపగుంట,సింహాద్రి నగర్, ప్రహ్లాద పురం,నాయుడుతోట వ్యాపారుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ



కార్యక్రమంలో భవిష్యత్తు కార్యాచరణపై చర్చలు జరిపారు. ముందుగా ఏఐటీయూసీ పతకాన్ని ఎస్.కె రెహమాన్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ చిరు వ్యాపారులకు ముందస్తుగా సమాచారం లేకుండా వ్యాపారులు తొలగించడమే కాకుండా వారి ఆస్తులను ధ్వంసం చేయడం దారుణమని మండిపడ్డారు. ఒకరి ఆస్తిని ద్వంసం చేయడం వారి ప్రాథమిక హక్కును కాలరాయడమేనని కోర్టులు పలుమార్లు తీర్పులు ఇచ్చాయని వెల్లడించారు. అలాంటి చర్యలు రాజ్యంగా విరుద్ధమని పేర్కొన్నారు. తక్షణమే కార్పొరేటర్లు జీవీఎంసీ అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి యథావిధిగా వ్యాపారాలు చేసుకోనివ్వాలని డిమాండ్ చేశారు. ఈ దేశంలో గుర్తింపు పొందిన యూనియన్ లో ప్రథమ స్థానం ఏఐటీయూసీది అని తెలిపారు. కార్మికుల హక్కులకోసం శతాబ్దం నుంచి అలుపెరగని పోరాటాలు చేస్తు ఎన్నో విజయాలు సాధించిందని కొనియాడారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యాపారుల ఆస్థులను ద్వంసం చేసే హక్కు అధికారులకు ఎవరు ఇచ్చారని నిలదీసారు. ప్రజల సొమ్ముతో విలాసాలు తిరిగి చిరు వ్యాపారులు, కార్మికులను కార్పొరేటర్లు గాలికివదిలేశారని విమర్శించారు. మేయర్, కార్పొరేటర్ల కు తెలియకుండానే అధికారులు ఇంత దారుణానికి ఒడిగట్టారా అని మండిపడ్డారు. జీవీఎంసీ పాలకవర్గం హాకర్ జోన్ ఏర్పాటు చేసేంత వరకు చిరువర్తకులు తమ వ్యాపారాలు



కొనసాగించటానికి నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేసారు. అదికారులు స్పందించకపోతే ఎర్రజెండా చేతపట్టి దశల వారీగా ఉద్యమాలను ఉద్రుతం చేస్తామని శ్రీనివాసరావు హెచ్చరించారు. ఈ సమావేశంలో వ్యాపారుల సంఘం ప్రెసిడెంట్ ఈశ్వరావు, సెక్రటరీ నాగరాజు,వైస్ ప్రెసిడెంట్ శరత్,జాయింట్ సెక్రటరీలు ప్రదీప్,నజీర్ తదితరులు పాల్గొన్నారు



# నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి-జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం (మనసులోమాట) సెప్టెంబర్ 28: విశాఖపట్నం కలెక్టరేట్లో సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం – పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు కార్యక్రమం జరుగుతుందని, అన్ని శాఖల జిల్లా అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని చెప్పారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోను చెక్ చేసుకోవచ్చున్నారు. నోటీసులు, ఎం డార్స్మెంట్ ను వాట్సఅప్ లో అందజేస్తున్నామని, ఎండార్స్మెంట్ ను రిజిస్టర్ పోస్ట్ ద్వారా సంబంధిత చిరునామాకు పంపిస్తున్నామని చెప్పారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసు కోవాలని ప్రకటనలో కోరారు.కాల్ సెంటర్ 1100 సేవలను విని యోగించుకోవాలిఅర్జిదారులు మీ కోసం కాల్ సెం టర్ 1100 సేవలనువిని యోగిం చుకోవాలని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సూచించారు. అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్కు కాల్ చేయవచ్చున్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి వెబ్సైట్ ను సంప్రదించవచ్చని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# వాకర్స్ క్లబ్ ఆద్వర్యంలో ఉచిత వైద్యశిబిరం.







విశాఖపట్నం(మనసులోమాట) సెప్టెంబరు 28బీ ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా వాకర్స్ క్లబ్ మురళి నగర్, మహిళా వాకర్స్ క్లబ్ మాధవధార సంయుక్తంగా ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. విశాఖ జిల్లా 101 గవర్నర్ కె. ద్వారకానాథ్ పర్యవేక్షణలో అపోలో ఆసుపత్రి సౌజన్యంతో ఆదివారం ఉదయం ఏడు గంటల నుండి మద్యాహ్నం1 గంట వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి స్థానికులనుండి మంచి స్పందన లభించిందని నిర్వాహకులు తెలియచేసారు. శిబిరంలో బిపి, షుగర్, బరువు సమస్యలతో పాటు ఈ.సీ.జీ పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసారు.

ప్రముఖ హృద్రోగ నిపుణురాలు డాక్టర్ దర్మిశెట్టి అనురాధ ఈ కార్యక్రమంలో పాల్గొని హ్రుదయసంభందిత సమస్యలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు గుండె చప్పుడు గమనించాలని, మంచి జీవన శైలిని అలవరచుకోవడానికి, తగినంత వ్యాయామం చేస్తూ ఆహార నియమాలు పాటిస్తూ,ఏమైనా తేడాలు ఉంటే తప్పనిసరిగా డాక్టర్ని సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా మహిళలు ఏవైనా రోగాల బారిన పడిన వెంటనే అశ్రద్ధ చేయకూడదని ,ఇంట్లో వాళ్లకు తెలియజేయాలన్నారు. కార్యక్రమానికి గౌరవ అతిథులుగా స్కేటింగ్ పార్క్ అధ్యక్షులు సనపల వరప్రసాద్, బార్ అసోసియేషన్

పూర్వ అధ్యక్షులు జనపరెడ్డి పృధ్వీరాజ్, జనరల్ డాక్టర్ రామ్మోహన్, మార్కెటింగ్ మేనేజర్ రాజేష్, లాబ్ టెక్నీషియన్స్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సుమారు 286 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవ-సరమైన వారికి మందులు అందచేసారు. వాకర్స్ క్లబ్ పితా మహులు నిమ్మ గడ్డ బుచ్చయ్య, వాకర్ క్లబ్ సభ్యులు., మా వాకర్ అసోసియేషన్ సభ్యులు., మానవసేవే మాధవసేవ అసోసియేషన్ సభ్యులు., త్రీ స్టార్ వాకర్స్ క్లబ్ ,%బాఋచీ% వాకర్స్ క్లబ్, హెల్తీ వాకర్స్ క్లబ్ ఓం వాకర్స్ క్లబ్, వనితా వాకర్స్ క్లబ్, మహిళా వాకర్స్ క్లబ్ సభ్యులు, మాధవధార మాధవ యువజన సమాజం సభ్యులు., మురళీనగర్ జంట కాలనీ వాసులు హాజరయ్యా

### ఆర్థిక రాజధానిగా

## అభివృద్ధి చెందుతున్న విశాఖ.

మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు.



సింహాచలం(మనసులోమాట) సెప్టెంబరు 28 : ఏపీ ఆర్థిక రాజధానిగా విశాఖ మహానగరం శరవేగంగా అభివ్రుద్ధి చెందుతోందని మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. వి ఎంఆర్డి ఏ నిధులతో సింహాచలం అడవివరం నుండి గండిగుండం వెళ్లే రహదారి అభివృద్ధి పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, విఎంఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, కమిషనర్ విశ్వనాథన్ ఆదివారం శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా మాట్లాడుతూ విశాఖ నగరం ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చెందుతుందని, త్వరలోనే భోగాపురం ఎయిర్పోర్ట్ కూడా ప్రారంభం కానుందని తెలిపారు. దానికి అనుగుణంగా విఎంఆర్డిఏ మాస్టర్ ప్లాన్ ప్రకారం సుమారుగా 175 కోట్లతో ఏడు రోడ్ల పనులు ప్రారంభించామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం వచ్చి 15 నెలలోనే సుమారుగా 12 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్ట్రంలోకి తీసుకొచ్చామని, నారా లోకేష్ నాయకత్వంలో సుమారుగా 12 లక్షల ఉద్యోగుల వచ్చే విధంగా ఐటి కంపెనీలు త్వరలో రాబోతున్నాయని ఎమ్మెల్యే గంటా తెలియ

## 1న జిల్లాకు రానున్న సీఎం చంద్రబాబు

ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం
గ్రామంలో పలువురితో మాటామంతి
దత్తిలో ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించనున్న సీఎం



విజయనగరం(మనసులోమాట)సెప్టెంబర్28: సీఎం చంద్రబాబు అక్టోబర్ 1న విజయనగరం జిల్లాలో పర్యటించనున్నారు. దత్తిరాజేరు మండలంలోని దత్తి గ్రామంలో సామాజిక ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం పాల్గొంటారు. గ్రామంలో పలువురు లబ్ధిదారులకు పింఛన్లు సీఎం చేతులు మీదుగా పంపిణీ చేస్తారు. అనంతరం గ్రామంలో పర్యటించి పలువురితో సీఎం స్వయంగా మాట్లాడి వారి సమస్యలను నేరుగా తెలుసుకోనున్నారు. అనంతరం సమీపంలో ఏర్పాటు చేసిన సభలో సీఎం పాల్గొని మాట్లాడనున్నారు. దీనికి సంబందించిన ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం పర్యవేక్షిస్తోంది. సీఎం పర్యటన నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ సేతుమాధవన్, డీఎస్పీ రాఘవులు, తదితరులు హెలీ ప్యాడ్, సభావేదికకు సంబందించి ఏర్పాట్లును ఇప్పటికే పరిశీలించారు. ఈ పర్యటనలో ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ లక్ష్మణరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ కవిత, ఆర్ బి ఎస్ఈ కాంతిమతి, పిఆర్ ఎస్ఈ శ్రీనివాసరావు, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, డీపీఓ మల్లికార్జునరావు, ఐసిడిఎస్ పిడి విమలారాణి, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ప్రమీలా గాంధీ, ఆర్డీవో రామ్మోహన్, తహసీల్దార్ విజయభాస్కర్, ఆయా శాఖల ఇతర అధికారులు, కూటమి పార్టీల నాయకులు.పాల్గొన్నారు.

### భవానీభక్తులు


## మీదకు దూసుకెల్లిన కారు

**ఇద్దరు భక్తులు స్పాట్ డెడ్ ..మరొకరి పరిస్థితి విషమం**



నక్కపల్లి(మనసులోమాట)సెప్టెంబర్28: తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం పుల్లలపాడులో విషాదం చోటు చేసుకుంది. ఇద్దరు భవానీ భక్తుల పైకి కారు దూ-సుకెళ్లింది. ఈ ఘటనలో ఇద్దరు భవానీ భక్తులు అక్కడికక్కడే చనిపోగా మరో వ్యక్తి పరిస్థితి విషమంగా ఉంది. మృతులు శివ, శ్రీనుగా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఇద్దరు మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం దోసలపాడుకు చెందిన శివ, శ్రీను భవానీ మాల సమర్పించేందుకు విజయవాడ దుర్గమ్మ దగ్గరకు వెళ్తుండగా కారు ఢీకొట్టింది. దీంతో స్పాట్లోనే ఇద్దరు మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మనస్ఫూర్తిగా పూజలు చేసినా అమ్మఅనుగ్రహం ఇవ్వలేదని కుటుంబ సభ్యులు రోదిస్తున్నారు.

## ఎర్రన్న విద్యా సంకల్పం.. ఆర్ఆర్బీ గ్రూప్ డి మాక్ టెస్ట్కు విశేష స్పందన



శ్రీకాకుళం: ఆర్ఆర్బీ గ్రూప్ డి మాక్ టెస్ట్కు విశేష స్పందన లభిస్తోంది. ఆదివారం నిర్వహించిన కంప్యూటర్ ఆధారిత పరీక్షకు 244 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఎర్రన్న విద్యా సంకల్పంలో భాగంగా జిల్లాలో నిరుద్యోగులకు ఉపాధి చేరువ చేసే మార్గాలను దగ్గర చేస్తున్నారు. డీఎస్సీ, గ్రూప్స్, కానిస్టేబుల్, ఆర్ఆర్బీ ఇలా పోటీ పరీక్షలు అన్నింటికీ సమాయత్తం అయ్యేలా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు యువతను సన్నద్ధం చేస్తున్నారు. అందులో భాగంగా మాక్ టెస్టులు నిర్వహించడం, అందులో ఉత్తీర్ణత సాధించిన వారికి అవసరమైన మెటీరియల్ అందించడం, నిష్ణాతులతో తరగతులు చెప్పించడం, పరీక్షకు సన్నద్ధమ-య్యేలా వారిని తీర్చిదిద్దే బాధ్యత ఎర్రన్న సంకల్పం చేపట్టింది. ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే వివిధ పోటీ పరీక్షల్లో ఎర్రన్న విద్యా సంకల్పం విద్యార్థులు స్పష్టమైన ఫలితాలు సాధించడం ఇందుకు నిదర్శనంగా మారుతోంది. ఆర్ఆర్బీకి తీసిపోని స్థాయిలో పరీక్షను నిర్వహించారని, ప్రశ్నాపత్రం కూడా ఆర్ఆర్బీ స్థాయి విలువలతో ఉ ందని అభ్యర్థులు. ఇలాంటి పరీక్షను ఏర్పాటు చేసిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నిందితులు కఠినంగా శిక్షించబడే విధంగా చర్యలు.

### ఎస్పీ ఎ.ఆర్.దామోదర్



విజయనగరం, (మనసులో మాట)సెప్టెంబరు 28: విజయనగరం జిల్లా పరిధిలోని, వివిధ పోలీసు స్టేషనుల్లో పని చేస్తున్న పోలీసు అధికారులు, కోర్టు కానిస్టేబుళ్ళు, కోర్టు మోనటరింగుఅధికారులు,హెచ్సీలు, కానిస్టేబుళ్ళుతో జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ జూమ్ మీటింగు నిర్వహించి, వారు నిర్వహించాల్సిన విధులు, న్యాయస్థానాల్లో వ్యవహరించాల్సిన తీరు గురించి దిశా నిర్ధేశం చేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, మాట్లాడుతూ – వివిధ పోలీసు స్టేషనుల్లో నమోద్కెన కేసుల్లో నిందితులు న్యాయ స్థానాల్లో శిక్షింపబడే విధంగా చేయడంలో కోర్టు కానిస్టేబుళ్ళు, కోర్టు మోనటరింగు స్టాఫ్ పాత్ర క్రియాశీలకమన్నారు. న్యాయస్థానాలు, పోలీసు స్టేషన్లు మధ్య కోర్టు కానిస్టేబుళ్ళు, సి.ఎం.ఎస్. అధికారులువారధిగా పని చేయాలన్నారు. కేసుల విచారణ సమయంలో నిందితులపై నేరారోపణలు రుజువు చేసేందుకు సాక్షులు సకాలంలో హాజరయ్యేందుకు సమన్లను సకాలంలో అమలు చేయాలని, కోర్టులు జారీ చేసిన నాన్ బెయిలబుల్ వారంట్లను ఎగ్జిక్యూట్ చేసి, నిందితులు కోర్టు వాయిదాలకు రెగ్యులర్ గా హాజరయ్యే విధంగా చూడాలన్నారు. కేసుల విచారణ మరింత వేగవంతంగా జరిపించేందుకు ఈ-సమన్స్ అమలు చేయాలన్నారు. కోర్టు విచారణ జరిగే సమయాల్లో పోలీసు అధికారులు, సిబ్బంది బాధితులకు అండగా నిలవాలని, న్యాయస్థానంలో వారు సాక్ష్యం చెప్పే విధంగా బ్రీఫింగు చేయాలన్నారు. ఈ మీటింగులో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, పలువురు సిఐలు, ఎస్ఐలు, ల్కైజనింగు అధికారులు, కోర్టు మోనటరింగు స్టాఫ్, కోర్టు విధులు నిర్వహించే హెచ్.సి.లు, కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

## గుర్రం జాషువాకు నివాళులర్పించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ.



విశాఖపట్నం(మనసులోమాట) సెప్టెంబరు 28బీ నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా జయంతి వేడుకలో విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొని ఘన నివాళులర్పించారు. బీచ్ రోడ్ లో ఉన్న గుర్రం జాషువా విగ్రహానికి దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ కవి కోకిలగా నవయుగ కవిత చక్రవర్తిగా పేరుగాంచిన గుర్రం జాషువా ఆధునిక సమాజానికి ఆదర్శనీయమని తెలిపారు తన రచనల ద్వారా సమాజంలో మార్పు తీసుకొచ్చిన గొప్ప యోధుడని తెలిపారు. జాషువా సాహిత్య రచనలకు 'ఉభయ భాషా ప్రవీణ' (ద్వంద్వ భాషల పండితుడు), 'సహస్రాబ్ది కవి' 'కవి కోకిల' వంటి బిరుదులతో పాటు ఆయన రాసిన ' క్రీస్తు చరిత్ర' అనే రచనకు ప్రతిష్టాత్మక సాహిత్య అకాడమీ అవార్డు లభించిందని తెలిపారు. 1964లో, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆయనను 'కళా ప్రపూర్ణ' గౌరవ డాక్టరేట్తో సత్కరించడంతోపాటు భారత ప్రభుత్వం 1970లో ఆయనకు పద్మభూషణ్ను ప్రదానం చేసిందని గుర్తు చేశారు. జాషువా ఎన్నో బిరుదులతో పాటు కవితా విశారద, కవికోకిల, కవి దిగ్గజ – నవయుగ కవిచక్రవర్తి, మధుర శ్రీనాథ, విశ్వకవి సామ్రాట్ గా ప్రసిద్ధుడయ్యాడని కొనియాడారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కూటమి నేతలు పాల్గొన్నారు.

### వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు ,

# చేతుల మీదుగా డిజిటల్ బుక్ ఆవిష్కరణ




విజయనగరం, (మనసులో మాట): వైసీపీ జిల్లా కార్యాలయంలో ఆదివారం పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలతో కలిసి 'డిజిటల్ బుక్' ను వైసీపీ విజయనగరం జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను).ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అన్యాయానికి గురవుతున్న కార్యకర్తలకు అండగా నిలవడానికే 'డిజిటల్ బుక్' ఓపెన్ చేశామన్నారు. ప్రజాప్రభుత్వం అంటే సంక్షేమం, అభివృద్ధిని పరిగణలోకి తీసుకోవాలి.కానీ దురదృష్టవశాత్తు ఏపీలో చంద్రబాబు కక్షసాధింపు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 15 నెలలుగా అరాచక పాలన సాగుతోందన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, వైసీపీ హయాంలో పనిచేసిన అధికారులపై అక్రమ కేసులు పెడుతూ అనాగరికంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. సోషల్ మీడియా యాక్టివిస్టలపై అక్రమ కేసు పెట్టారు.చివరకు పోలీసుల తీరుపై మండిపడుతూ అక్రమ కేసును సీబీఐకి అప్పగిస్తూ హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఇలాంటి ఘటన దేశంలో ఎక్కడా జరగలేదు. కేవలం ఏపీలో మాత్రమే జరిగింది.ఎప్పటికప్పుడు కోర్టులు అక్షింతలు వేస్తున్నా, ఈ ప్రభుత్వానికి బుద్ధి రావడం లేదు. సిగ్గులేని ఈ ప్రభుత్వం అలాగే వెళ్తోంది. వైసీపీలో ఇకపై కార్యకర్తలకే పెద్దపీట ఉంటుంది. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పార్టీ అండగా నిలుస్తుంది.ఈ విషయాన్ని పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్రెడ్డి ఇప్పటికే స్పష్టం చేశారని తెలియజేశారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా మళ్లీ అధికారంలోకి వచ్చేది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనే. అది మూడు నెలల్కెనా మూడేళ్ల తర్వాత అయినా వచ్చేది వైసీపీనే. అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న అధికారులపై భవిష్యత్లో చర్యలు ఖాయమని హెచ్చరించారు.ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల మాటలు విని ముందుకెళ్తే భవిష్యత్లో ఎక్కడ ఉన్నా చట్టం ముందు నిలబెడతాం.ఎవరికి అన్యాయం జరిగినా 'డిజిటల్ బుక్'లో నమోదు చేస్తున్నాం. అధికారంలోకి రాగానే అందరిపై చట్టపరంగా చర్యలు ఉ ంటాయి.ఈ ప్రభుత్వంలో బాధితులు ఎవరైనా సరే "డీబీ.డబ్ల్యూఈవైఎస్ఆర్సీపీ.కామ్"అనే వెబ్సైట్లో నమోదు చేయవచ్చు. అదే విధంగా 04049171718 నంబర్కు కాల్ చేసి ఫిర్యాదు చేయచ్చు. పార్టీ కార్యకర్తలకి అండగా నిలిచేందుకు.. సిద్ధంగా ఉన్నామని భరోసా ఇచ్చారు.

మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక

కోస్తాంధ్ర

| | | |
|---|---|---|
| తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా |
| గుంటూరు | ప్రకాశం | నెల్లూరు |

సోమవారం 29 సెప్టెంబర్ 2025




# వరదప్రభావిత ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటన



తుళ్లూరు(మనసులోమాట)సెప్టెంబర్28: గుంటూరుజిల్లా తుళ్లూరు మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదివారం పర్యటించారు. ఉదయం తాళ్లయ్యపాలెం లంకగ్రామాల్లో పర్యటించిన ఆమె గ్రామస్థులను పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలని ఆదేశించారు. అందుకుతగ్గ వాహనాలను దగ్గరుండీ కలెక్టర్ ఏర్పాటు చేసి లోతట్టు ప్రాంతాల వారిని అందరిని కేంద్రాలకు తరలించారు. ఇప్పటికే 6లక్షల క్యూసెక్కు నీరు ఉండడంతో ప్రజలు ఎలాంటి రిస్క్ తీసుకోవద్దని హెచ్చరించారు.

# వాడపల్లి వెంకన్నకు భక్తులతాకిడి

## ఒక్కరోజే 52,33,626 రూపాయు ఆదాయం

వాడపల్లి(మనసులోమాట)సెప్టెంబర్28: వాడపల్లి వెంకన్న స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. దేవీనవరాత్రలులు కావడంతో శనివారం నాడు పెద్దఎత్తున వెంకన్నస్వామికి భక్తులతాకిడి తగిలింది. ప్రత్యేకదర్శనం 50/- టిక్కెట్లుకు 18వేల79 మంది దర్శించుకోగా, విశిష్ట దర్శనం 200/-రూపాయిల టికెట్లకు ఏడువేల ఏడువందల 22మంది, వేద ఆశీర్వచనం 1,116/- టిక్కెట్లు 906మంది, సుప్రభాతం దర్శనం టికెట్లు 67మంది, తులాభారం టిక్కెట్లు 6, కళ్యాణ కట్ట టిక్కెట్లు 545, లడ్డు ప్రసాదం విక్రయిం 53వేల308, పులిహోర ప్రసాదం విక్రయిం 23వేల196, నిత్య అన్నదాన కార్యక్రమం నిమిత్తం 2లక్షల14వేల43 మంది దర్శనం చేసుకున్నారు. మొత్తం ఆదాయం 52లక్షల33వేల626రూపాయిలు వచ్చింది. కాగా శాశ్వత అన్నదాన కార్యక్రమం నిమిత్తం 1,55,812/- మంది పాల్గొన్నారు. మొత్తం ఆదాయం 52లక్షల33వేల626రూపాయిలు వచ్చింది. ఇతర విరాళం ద్వారా 1,382/- లు వచ్చినవి. అలాగే లడ్డూ కవర్లు విక్రయిం ద్వారా 1,600రూపాయిలు, శ్రీ స్వామి వారి ప్రత్యేక దర్శనం ద్వారా వచ్చిన రుసుము 9లక్షల3వేల950రూపాయిలు, రాగా స్వామి వారి విశిష్ట దర్శనం ద్వారా వచ్చిన రుసుము 15లక్షల44వేల400/-రూపాయిలు వచ్చింది. శ్రీ స్వామి వారి వేదాసిర్వచనం ద్వారా వచ్చిన రుసుము 10లక్షల11వేల96/-రూపాయిలు రాగా, స్వామి వారికి తులాభారం టిక్కెట్ల ద్వారా వచ్చిన రుసుము 300/-రూపాయిలు, కళ్యాణ కట్ట టిక్కెట్ల ద్వారా వచ్చిన రుసుము 21,800/రూపాయిలు, సుప్రభాత టిక్కెట్లు విక్రయం ద్వారా వచ్చిన రుసుము 27,200/-రూపాయిలు, లడ్డు ప్రసాదం విక్రయం ద్వారా వచ్చిన రుసుము 7,99,620/-రూపాయిలు,



పులిహోర ప్రసాదం విక్రయం ద్వారా వచ్చిన రుసుము 2,31,620/- , షాపులు వల్ల ఆదాయం 1,37,410/-, ఆన్లైన్ ద్వారా ఆదాయం 1,83,393/-, మొత్తం రుసుము రూ: 52,33,626/-రూపాయిలు వచ్చిట్లు ఆలయఅధికారులు తెలిపా

# సంక్రాంతికల్లా రోడ్లు బాగుచేస్తాం

## రోడ్ల మరమ్మత్తులకు రూ.46.50కోట్లు మంజూరు-సంక్రాంతిలోపు రోడ్లు బాగుచేస్తామన్న ఆర్ అండ్ బీ ఈఈ

పశ్చిమగోదావరి(మనసులోమాట)సెప్టెంబర్28: ఉమ్మడి జిల్లాలో గుంతలమయంగా మారిన రహదారులకు మోక్షం కలగనుంది. సంక్రాంతికల్లా గుంతలు కప్పడంతో పాటు అవసరమైనచోట రోడ్లు వేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక వేసిన రహదారుల్లోని గుంతలను సైతం పూడ్చేందుకు ప్రణాళిక రూపొందించారు. రాష్ట్రంలో గుంతలు పూడ్చేందుకు రూ.500 కోట్లు కేటాయించగా అందులో జిల్లాకు రూ.46.50 కోట్లు కేటాయించారు. వర్షాకాలం పూర్తయిన తర్వాత పనులు మొదలుపెడతామని, వచ్చే సంక్రాంతి నాటికి గుంతలు లేని రహదారులే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు రహదారులు, భవనాల శాఖ ఈఈ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఇందులో బాగంగా నాబార్డు నిధులతో దిరు-సుమర్రు-కోమటితిప్ప, కోలమూరు-కొండేపూడి, కొలిగట్ల-ఉణుదూరు, పూలపల్లి-అగర్తపల్లి, కవిటం-ఓదూరు, యలమంచిలి-కాజా, నరసాపురం-మొగల్తూరు(పాతకాలువ నుంచి కొప్పర్రు, శేరేపాలెం నుంచి రాజుగారి తోట, పాలకమ్మ చెరువు వరకు), రుస్తుంబాద-కొప్పర్రు, మార్టేరు-వడలి, వీరవాసరం-శృంగవృక్షం, ఉరదాళ్లపాలెం-దువ్వ రహదారులు వేయనున్నారు. ప్రణాళిక నిధులతో వాండ్రం-స్మీసలి, ఉరదాళ్లపాలెం-దువ్వ, దువ్వ-ఆరుళ్ల, మార్టేరు-ప్రక్కిలంక, నరసాపురం-అశ్వారావుపేట, పాలకొల్లు-దొడ్డిపట్ల, పెనుమంట్ర-వీరవాసరం, పాలకొల్లు-ఆచంట రహదారులకు మోక్షం కలగనుంది.



# వినుకొండలో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేస్తా



వినుకొండ(మనసులోమాట)సెప్టెంబర్28: గుర్రంజాషువా గొప్పకవి అని ఆయన రచించిన కవిత్వాలు నేటికీ చాలామంది మరిచిపోలేదని ప్రభుత్వ ఛీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. ఆదివారం పల్నాడు జిల్లా వినుకొండలో కవి గుర్రం జాషువా జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ వినుకొండలో జాషువా పేరుతో డిజిటల్ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లిఖార్జునరావు, న్యాయవాదులు పీజే లూకా, సీహెచ్ఎల్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కారు ఢీకొని ఇద్దరు భవాని మాలదారులు మృతి



నల్లజర్ల (తూర్పు గోదావరి) (మనసులోమాట)సెప్టెంబర్28: నల్లజర్ల మండలం పుల్లలపాడు 16 వ నెంబరు జాతీయ రహదారిపై కొద్దిసేపటి క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు భవాని మాలధారులు అక్కడికక్కడే మృతి చెందగా ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఆదివారం నల్లజర్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెస్ట్ బెంగాల్ కు చెందిన ఐదుగురు కారులో విశాఖపట్నంకు చేరుకొని అనంతరం హైదరాబాదుకు బయలుదేరి నల్లజర్ల మీదుగా బయలుదేరారు. అదే సమయంలో పుల్లలపాడు సచివాలయం సమీపంలో 16 వ నెంబరు జాతీయ రహదారిపై అనకాపల్లి జిల్లా. నక్కపల్లి మండలం, దోసలపాడు గ్రామానికి చెందిన ముగ్గురు విజయవాడ కనకదుర్గ గుడికి పాదయాత్రగా నడిచి వెళుతున్నారు. ఈ క్రమంలో %ొ% ఐదుగురు వెళుతున్న కారు, భవాని మాలదారులను వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో (1) పకృతి శివ తండ్రి జోగిరాజు (35), (2) పకృతి శ్రీను తండ్రి రాము ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందగా కోన గోవిందుకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తిని ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి 108లో తరలించారు. నల్లజర్ల పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# రాజధానిలో క్వారీల ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ

- తుళ్లూరు (మనసులోమాట)సెప్టెంబర్28: రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం అనంతవరంలో క్వారీల ఏర్పాటుపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం సదస్సు నిర్వహించారు. కాలుష్యం, పర్యావరణ సంబంధిత సదస్సులో పాల్గొన్న గ్రామస్తులలో పలువురు మాట్లాడుతూ రోడ్డు నిర్మాణాల్లో కంకర, మెటల్ తవ్వకాలతో సరిపెట్టకుండా గ్రామం అభివృద్ధికి, స్థానికులకు ఉపాధి కల్పించడం లాంటి చర్యలు తీసుకోవాలని కోరారు. డిఆర్ఓ షేక్ ఖాజ వలి మాట్లాడుతూ క్వారీల ఏర్పాటుపై వ్యక్తమైన అభిప్రాయాలను కాలుష్య నియంత్రణ మండలికి నివేదిస్తామని, మండలి నిర్ణయం మేరకు తదుపరి చర్యలుంటాయని చెప్పారు. కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి అధికారి నజీనా బేగం, తహశీల్దార్ హరిబాబు పాల్గొన్నారు.మొక్కుబడిగా సదస్సు%ొ%సదస్సును మొక్కుబడిగా నిర్వహించారని స్థానికులు అభి-



ప్రాయపడుతున్నారు. సదస్సు నిర్వహణ గురించి పెద్దగా ప్రచారం చేయ-ంలేదని, దీంతో కొద్ది మందే హాజరుకాగలిగారని చెబుతున్నారు.

# దివ్యాంగులకు ట్రైసైకిళ్లు పంపిణీ



అద్దంకి(మనసులోమాట)సెప్టెంబర్28: బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గంలోని దివ్యాంగులకు ట్రై స్కూటీలను పంపిణీ చేయాలనే సంకల్పంతో మంత్రి పిలుపునిచ్చారు. ఈమేరకు ట్రై స్కూటీలను వారికి అందించేందుకు కొంత మంది దాతలు ముందుకు వచ్చారని మంత్రి గొట్టిపాటి తెలిపారు. గతంలో 98 మందికి ట్రై స్కూటీలను దాతల సహకారంతో అందించామన్నారు. ఆదివారం 35 మందికి ట్రై స్కూటీలు అందిస్తున్నామని, మిగిలిన వారికి డిసెంబరులోగా అందిస్తామని మంత్రి గొట్టిపాటి చెప్పారు.

# జొమాటో కార్మికుల సమ్మె ప్రారంభం

## కలెక్టరేట్ వద్ద నిరసనలో కార్మికులు

గుంటూరు (మనసులోమాట)సెప్టెంబర్28: తమ సమస్యల పరిష్కారం కోసం జొమాటో కార్మికులు చేపట్టిన రెండ్రోజుల సమ్మె ప్రారంభమైంది. సమ్మెలో భాగంగా కార్మికులు కలెక్టర్ ఆఫీస్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా గిగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు బి.ముత్యాలరావు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కారం దిశగా జొమాటో యాజమాన్య ప్రతినిధులు ఆలోచించడం లేదని, శాంతియుతంగా సమ్మె చేస్తున్న కార్మికులను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. జూన్లో జరిగిన సమ్మె సందర్భంగా కార్మిక శాఖ అధికారులతో జరిగిన సమావేశంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని అన్నారు. ఏడాది మొత్తం రూ.375 ఇన్సెంటీవ్ ఇస్తామని, పే ఔట్ తగ్గించబోమని, 3 ఆర్డర్స్ శ్లాబ్‌లు కొనసాగిస్తామని చెప్పి 45 రోజుల తరువాత ఇన్సెంటీవ్‌ను క్రమంగా రూ.175కు తగ్గించారని, పే ఔట్ కూడా తగ్గించారని, ఆర్డర్స్ శ్లాబ్‌లు 3కు బదులు 2 మాత్రమే పెట్టారని వివరించారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఆగస్టులో జిల్లా కలెక్టర్‌కు విన్నవించామని, కార్మికశాఖ అధికారుల వద్ద జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేస్తే అక్కడ కూడా యాజమాన్య ప్రతినిధులు మొండిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ పరిస్థితులన్నింటి నేపథ్యంలో సమ్మె అనివార్యమైందని తెలిపారు. ఇప్పటికే విశాఖపట్నంలో జొమాటో, ఇతర సంస్థల గిగ్ వర్కర్స్ గత 3 వారాలుగా శని, ఆదివారాలు సమ్మె చేస్తున్నారని, సమస్యలు పరిష్కరించకుంటే ఇది రాష్ట్రవ్యాప్తమవుతుందని హెచ్చరించారు. యూనియన్ కార్యదర్శి ఇ.క్రాంతిరణదేవ్ మాట్లాడుతూ కార్మికశాఖ వద్ద సంస్థ ప్రతినిధులు ఇచ్చిన హామీకి భిన్నంగా వ్యవహరించి కార్మికులను మోసం చేశారన్నారు. పెరిగిన పెట్రోల్ ధరలు, నిత్యావసర వస్తువుల ధరలు, ఇంటి అద్దెలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వెలిబుచ్చారు. కనీసమైన ఆదాయం వచ్చేలాగా, కనీస వేతన చట్టాలు వర్తింపజేసేలాగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించాలని టీమ్



లీడర్‌ను కార్మికులు కోరితే ఐ.డి బ్లాక్ చేస్తామంటూ బెదిరిస్తున్నారని, భౌతిక దాడులకు దిగుతున్నారని మండిపడ్డారు. గిగ్ కార్మికులకు భద్రత కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్‌కు వినతిపత్రం అందచేశారు. జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ కార్మికశాఖ అధికారుతో మాట్లాడి వివరాలు తెలుసుకొని, 2 వారాల్లో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో విజరుకుమార్, వెంకట్, వాల్మీకి, బ్కెసాని నాగేశ్వరరావు, శివ, షేక్ అబ్దుల్లా, ఇజ్రాయిల్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# దసరా పండగా...మజాకా

**ప్రయాణీకులతో కిటకిటలాడుతున్న బస్ స్టాండ్లు**
**రైళ్లలో వేలాడుతూ ప్రయాణం చేస్తున్న ప్రయాణీకులు**
**జనంతో కిటకిటలాడుతుతన్న రోడ్లు**

విశాఖపట్నం(మనసులోమాట)సెప్టెంబర్28: దసరా పండగ సెలవుల్లో స్వస్థలాలకు వెళ్లే ప్రయాణికులతో రైల్వే స్టేషన్లు, ఆర్టీసీ బస్టాండ్‌లు ప్రయాణీకులతో నిండిపోయాయి. అడుగు పెడదామంటే ఖాళీలేని పరిస్థితి కనబడుతోంది. బస్సులు, రైల్లేకాదు రోడ్ల మీద తిరిగే ఆటోలు కూడా ఖాళీ ఉండడంలేదు. ఎక్కడ చూసినా రద్దీ నెలకొంది. విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ వంటి పెద్దపెద్ద స్టేషన్లే కాదు



జిల్లా కేంద్రాల్లో ఉన్న బస్సుస్టేషన్లు రైల్వే స్టేషన్లు ప్రయాణీకులతో కిక్కిరిసిపోతున్నాయి. సొంతఊళ్లకు వెల్దామనుకునే వారు లగేజీలతో నానా ఇబ్బందులు పడుతున్నారు. చంటి పిల్లలు ఉన్నవారి సంగతి మరి చెప్పనవసరంలేదు. ఓపక్క వర్షాలు, మరోపక్క ఊరువెల్లాలన్న యాతన ప్రయాణీకుల్ని ఉక్కిబిక్కిరి చేస్తున్నాయి. ఎలాగైనా ఊరెల్లి రావాలనే తపనతో ఒకరిమీద ఒకరు కూర్చొని వెల్లే పరిస్థితి కనబడుతోంది. ట్రైన్లలో అయితే పరిస్థితి మరీ గోరంగా ఉంది. ఆర్టీసీ అదనపు బస్సులు నడుపుతున్న అవి ప్రయాణీకులకు తగ్గఉండడంలేదు. రాబోయే రెండు రోజుల్లో ప్రయాణికుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆర్టీసీ అధికారులు అంచనా వేస్తున్నారు. రైలు ప్రయాణికులు బోగీల్లో అతికష్టం మీద నిలబడి, ఫుట్‌బోర్డులకు వేలాడుతూ రాకపోకలు సాగిస్తున్నారు. గమ్యస్థానాలకు చేరేందుకు మహిళలు, చిన్నపిల్లలతో వచ్చేవారు, వృద్ధుల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయి. పండగ వేళల్లో రైల్వే స్టేషన్‌లో రద్దీ పెరిగినప్పటికీ తొక్కిసలాటలు, ఇతర ప్రమాదాలను నివారించేందుకు అధికారులు అప్రమత్తమవుతున్నారు. ఇదిలా ఉంటే భవానీ మాలాధారణ చేసే భక్తులు సైతం విజయవాడ వెల్లందుకు పయనమవుతున్నారు. దీంతో మరింత రద్దీ ఎక్కువవుతోంది. ఇంకొన్ని రోజుల్లో దసరాశెలవులు ముగియనుండడంతో ప్రయాణరాకపోకలు ఎక్కువుగా ఉండడంతో రవాణాకష్టంగా మారుతోంది.



## గుబ్బలమంగమ్మ గుడికి పోటెత్తిన భక్తులు



బుట్టాయగూడెం(మనసులోమాట)సెప్టెంబర్28: మండలం మారుమూల గ్రామమైన కామవరం అడవిలోని గుబ్బల మంగమ్మ గుడికి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. దసరా మహోత్సవాల్లో భాగంగా అమ్మ వారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఉదయం నుంచి అమ్మ వారిని దర్శించుకుని నైవేద్యాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అడవిలోని వృక్షాల కింద సహపంక్తి భోజనాలు చేశారు.

## ఉద్యోగ మేళాలో 60 మంది ఎంపిక



రామచంద్రపురం (కోనసీమ) : రాష్ట్రంలోని వివిధ కంపెనీలు నిర్వహిస్తున్న జాబ్ మేళా కార్యక్రమంలో రామచంద్రపురంలోని ఉపాధి కార్యాలయంలో జరిగిన ఉద్యోగ మేళాలో 60 మంది ఎంపికయ్యారు. రెసొల్యూట్ స్టార్ 47 , రేడియంట్ ఎలక్ట్రానిక్స్ 7, వెం టెక్నాలజీస్ 4 , ఎలక్ట్రిక్ సర్క్యూట్ సిస్టం 2 వెరసి మొత్తం 60 మంది ఎంపికయ్యారు. ఎంపికైన వారందరూ హైదరాబాద్ (తుక్కుగూడ, మేడ్చల్) లో విధులు నిర్వహిస్తారని కంపెనీల ప్రతినిధులు, వాసంశెట్టి సత్యం ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రామ్ కుమార తెలిపారు. జాబ్ మేళాల ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పన ధ్యేయంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీల ప్రతినిధులు, తదితరులు హాజరై ఉద్యోగానికి ఎన్నికైన వారికి అభినందనలు తెలియజేశారు. ఉద్యోగం పొందిన 60 మంది మంత్రి వాసంశెట్టి సుభాష్ కు వాసంశెట్టి సత్యం కు పౌండేషన్ చైర్మన్, ఉపాధి బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

**అమరావతిలో జాషువా**
## విగ్రహం ఏర్పాటు చేయాలి



కొయ్యలగూడెం(మనసులోమాట)సెప్టెంబర్28: రాజధాని అమరావతిలో కవి, రచయిత గుర్రం జాషువా విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర బీసీ చైతన్య సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెలగల దుర్గారావు ప్రభుత్వాన్ని కోరారు. కొయ్యలగూడెం శాఖ గ్రంథాలయంలో గుర్రం జాషువా జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల శాఖ కార్యదర్శి ఆంజనేయ రాజు, ఆర్వీ రమణ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి ప్రవాహం ఎక్కువగా ఉంది

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచన**

రాజమండ్రి(మనసులోమాట) సెప్టెంబర్ 28: గోదావరి నీటి ప్రవాహం చాలా ఎక్కువగా ఉన్నందున గోదావరి పుణ్య స్నానాలు ఆచరించేందుకు వచ్చే ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) హెచ్చరించారు. పుష్కరాల రేవు వద్ద గోదావరి నదిలో స్నానం చేసేందుకు దిగి ఇద్దరు యువకులు గల్లంతైన నేపథ్యంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆదివారం నగర పాలక సంస్థ, ఇరిగేషన్ అధికారులు, పోలీసులు, టీడీపీ నాయకులతో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఇక్కడ జరిగిన ఘటన చాలా





దురదృష్టకరమన్నారు. ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గోదావరి నీటి ప్రవాహం తగ్గే వరకు ఎవరినీ పుష్కరాల రేవులోనికి అనుమతించవద్దని, ఆ మేరకు రేవు బయట హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని ఇరిగేషన్, నగర పాలక సంస్థ అధికారులను ఆదేశించారు. అలాగే స్నానాలు నిమిత్తం రేవుకు వచ్చే భక్తులను నియంత్రించేందుకు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిత్యం పోలీసులు పహారా కాయాలని త్రీ టౌన్ పోలీసులను ఆదేశించారు. పరిస్థితిని అర్థం చేసుకుని ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే శ్రీనివాస్ కోరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వెంట టీడీపీ కార్యకర్తలు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## డీఎస్సీలో టీచర్ గా ఎంపికైన సలాదికి అభినందన



ఆలమూరు (కోనసీమ) : డీఎస్సీ ఎంపికలలో మండలంలోని మడికికి చెందిన సలాది నాగమోహన మురలీకృష్ణ ఉపాధ్యాయనిగా ఎంపికయ్యారు. దీంతో మురలీకృష్ణకి మండల కేంద్రంలోని టిడిపి పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబు ఆధ్వర్యంలో నేతల సమక్షంలో ఆదివారం అభినందించి, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సత్తిబాబు మాట్లాడుతూ ఎన్నికల హామీలలో భాగంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన డీఎస్సీ హామీని నిలుపుకొని ఉపాధ్యాయ ఉద్యోగులను ఎంపిక చేసి, నియమించడం జరిగిందన్నారు. డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయునిగా ఎంపిక చేసిన కూటమి ప్రభుత్వానికి ఈ సందర్భంగా మురలీకృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దొండపాటి సుబ్బరాజు, ఈదల నల్ల బాబు, ఈదల రాంబాబు, బొబ్బా రాంబాబు, మానేపల్లి శ్రీనివాస్, కేత రాంబాబు, మల్యాల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## వరదలు..అప్రమత్తంగా ఉండండి

**-జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**



రాజమండ్రి, (మనసులో మాట)28 సెప్టెంబరు :జిల్లాలో గోదావరి వరదల కారణంగా, రానున్న 5 రోజులూ అధిక వర్షపాతం నమోదయ్యే హెచ్చరిక నేపథ్యంలో ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించడం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి శాఖ సమన్వయంతో, వేగంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ, పోలీసు, ఇరిగేషన్, పంచాయతీ రాజ్ - మున్సిపల్, ఫైర్ సర్వీసెస్, ఫిషరీస్, పరిశ్రమలు, విద్య, విద్యుత్తు, రవాణా, వైద్య, గ్రామీణ నీటి సరఫరా, వ్యవసాయ, సంక్షేమ, డీఆర్డీఏ,పౌర సరఫరాల శాఖల అధికారులు అత్యవసరంగా చేపట్టాల్సిన విధులను సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించేందుకు ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్లను, కంట్రోల్ రూమ్ నంబర్లు (24/7) కలెక్టర్ తెలియజేశారు. బొమ్మూరు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ నెంబర్ - 89779 35611,రాజమండ్రి ఆర్డీవో కార్యాలయం 0883-2442344, కొవ్వూరు ఆర్డీవో కార్యాలయం 79953 67797, కామన్ టోల్ ఫ్రీ నెంబర్ లు 1070, 112, 1800-425-0101, 8333905022 కలెక్టర్ ప్రకటించారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, అధికారులు బాధ్యతగా అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని ఆదేశించారు.

## వర్ధమాన కవులకు స్ఫూర్తి జాషువా సాహిత్యం

**-ఘనంగా జాషువా 130వ జయంతి**

రాజమండ్రి(మనసులోమాట)సెప్టెంబరు28: ఆధునిక సాంఘిక, సామాజిక అంశాలను వెలిగెత్తి చూపించడానికి గుర్రం జాషువా సాహిత్యం ఒక మార్గదర్శకమని జనవిజ్ఞాన వేదిక పర్యావరణ రాష్ట్ర కో కన్వీనర్ చిలుకూరి శ్రీనివాసరావు, చెల్లపిల్ల కమిటీ అధ్యక్షులు అడపా సుబ్రహ్మణ్యం అన్నారు. ఆదివారం కడియం గిరజాల కృష్ణ ప్రసాద్ కల్యాణ మండపంలో జాషువా 130వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చెల్లపిల్ల వేంకట శాస్త్రి కళా సేవా సమితి, జన విజ్ఞాన వేదిక, అ.ర.సం. సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జాషువా, భగత్ సింగ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా తెలుగు పండితులు డాక్టర్ దేవరపు నీలకంఠ రావు, గొల్లపల్లి సత్యనారాయణ, ప్రముఖ న్యాయవాది తోరాటి వసంతరావు మాట్లాడుతూ జాషువా రాసిన 'నా కథ' పుస్తకంలోని, వారి కుమార్తె హేమలత లవణం రాసిన 'మా నాన్న' పుస్తకంలోని ఆనాటి సామాజిక పరిస్థితులు ప్రస్ఫుటంగా కనిపిస్తాయన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ప్రతినిధులు మల్లికార్జున రావు, తాతారావు, తమ్మిశెట్టి ప్రసాద్, నిచ్చల్ మాట్లాడుతూ 'గబ్బిలం' 'ఫిరదౌషి' 'కోకిల' లాంటి అద్భుతమైన రచనలు సమాజానికి అందించారని కొనియాడారు. గిజిగాడు రచన జాషువా పర్యావరణ స్ఫూర్తిని తెలియజేస్తుందని కడియం నీటి సంఘం అధ్యక్షుడు చిక్కాల



ఈశ్వరరావు, యూటీఎఫ్ నాయకులు ఉంగరాల వీరభద్రరావు, కర్రి రాజు, కొమ్మిరిపూడి రవిబాబు, జేపే రాము అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నాటక కళాకారులు శీలం సుబ్బారావు, విద్యావేత్త ఆకుల సూర్యనారాయణ, రైతు నాయకులు కొత్తూరి కృష్ణ, బీజేపీ జిల్లా సాంస్కృతి కమిటీ సభ్యులు వెంకట్రావు, చిక్కాల శీను, దాసరి ముత్యం తదితరులు పాల్గొన్నారు. అనంతరం అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడు, ప్రముఖ కవి గండి స్వామి ప్రసాద్ కి 'గుర్రం జాషువా' పురస్కారం అందించి సత్కరించారు.

# గుర్రం జాషువాకు మాజీ ఎంపీ భరత్ నివాళి





**అంబేడ్కర్‌కు నివాళులు**

రాజమండ్రి, (మనసులో మాట)సెప్టెంబరు 28: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాజమండ్రి పర్యటించి, 81ఏళ్ళు అయిన సందర్భాన్ని పురస్కరించుకుని 81వ సంవత్సర వేడుకలు జరపడం అభినందనీయమని మాజీ ఎంపీ, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ అన్నారు. అలాగే ప్రముఖ కవి గుర్రం జాషువా 130వ జయంతి వేడుకను కల్పి నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. స్థానిక గోకవరం బస్టాండు దగ్గర దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నిర్వహించిన వేడుకలలో మాజీ ఎంపీ భరత్ పాల్గొని డాక్టర్ అంబేడ్కర్ విగ్రహానికి, గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బ్రిటీష్ వైశ్రాయ్ కౌన్సిల్ మెంబర్ (కార్మిక శాఖ) హోదాలో 1944 సెప్టెంబరు 28 వ తేదీన రాజమండ్రి పర్యటించడం రాజమహేంద్రవరానికే ఎంతో గర్వకారణమని మాజీ ఎంపీ భరత్ అన్నారు. డాక్టర్ అంబేడ్కర్ ని ఆనాటి మున్సిపల్ కౌన్సిల్ స్వాగతించి, పౌర సన్మానం చేయడం, కాస్మోపాలిటన్ క్లబ్ లో అప్పటి లాయర్లు సన్మానించడం చారిత్రక ఘటనలని ఆయన గుర్తుచేశారు. అలాగే ప్రముఖ దళిత కవి గుర్రం జాషువా కోటిలింగాల పేటలో 5 సంవత్సరాలు జీవించారని తెలిపారు. తెలుగు సాహిత్యానికి జాషువా ఎంతో కృషి చేశారని, ఆయన రచనలు సమాజానికి ఎంతో మేలు చేశా-యని మాజీ ఎంపీ భరత్ అన్నారు

## కోటిలింగాలలో వేదపాఠశాల ఏర్పాటుకు సహకారం అందిస్తా

**కోటిలింగాల సత్రం ఆశయాలు నెరవేరే విధంగా నూతన పాలవర్గం పనిచేయాలి**
**-సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు**



రాజమండ్రి(మనసులోమాట) సెప్టెంబరు28: ఎంతో ఘన చరిత్ర కలిగిన కోటిలింగాల సత్రం స్థాపించిన పెద్దల ఆశయాలు నెరవేరే విధంగా పేద విద్యార్థులకు ఉపయోగపడేలా వేదపాఠశాల నిర్మాణానికి సహకారం అందజేస్తానని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు (వాసు) హామీ ఇచ్చారు. కుటమి ప్రభుత్వం హిందూ దేవాలయాల అభివృద్ధికి, ఆస్తుల పరిరక్షణకు కట్టుబడి ఉందన్నారు. స్థానిక శ్రీ పందిరి మహాదేవుడు సత్రం నూతన పాలక మండలి సభ్యులు చేత ఆలయ ఈఓ ప్రమాణ స్వీకారం చేయించారు. సత్రంఆవరణలో పార్టీ నగర అధ్యక్షుడు మజ్జిరాంబాబు ఆద్వర్యంలో ఆదివారం జరిగిన ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఎమ్మెల్యే అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా రాజమండ్రి నగరంలోని దేవదాయ, ధర్మదాయ శాఖల కమిటీలు నియామకం జరుగుతోందన్నారు. ఇంత వరకు ఆరు కమిటీల నియామకం పూర్తి చేశామని, మరో ఏడు కమిటీలు త్వరలో నియామకం జరుగుతుందన్నారు. 1976లో ఉదాత్తంగా స్థాపించిన ఈ కోటి లింగాల సత్రం ఎంతో పేరు కలిగిందని నూతనపాలక వర్గం సత్రం అభివృద్ధికి, పేద విద్యార్థుల సంక్షేమానికి బాధ్యతతో పనిచేయాలన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలో రాజమండ్రిలో సుమారు రూ.170 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కోటిలింగాల సత్రం నూతన చైర్మన్ రెడ్డి మణి మాట్లాడుతూ సుమారు 40 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక సేవలందిస్తూ పార్టీకి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఎంతో ఘన చరిత్ర కలిగిన కోటిలింగాల సత్రం పాలకవర్గం చైర్మన్ గా నియమించిన కుటమి ప్రభుత్వానికి, పార్టీ అధిష్టానానికి, సీఎం చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాశీ తర్వాత దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన రాజమండ్రిలోని కోటిలింగాల సత్రం అభివృద్ధికి, వేద పాఠశాల విద్యార్థుల సంక్షేమానికి పాలక వర్గం బాధ్యతగా నెరవేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, కూటమి నాయకులు పాల్గొన్నారు. అంతకుముందు నూతన వర్గాన్ని అభినందించారు.

# మోహిని అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీనివాసుడు

### ఘనంగా తిరుమల సాలికట్ల బ్రహ్మోత్సవాలు



తిరుమల(మనసులోమాట)సెప్టెంబర్28: తిరుమలలో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఐదో రోజైన ఆదివారం ఉదయం మలయప్పస్వామి మోహినీ అలంకారంలో సర్వాలంకార భూషితుడై దర్శనమిచ్చారు. పక్కనే మరో తిరుచ్చిపై శ్రీకృష్ణుడు అలంకృతుడై అభయమిచ్చారు. స్వామివారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ వాహనసేవలో పెదజీయర్ స్వామి, చినజీయర్ స్వామి, తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ తదితరులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లో అత్యంత విశిష్టమైన శ్రీవారి గరుడ వాహనసేవ ఆదివారం సాయంత్రం 6.30 గంటలకు ప్రారంభం అయింది. టీటీడీ పోలీసు అధికారులు గరుడోత్సవానికి సంబంధించి విస్తృత ఏర్పాట్లు చేశారు. లక్షలాది మంది భక్తులు గరుడ సేవలో పాల్గొని స్వామివారిని దర్శన భాగ్యం పొందారు.

# దసరా పండగా...మజాకా

### ప్రయాణీకులతో కిటకిటలాడుతున్న బస్ స్టాండ్లు
### రైళ్లలో వేలాడుతూ ప్రయాణం చేస్తున్న ప్రయాణీకులు
### జనంతో కిటకిటలాడుతుతన్న రోడ్లు

విశాఖపట్నం(మనసులోమాట)సెప్టెంబర్28: దసరా పండగ సెలవుల్లో స్వస్థలాలకు వెళ్లే ప్రయాణికులతో రైల్వే స్టేషన్లు, ఆర్టీసీ బస్టాండ్‌లు ప్రయాణీకులతో నిండిపోయాయి. అడుగు పెడదామంటే ఖాళీలేని పరిస్థితి కనబడుతోంది. బస్సులు, రైళ్లేకాదు రోడ్ల మీద తిరిగే ఆటోలు కూడా ఖాళీ ఉండడంలేదు. ఎక్కడ చూసినా రద్దీ నెలకొంది. విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ వంటి పెద్దపెద్ద స్టేషన్లే కాదు



జిల్లా కేంద్రాల్లో ఉన్న బస్సుస్టేషన్లు రైల్వే స్టేషన్లు ప్రయాణీకులతో కిక్కిరిసిపోతున్నాయి. సొంతఊళ్లకు వెల్దామనుకునే వారు లగేజీలతో నానా ఇబ్బందులు పడుతున్నారు. చంటి పిల్లలు ఉన్నవారి సంగతి మరి చెప్పనవసరంలేదు. ఓపక్క వర్షాలు, మరోపక్క ఊరువెల్లాలన్న యాతన ప్రయాణీకుల్ని ఉక్కిబిక్కిరి చేస్తున్నాయి. ఎలాగైనా ఊరెల్లి రావాలనే తపనతో ఒకరిమీద ఒకరు కూర్చొని వెళ్లే పరిస్థితి కనబడుతోంది. ట్రైన్లలో అయితే పరిస్థితి మరీ గోరంగా ఉంది. ఆర్టీసీ అదనపు బస్సులు నడుపుతున్న అవి ప్రయాణీకులకు తగ్గఉండడంలేదు. రాబోయే రెండు రోజుల్లో ప్రయాణికుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆర్టీసీ అధికారులు అంచనా వేస్తున్నారు. రైలు ప్రయాణికులు బోగీల్లో అతికష్టం మీద నిలబడి, ఫుట్‌బోర్డులకు వేలాడుతూ రాకపోకలు సాగిస్తున్నారు. గమ్యస్థానాలకు చేరేందుకు మహిళలు, చిన్నపిల్లలతో వచ్చేవారు, వృద్ధుల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయి. పండగ వేళల్లో రైల్వే స్టేషన్‌లో రద్దీ పెరిగినప్పటికీ తొక్కిసలాటలు, ఇతర ప్రమాదాలను నివారించేందుకు అధికారులు అప్రమత్తమవుతున్నారు. ఇదిలా ఉంటే భవానీ మాలాధారణ చేసే భక్తులు సైతం విజయవాడ వెల్లందుకు పయనమవుతున్నారు. దీంతో మరింత రద్దీ ఎక్కువవుతోంది. ఇంకొన్ని రోజుల్లో దసరాశెలవులు ముగియనుండడంతో ప్రయాణరాకపోకలు ఎక్కువుగా ఉండడంతో రవాణాకష్టంగా మారుతోంది.



# మరచిపోలేని 'వన'భూతి



, ఆత్మకూరు (మనసులోమాట)సెప్టెంబర్28అంతర్జాలంలో నమోదునల్లమల విహారానికి విచ్చేసే పర్యాటకులు జంగిల్ క్యాంపులో విడిది చేసేందుకు ఆన్‌లైన్‌లో ఎన్ఎస్‌టీఆర్.సీవో.ఇన్ లాగిన్‌లో బుక్ చేసుకోవచ్చు. లాగిన్ కాగానే బైర్లూటి ఎకో టూరిజం, పచ్చర్ల, తుమ్మల బయలు, నెక్కంటి ఇష్టకామేశ్వరి, రోళ్లపాడు అభయారణ్యం వెబ్‌సైట్‌లు కనిపిస్తాయి. ఇందులో ఇష్టమైన దానిని ఎంపిక చేసుకోవచ్చు.

అక్టోబరు 1 నుంచి జంగిల్ సఫ నల్లమల సందర్శనకు అటవీ శాఖ ఆహ్వానం పలుకుతోంది. ఆత్మకూరు మండలం బైర్లూటి, శిరివెళ్ల సమీపంలో పచ్చర్ల వద్ద ఎకో టూరిజం కేంద్రాలున్నాయి. తుమ్మల బయలు, రోళ్లపాడు సఫారీ కేంద్రాలు.. బైర్లూటి నుంచి 18 కి.మీలు అడవి ఒడిలో ప్రయాణించొచ్చు ఎకోవాక్, హెరిటేజ్ వాక్, జంగిల్ సఫారీ, ట్రెక్కింగ్, బర్డ్స్, బటర్‌ఫ్లై స్పాట్ ఏర్పాటు చేశారు. పిల్లలు ఆడుకునేందుకు వసతులు ఉన్నాయి. పర్యాటకుల సౌకర్యార్థం అటవీ ప్రాంతంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక రక్షణ మధ్య జంగిల్ సఫారీకి అవకాశం కల్పించారు. నల్లమల ప్రత్యేకత, చెంచుల జీవన విధానం, బయోడైవర్సిటీ, వైవిధ్య సాలె పురుగులు, పక్షులు, జంతువులు, శాఖాహార, మాంసాహార జంతువుల గురించి తెలిపే బోర్డులు ఏర్పాటు చేశాంగుర్తుండే చిత్రపర్యాటకులు అటవీ ఉత్పత్తులు కొనుగోలు చేయడానికి వీలుగా ప్రత్యేక స్టాల్ ఉంటుంది.. సందర్శనకొచ్చిన పర్యాటకులు ఫొటోలు దిగుతుంటారు.. వారు దిగిన ఫొటోలను తెల్లని టీ షర్టుపై ముద్రించి ఇస్తారు. నల్లమలలో ఏర్పాటుచేసిన కెమెరా ట్రాప్‌లలో చిక్కిన పెద్ద పులుల ఫొటోలతో తయారుచేసిన కప్పులు విక్రయిస్తారు. జీసీసీలో లభించే తేనె, త్రిఫల చూర్ణం, అరకు కాఫీ, టీ షర్టులు తక్కువ ధరలకు విక్రయిస్తారువిడిదిల్లు బైర్లూటిలో 3 కాటేజీలు, 6 టెంట్లు, రెండు ఫ్యామిలీ హౌస్‌లు, కొత్తగా రెండు ఉడెన్‌హౌస్‌లు అందుబాటులో ఉన్నాయి. పచ్చర్లలో 4 కాటేజీలు, 2 టెంట్లు ఏర్పాటు చేశారు. ఒక రోజు విడిదికి రూ.7 వేలు (భార్యాభర్త, ఆరేళ్లలోపు ఇద్దరు పిల్లలు) చెల్లించాల్సి ఉంటుంది. ఆరేళ్లు పైబడిన పిల్లలు వెంట వస్తే అదనంగా రూ.1,500 చెల్లించ ఫ్యామిలీ హౌస్‌లో ఉండేందుకు రోజుకు రూ.20 వేలు చెల్లించాల్సి ఉంటుంది. ఇందులో 8 మంది వరకు ఉండొచ్చుచక్కని సఫాకవలం సఫారీ చేయాలనుకుంటే ఒకసారి వాహనానికి (10 మంది) రూ.3 వేలు చెల్లించాలి. బైర్లూటి జంగిల్ క్యాంపు నుంచి 18 కి.మీ. సఫారీ చేయొచ్చు.

ఆహాంమధ్యాహ్నం 12 నుంచి మరుసటి రోజు ఉదయం 11 వరకు ఉండేందుకు అవకాశముంటుంది మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనం, మరుసటి రోజు ఉదయం అల్పాహారం అందిస్తారు. మధ్యాహ్నం చక్కటి శాఖాహార భోజనం, రాత్రి చికెన్‌తో నాన్‌వెజ్ భోజనం అందిస్తారు.

# ఆదోని అతలాకుతలం

### ఆదోని హౌసింగ్ బోర్డు కాలనీలో వరద నీటి ప్రవాహం



కర్నూలు (మనసులోమాట)సెప్టెంబర్28 బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. నుంచివరకు ఎడతెరిపిలేని వర్షం కురిసింది. ఫలితంగా వంకలు, వాగులు ఉప్పొంగాయి. పంట పొలాలను వరద నీరు ముంచెత్తింది. కర్నూలు జిల్లాలో సగటున 6.2 సెం.మీ., నంద్యాల జిల్లాలో 4.0 సెం.మీ. భారీ వర్షం పడింది. ఆదోని పట్టణంలో భారీ వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాలు, కాలనీలు ముంపునకు గురయ్యాయి. ఇళ్లలోకి నీరు చేరడంతో ఆహార వస్తువులు తడిసి ముద్దయ్యాయి. చాలామంది నిరాశ్రయులయ్యారు.ఒక్క రోజులోనే కుమ్మరించిందేవన కొండలో ఈనెల సాధారణ వర్షపాతం 128.9 మి.మీ. కాగా.. ఒక్కరోజులోనే 142.6 మి.మీ. పడటం గమనార్హం. ఆదోని మండలంలో 126.2 మి.మీ. భారీ వర్షపాతం నమోదైంది. మంత్రాలయంలో 99.4 మి.మీ., ఎమ్మిగనూరు 88.0, నందవరం 85.6, గోనెగండ్ల 83.6, పెద్దకడబూరు 76.4, కౌతాళం 66.2, వెల్దుర్తి 65.6, ఆస్పరి 62.2, గూడూరు 59.6, సి.బెళగల్‌లో 58.8 మి.మీ. పడింది. కోడుమూరు 58.2, కల్లూరు 53.6, కర్నూలు అర్బన్ 51.8, కోసిగి 50.2, కర్నూలు రూరల్ 47.4, హొళగుంద 46.4, పత్తికొండ 46.2, కృష్ణగిరి 43.6, ఓర్వకల్లులో 42.6 మి.మీ.గా నమోదైంది. మొత్తం 26 మండలాల్లో వర్షం కురిసింది. ఈనెల సాధారణ వర్షపాతం 116.5 మి.మీ. కాగా.. ఇప్పటివరకు 199.8 మి.మీ. పడిందిగాజులదిన్నె జలాశయం నుంచి విడుదలవుతున్న నీరు4,141.40 హెక్టార్లలో పంటలకు నష్టజిల్లాలోని ఆదోని, దేవనకొండ, కర్నూలు, కల్లూరు మండలాల్లో 25 గ్రామాల్లో 1,304 మంది రైతులకు సంబంధించి 3,122 హెక్టార్లలో పంటలకు నష్టం జరిగినట్లు వ్యవసాయాధికారులు ప్రాథమిక అంచనా వేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 4,141.40 హెక్టార్లలో పంటలకు నష్టం వాటిల్లింది. యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలిఅధిక వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తం కావాలని కలెక్టర్ డా.ఎ.సిరి ఆదేశించారు. ప్రతి మండలంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో కూడా కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని తెలిపారు. ఏమైనా సమస్యలు ఎదురైతే కంట్రోల్ రూం నంబరు 08518- 277305కు ఫోన్ చేయాలని కలెక్టర్ సూచించారు

# పారిశ్రామికవాడలోని ఓ కంపెనీలో పనిచేస్తున్న మహిళలు





చింతకొమ్మదిన్నె, (మనసులోమాట)సెప్టెంబర్28ఒక పరిశ్రమ ఏర్పాటైతే చదువుకున్న వారికి వేలల్లో ఉద్యోగాలొస్తాయి. పరిసర ప్రాంతాల్లో చిన్నాచితకా వ్యాపారాలు వృద్ధి చెంది అనేక మంది జీవితాలు బాగుపడతాయి. పన్నుల రాబడి అధికమై రాష్ట్రానికీ ఆదాయం సమకూరుతుంది. తద్వారా అభివృద్ధీ వేగవంతమవుతుంది. వైకాపా ప్రభుత్వం తన విధానాలతో ఇటువంటి బంగారు అవకాశాలన్నింటినీ పోగొట్టింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వ కృషితో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకొస్తున్నారు. ఈ అవకాశాలను చదువుకున్న మహిళలు అందిపుచ్చుకుని ఉపాధి పొందుతున్నారు. ఇందుకు కొప్పర్తి పారిశ్రామికవాడ ఓ నిదర్శనం. పారిశ్రామికవాడలో ఇప్పటికే దాదాపు 14 కంపెనీలు ఉత్పత్తి ప్రారంభించాయి. మరో 18 త్వరలో ఏర్పాటు కానున్నాయి ఇప్పటికే నెలకొల్పిన పరిశ్రమల్లో దాదాపు పది వేల మందికి పైగా ఉపాధి పొందుతున్నారు. కార్మికుల వేతనం నెలకు రూ. 10 వేల నుంచి రూ. 30 వేల వరకు ఉంటోంది. రెండు జిల్లాల వాసులతో పాటు అనేక ప్రాంతాల వారు ఉపాధి పొందుతున్న వారిలో ఉన్నారు. ఉద్యోగులు, కార్మికుల రాకపోకలకు ఆయా పరిశ్రమలు బస్సుల సదుపాయం కల్పించాయి. ముఖ్యంగా టెక్సానా, డిక్సన్ కంపెనీలు ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. డిక్సన్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ సీసీ కెమెరా పరికరాలు తయారు చేస్తుండగా.. దాదాపు ఆరు వేల మంది వరకు విధులు నిర్వహిస్తున్నారు. టెక్సానాలో 95 శాతం మంది మహిళలే ఉపాధి పొందుతున్నారు. ఇక్కడ దుస్తులు సిద్ధం చేసి ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నారుమహిళలకు ఎంతో ఆసరేష్మ, ఎగువపల్లె, పెండ్లిమర్రి మండడిగ్రీ పూర్తి చేసి ఇంటి వద్దనే ఉంటున్న నాకు పరిశ్రమల స్థాపనతో టెక్సానా కంపెనీలో కొలువు దొరికింది. ప్రతి నెలా లభించే జీతం నా కుటుంబానికి ఎంతో ఆసరాగా నిలుస్తోంది. ప్రభుత్వ ప్రోత్సాహంతో ఏర్పాటైన ఇలాంటి పరిశ్రమలు నిరుద్యోగ మహిళల పాలిట నిజంగా వంపని ప్రదేశంలో ఎంతో భద్ర సాయిజ్యోతి, రోడ్డు కృష్ణాపురం, సీకేదిన్నె మండలనేను ఇంజినీరింగ్ పూర్తి చేసి ఉద్యోగం లభించక కొన్నిరోజులు ఇంటి వద్ద ఖాళీగా ఉన్నాను. టెక్సానా కంపెనీ ఏర్పాటైన తర్వాత అందులో చేరి పనిచేస్తున్నాను. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు విధులు నిర్వహిస్తాను. ఇక్కడ పనిచేసేందుకు మహిళలకు ఎంతో భద్రత ఉంటుంది.

# ఆ ఆలయం.. ఓ తండ్రి కన్నీటి నిర్మాణం



ప్రొద్దుటూరు, (మనసులోమాట)సెప్టెంబర్28ఆడపిల్ల అంటే ఇప్పటికీ కొందరు భారంగా భావిస్తున్నారు. అమ్మ కడుపులోనే అనంత లోకాలకు పంపుతున్నారు. కళ్లు తెరిచి లోకాన్ని చూడకుండానే కడతేరుస్తున్నారు. ఇటువంటి వారికి తాను భిన్నమంటున్నారు ఆ తండ్రి. కుమార్తె లోకంగా ఆయన బతికారు. విధి అతన్ని వెక్కిరించింది. కుమార్తెను దూరం చేసింది. తమ నుంచి తరలిరాని లోకాలకు పంపింది. కుంగిన ఆ తండ్రి ఆమె పేరు పది కాలాలపాటు ఉండాలని పరితపించారు. ఆలయం నిర్మించి సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రొద్దుటూరు చెందిన 75 ఏళ్ల చాడా చెన్నకృష్ణారెడ్డి జీవితం నేటి సమాజానికి ఆదర్శనీయం. తండ్రీ కుమార్తెలు చెన్నకృష్ణారెడ్డి, చంద్రకళ మాది ప్రొద్దుటూరు పట్టణం బుడ్డాయిపల్లె. ఏపీఎస్ఆర్టీసీ బస్సు డ్రైవర్‌ని. భార్య లక్షుమమ్మ, నాకు ఒకే కుమార్తె చంద్రకళ. అల్లారు ముద్దుగా పెంచాను. డిగ్రీ వరకు చదివించి పెళ్లి చేశాను. హైదరాబాద్ సదాశివపేటలో ఓ ప్రైవేట్ పైపుల పరిశ్రమలో అల్లుడు మేనేజర్, కుమార్తె కంప్యూటర్ ఆపరేటర్‌గా ఉద్యోగాలు చేస్తూ జీవించేవారు. 2004 జూన్ 27న చంద్రకళ(27) మిద్దెపైన దుస్తులు ఆరేస్తూ ప్రమాదవశాత్తూ విద్యుదాఘాతంతో మృతి చెందింది. అప్పటికి ఆమెకు అయిదేళ్ల కుమార్తె ఉంది. ఈ ఘటన పూర్తిగా కలచి వేసింది. విధులు సక్రమంగా నిర్వహించలేకపోయాను. బస్సు నడుపుతూ ప్రయాణికులకు హాని చేస్తానేమో అనిపించి డ్రైవర్ ఉద్యోగానికి రాజీనామా చేశాను. కుమార్తె పేరుపై ప్రొద్దుటూరు మండలం గోపవరం పంచాయతీ యానాది కాలనీలో సీతా సమేత కోదండ రామాలయాన్ని నిర్మించాను. పుజారి కుటుంబం నివసించేందుకు ఇళ్లు కట్టించాను. పుష్కరకాలంగా దీప, దూప నైవేద్యాలు, పుజారి, సిబ్బందికి జీత భత్యాలు నేనే భరిస్తున్నాను. కుమార్తె జయంతి, వర్ధంతికి అన్నదానం చేయడమే కాకుండా.. ఏటా భక్తుల సహాయంతో శ్రీరామనవమి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నాం. మనవరాలిని చదివించి వివాహం చేశాను. ఆమెలోనే కుమార్తెను చూసుకుంటూ జీవిస్తున్నాను.

# మహోన్నత వ్యక్తిత్వం మూర్తీభవించిన వ్యక్తి గుర్రం జాషువా

విజయవాడ(మనసులోమాట) సెప్టెంబరు 28బీ విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బిజెపి ఆధ్వర్యంల గుర్రం జాషువా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్, సినీగేయరచయిత అనంత శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జాషువా జయంతిని నిర్వహించాలని పిలుపు నిచ్చినట్లు తెలిపారు. సమరసతా స్వరం.. జాతీయతా గళం... పేరుతో జాషువా జయంతి నిర్వహిస్తున్నామన్నారు సామాజిక పరంగా లోతైన విశ్లేషణ. జాషువా చేశారన్నారు. తెలుగు భాషలో జాతీయ కవులు లేరా అన్న ప్రశ్న వేసుకున్నప్పుడు జాతీయ స్థాయి కవిగా జాషువా రచనల ద్వారా తెలుస్తుందని పేర్కొన్నారు. గబ్బిలం పేరుతో రచనలు చేస్తే దేశ నలుమూలలను ప్రస్తావించారని, అంతకుమించి దేశభక్తి తో ఆయన రచనలు ఉన్నాయని తెలిపారు. సమాజంలో రుగ్మతల పై కేవలం 20 శాతం రచనలు ఉంటే 70 శాతం దేశభక్తి రచనలు ఉన్నాయి చత్రపతిశివాజీ , సుభాష్ చంద్రబోస్ స్వామి వివేకానంత, మహాత్మా గాంధీ లను ప్రస్తావిస్తు రచనలుచేయడమే కాదు చైనా యుద్ధం చేసినప్పుడు భారత సైనికులకు బాసటగా రచనలుచేసిన మహోన్నత వ్యక్తి తెలుగు భాషను రక్షించిన మహోన్నత వ్యక్తి ఆలోచనలు జాతీయ

### ఎపి బిజెపి అద్యక్షుడు పివిఎన్ మాధవ్

స్థాయిలో తీసుకుని వెళ్లేందుకు భారతీయ జనతా పార్టీ నడుం బిగించిందని వివరించారు. ప్రధాన మంత్రి దేశం కోసం త్యాగాలుచేసిన ఎందరినో వెలుగులోకి తీసుకుని వచ్చారు ఆవిధంగా తెలుగు భాషకు జీవం పోసిన వైతాళికులను వెలుగులోకి తీసుకుని రావడమే నాధ్యేయం అన్నారుజాషువా గొప్పదేశభక్తుడు అంతకుమించి జాతియావత్తు గుర్తుచుకునేలా రచనలు చేసిన మహోన్నత వ్యక్తిగా సినీ గేయరచయిత అనంత శ్రీరామ్ శ్లాఘించారు. అణగారిన వర్గాల బాధ అనుభవం ఆయన దగ్గరగా చూసిన వ్యక్తి అయితే దేశాన్ని ఆయన ఎన్నడు ద్వేషించలేదు. జాషువా గొప్ప వ్యక్తిత్వం కలవారు అనడానికి అనేక ఉదాహరణలు ఉన్నాయని అనంత శ్రీరామ్ ప్రస్తావించారు ఆయన ఎవరైనా వ్యాఖ్యలు చేస్తే వ్యంగ్యం గా తిప్పి కొట్టారు తప్ప ఆయన ఎవరినీ కించపరచలేదు ఆవిధంగా ఆయన వ్యక్తిత్వాన్ని కాపాడుకున్న మహోన్నత వ్యక్తి .జాషువా అన్నారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్. మాట్లాడుతూ జాషువా సాహిత్యాన్ని సమాజం హితం కోసం చేశారుజాషువా అవస్థలు పడ్డారు జాషువా కవితా సౌరభం వెలకట్టలేనిది.

జాషువా ఆశించినదాన్ని నేడు బిజెపి చేస్తోందనిపిస్తోందన్నారు. ఆదోని బిజెపి ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి... మాట్లాడుతూనిరాస నిస్పృహలు పోకుండా జాషువా చేసిన రచనలు నేటికీ ఆదర్శం అన్నారు. ప్రతి అంశం పై స్పందించారు జాషువా .సమాజాన్ని సరిచేసే ప్రయత్నం చేశారు జాషువా రచనలు తెలుగు జాతికి దక్కిన గౌరవం భావించాసభకు అధ్యక్షత వహించిన తెలుగు సంస్కృతాంధ్ర కార్పోరేషన్ చైర్మన్ ఆర్ డి విల్సన్ మాట్లాడుతూ..వేకానంద గొప్ప తనాన్ని కీర్తించిన జాషువా రచనలు అమోఘం అన్నారు. ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పనతల సురేష్ వందన సమర్పణ చేశారు. బిజెపి సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నాగోతు రమేష్ నాయుడు,మట్టా ప్రసాద్, ఈశ్వర వెంకటేశ్వరావు, గుమ్మాపు సాంబశివరావు , బొడ్డు నాగలక్ష్మి తదితరులు వేదికను అలంకరించారు. తొలుత ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాం, రాష్ట్ర మీడియా ఇంఛార్జి కిలారు దిలీప్, హెడ్క్వార్టర్ ఇంఛార్జి ఉప్పలపాటి శ్రీనివాసరాజు, బిజెపి అధికార ప్రతిని బాజీ, మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యబాషా చైతన్య శర్మ, కొల్లి నాగేశ్వరావు తదితరులు గుర్రం జాషువా చిత్రపటాన్ని ఊరేగించారు

మరణించిన వ్యక్తుల

## బ్యాంకు ఖాతాల సత్వర సెటిల్మెంట్

### బ్యాంకులకు కొత్త మార్గదర్శకాలు జారీ చేసిన ఆర్బీఐ




(మనసులోమాట) సెప్టెంబరు 28:మరణించిన ఖాతాదారుల బ్యాంక్ ఖాతాలు, లాకర్లు, వాటిలోని వ్తువులను వారి నామినీలకు అప్పగించే సెటిల్మెంట్ ప్రక్రియను భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) సులభతరం చేసింది. దీనికి సంబంధించి కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. వచ్చే ఏడాది మార్చి 31లోగా వీలైనంత త్వరగా ఈ మార్గదర్శకాలు అమలు చేయాలని కోరింది. చనిపోయిన వ్యక్తి బ్యాంక్ ఖాతాలోని మొత్తాన్ని నామినీకి, జాయింట్ ఖాతా అయితే సర్వైవర్కు చెల్లించాలి. ఒకవేళ ఖాతాదారు ఎవరినీ నామినీగా పేర్కొనక పోయినా, డిపాజిట్ మొత్తం నిర్ణీత మొత్తానికి లోబడి ఉంటే, బ్యాంకులు ఆ మొత్తాన్ని సులభతర పద్ధతిలో సెటిల్ చేయాలి. సహకార బ్యాంకులైతే రూ.5 లక్షల లోపు, ఇతర బ్యాంకులైతే రూ.15 లక్షలను గరిష్ఠ పరి మితిగా పెట్టుకోవాలి. బ్యాంకుల బోర్డులు అనుమతిస్తే ఇంతకు మించిన మొత్తాన్ని కూడా అనుమతించవచ్చు. అయితే ఇందుకు వారసత్వం సర్టిఫికెట్లు లేదా చట్టబద్ద వారసుడనే సర్టిఫికెట్లు తీసుకోవాలి. చనిపోయిన ఖాతాదారుల నామినీలు, వారసుల నుంచి క్లెయిమ్ అందిన 15 రోజుల్లోగా సెటిల్మెంట్ పూర్తి చేయాలి.

# 175కోట్లతో 27కిలోమీటర్ల రోడ్లు నిర్మాణం

**అడవివరం జంక్షన్లో రహదారి నిర్మాణానికి శంఖుస్థాపన**
**భోగాపురం ఎయిర్ పోర్ట్ కు అనుసంధానం కోసమే రోడ్లనిర్మాణం**
**వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్**



విశాఖపట్నం(మనసులోమాట)సెప్టెంబర్28: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నరలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ పేర్కొన్నారు. ఈమేరకు వీఎంఆర్డీఏ ఆద్వర్యంలో సుమారు 175 కోట్ల రూపాయల ఖర్చుతో 26.72 కి మీ పొడుగున 7 ప్రధాన బృహత్తర ప్రణాళిక రహదారులను నిర్మించేందుకు సంబంధించి ఆదివారం అడవివరం జంక్షన్ వద్ద శంకుస్థాపన గావించారు. ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచనలు మేరకు విశాఖపట్నాన్ని అభివృద్ధి పథంలో నడిపించడములో వీఎంఆర్డీఏ ప్రధాన భూమిక పోషిస్తోందనీ, దానిలో భాగంగానే ఏడు బృహత్తర ప్రణాళిక రహదారులను అభివృద్ధి చేయడం, మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా పని చేస్తున్నామని ప్రణవ్ పేర్కొన్నారు. వీఎంఆర్డీఏ ప్రారంభించబోయే రహదారులన్నీ భోగాపురం ఎయిర్ పోర్ట్ కి అనుసంధానంగా ఉండే ముఖ్యమైన రహదారులేనని తెలిపారు. జాతీయ రహదారి పై ప్రయాణ ఒత్తిడి తగ్గించి త్వరగా విమానాశ్రయానికి చేరుకోవడంలో ఈ రహదారులన్నీ దోహదపడతాయన్నారు. ఇందులో ప్రధానంగా 6.32 కిలోమీటర్ల చిప్పాడ - పోలిపల్లి రహదారి అభివృద్ధి పనులుతో పాటు, 4కిలోమీటర్ల నేరేళ్లవలస - తాళ్లవలస రహదారికి శంకుస్థాపన చేశామన్నారు. 3.10కిలోమీటర్ల బోయపాలెం - కాపులుప్పాడ రహదారి నిర్మాణం చేపడుతున్నామన్నారు. అలాగే 2.20 కిలోమీటర్ల గంభీరం రహదారి ఆధునీకరణ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. 1.40 కి.మీ. గంభీరం - పరదేశిపాలెం రహదారిని అభివృద్ధి దిశగా మరో అడుగు వేసినట్లు ప్రణవ్ గోపాల్ పేర్కొన్నారు. 8కిలోమీటర్ల అడివివరం - గండిగుండం రహదారి విస్తరణ పనులు ప్రారంభమయ్యాయన్నారు. 1.70కిలోమీటర్ల పొడవుగల శివశక్తి నగర్ రహదారికి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఛైర్మన్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీమంత్రి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, 98వ వార్డ్ కార్పొరేటర్ పీవీ నరసింహం, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్ పర్యవేక్షక ఇంజనీర్ మధుసూదన రావు, ఉప కార్యనిర్వహక ఇంజినీర్లు విశ్వనాథ్, రవిశంకర్, సహాయక ఇంజనీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు










మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

తెలంగాణ

| హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ |
|---|---|---|---|---|
| నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం |

సోమవారం 29 సెప్టెంబర్ 20 25


# నల్లమల పులిబిడ్డకు ఆల్మట్టిని ఆపే దమ్ము లేదా..?

## అచ్చంపేట జనగర్జనలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు..



నాగర్ కర్నూల్ (మనసులోమాట)సెప్టెంబర్28: కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి జలాశయ ఎత్తును ఐదు మీటర్ల మేర పెంచేందుకు 70 వేల కోట్ల రూపాయల భారీ వ్యయ ప్రణాళికను సిద్ధం చేసిందని, అదే గనక అమలైతే రెండు తెలుగు రాష్ట్రాలకు జీవనదిగా ఉన్న కృష్ణమ్మ తడి ఆరిపోతుందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మరి నల్లమల్ల పులిబిడ్డగా చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డికి ఆల్మట్టిని ఆపే దమ్ము లేదా అని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో అచ్చంపేటలో ఏర్పాటు చేసిన జనగర్జనకు ఆయన హాజ-రయ్యారుకర్ణాటకలోనూ కాంగ్రెస్ ప్రభుత్వమే ఉందని, అలాంటి పరిస్థితిలో రాహుల్ గాంధీతో చర్చించి ఆల్మట్టి ఎత్తు పెంపును అడ్డుకునే ధైర్యం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉందా లేదా అని సూటిగా ప్రశ్నించారు.నల్లమల పులిబిడ్డగా పేరు చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి పిల్లి లాగా మౌనంగా ఉండటమేంటని ఎద్దేవా చేశారు. కృష్ణా పరివాహక ప్రాంతంలో జూరాల, శ్రీశైలం, కల్వకుర్తి ఎత్తిపోతల, పాలమూరు-రంగారెడ్డి, భీమా, నెట్టెంపాడు, కోయిల్ సాగర్ వంటి ప్రాజెక్టులు ప్రశ్నార్థకమవుతాయన్నారు. ఆల్మట్టిని ఆపే ధైర్యం సత్తా లేకపోతే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నేతలు దండులాగా కదిలి ఆల్మట్టిని ఆపేస్తామన్నారు. ప్రజలకు అలవికాని హామీలు ఇస్తూ ఓట్లు దోచుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మాట తప్పిందని ఆయన మండిపడ్డారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు

హైదరాబాద్,(మనసులోమాట)సెప్టెంబర్28: శంషాబాద్ విమానాశ్రయ ప్రాంతంలో బాంబు అమర్చినట్లు కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ఇమెయిల్ పంపడంతో ఆర్జీఐ విమానాశ్రయంలోని భద్రతా సిబ్బంది ఉలిక్కిపడ్డారు. ఉదయం 6.06 గంటలకు విమానాశ్రయానికి సమాచారం అందింది, ఆ సందేశం భద్రతా సంస్థలకు త్వరగా చేరింది, వారు వెంటనే విమానాశ్రయంలో చుట్టుపక్కల విధ్వంసక నిరోధక తనిఖీలను ప్రారంభించారు. సీఐఎస్ఎఫ్ స్థానిక పోలీసుల బృందాలు సోదాలు నిర్వహించి, అది ఒక నకిలీ ఇమెయిల్ అని నిర్ధారించాయి.

ప్రోటోకాల్ ప్రకారం... బాంబు బెదిరింపు అంచనా కమిటీని ఏర్పాటు చేసి ఎస్ఓపీ ప్రకారం అన్ని విధానాలను అనుసరించారు. బెదిరింపు ఒక బూటకమని విమానాశ్రయ అధికారులు తెలిపారు. ఫిర్యాదు ఆధారంగా, ఆర్జీఐ విమానాశ్రయ పోలీసులు కేసు నమోదు చేసి




దర్యాప్తు ప్రారంభించారు. విమానాశ్రయ కార్యకలాపాలు సాధారణంగా నడుస్తున్నాయని అధికారులు పేర్కొన్నారు.

# జూబ్లీహిల్స్ షేక్ పేటలో పర్యటించిన కేటీఆర్

హైదరాబాద్,(మనసులోమాట)సెప్టెంబర్28: జూబ్లీహిల్స్, షేక్ పేటలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటించారు. ఇంటింటికి వెళ్లి 'కాంగ్రెస్ బకాయి కార్డు' పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి వర్గానికి ఎంత బాకీ ఉందో కార్డు ముద్రించి పంపిణీ చేసిన కేటీఆర్ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ మోసాన్ని బాకీ కార్డులతో ఎండగడతామని చెప్పారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ బుద్ధి చెప్పే అవకాశం ఉపఎన్నిక, స్థానిక ఎన్నికల రూపంలో వచ్చిందని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ గుణపాఠం తప్పదని ఆయన చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారం చేసేది టూరిస్టు మంత్రులని, ఎన్నికలు అయిపోగానే మంత్రులు, సామంతులు అందరూ గాయబ్ అవుతారని కేటీఆర్ వ్యాఖ్యానించారు.



# పటేల్ మున్నూరు కాపుల సమైఖ్యతకు పెన్ కృషి




నస్పూర్ (మనసులోమాట)సెప్టెంబర్28:రాష్ట్రంలో పటేల్ ఎంటర్ప్రెన్యూర్స్ నెట్వర్క్(పెన్) మున్నూరు కాపుల సమైఖ్యతకు కృషి చేస్తుందని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోరిగం రాజారాం పేర్కొన్నారు. ఆదివారం నస్పూర్ కాలనీలోని ప్రెస్ క్లబ్ లో పెన్ కో ఆర్డినేటర్ లేదాల భరత్ కుమార్ ఆధ్వర్యంలో పటేల్ మున్నూరు కాపుల పరిచయం, పెన్ పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. తెలంగాణ వ్యాప్తంగా పటేల్ ఎంటర్ప్రెన్యూర్స్ నెట్వర్క్(పెన్) సంస్థను డాక్టర్ పీఎల్ఎన్ సలాడీ పటేల్, వెంకటేశ్వర్రావు, బేతి శ్రీధర్, ఆకుల శ్రీనివాస్, సదానందం టీం స్థాపించారని, ఇందులో 25 లక్షల మంది సభ్యులుగా ఉన్నారని చెప్పారు. దేశ వ్యాప్తంగా ఉన్న పటేల్ మున్నూరు కాపులను ఒక వేదిక పైకి తీసుకచ్చి సామాజిక అభివృద్ధికి, మున్నూరు కాపులను అన్ని రంగాల్లో రానించే విధంగా పెన్ కృషి చేస్తుందన్నారుఒకరికొకరు సహాయం చేసుకుంటూ చేయూతనందించుకోవాలని కోరారు. ప్రపంచ వ్యాప్తంగా పెన్ విస్తరించి ఉందన్నారు. డిసెంబర్ లో హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి సెమీనార్ (వర్క్ షాప్) నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వర్క్ షాప్ లో అన్ని రంగాల పారిశ్రామిక వెత్తలు, మేదావులు, విద్యావంతులు హాజ-రవుతారని చెప్పారు. పటేల్ మున్నూరు కాపులు సామాజికంగా, విద్యా, వైద్యం, పారిశ్రామిక రంగం, రాజకీయంగా అభివృద్ధి చెందడానికి ఈ వర్కషాప్ దిశా దశ నిర్దేశిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెన్ వాలంటరీ సభ్యులు సాధినేని రమేష్ పటేల్, కాశెట్టి సుధాకర్ పటేల్, ఐండ్ల అభినవ్ పటేల్, శేఖర్ పటేల్, సాతిని అన్వేష్ పటేల్, పెంచాల వేణు పటేల్, భాస్కర్ల రాజేశం పటేల్, సత్యం పటేల్, గుమ్మడి తిరుపతి పటేల్, బోరిగం వెంకటేశ్ పటేల్, నెమిలికొండ కుమార్ పటేల్, మెక్కొండ రవీందర్, శ్రీపతి సదయ్య పాల్గొన్నారు.

### ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్
## అథారిటీ భవనానికి సీఎం శంకుస్థాపన





హైదరాబాద్, (మనసులోమాట)సెప్టెంబర్28: ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీకి ముఖ్యమంత్రి రేవంత్ ఆదివారం శంకుస్థాపన చేశారు. రంగారెడ్డి జిల్లా కందకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలో 2.11 ఎకరాల్లో నిర్వహించే ఎఫ్సీడీఏ భవనానికి రేవంత్ పునాది రాయి వేశారు. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ కలుపుతూ వంద మీటర్ల వెడల్పుతో రావిర్యాల నుంచి అమనగల్ వరకు నిర్మించనున్న గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్-1 నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు. దాదాపు 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మాణానకి ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ప్రపంచ బ్యాంకు, జపాన్ సంస్థల భాగస్వామ్యంతో 7 మండలాలు, 56 రెవెన్యూ గ్రామాల పరిధిలో ఫ్యూచర్ సిటీ విస్తరించనున్నట్లు సమాచారం. నెట్-జీరో స్మార్ట్ సిటీగా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. శ్రీశైలం, నాగార్జునసాగర్ హైవేలను కలుపుతూ కొత్త ఈస్ట్-వెస్ట్ ట్రంక్ రోడ్డు నిర్మాణం జరుగనుంది.

### ఘనంగా కొండా లక్ష్మణ్
## బాపూజీ జయంతి వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం, (మనసులోమాట)సెప్టెంబర్28ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణా ఉద్యమ కారులని, స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని, అయనను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆచార్య శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమర యోధుడుగా, తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ముఖ్య పాత్ర పోషించారన్నారు. వారి సేవలను స్మరించుకుంటూ జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. 1969వ సంవత్సరంలో తొలి దశ పోరాటంలోనే కీలక పాత్ర పోషించి, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి అండగా దీక్షను చేయడమే కాకుండా తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసి ఉద్యమానికి అండగా నిలిచిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేసుకున్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాడిన యోధుడు, తనకంటూ ఏమి లేకుండా బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి తన ఆస్తులు దానం చేసిన త్యాగశీలి అన్నారు. ఆయన తుది శ్వాస వరకు తెలంగాణ రాష్ట్ర సాధనకు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల సేవలను గుర్తించి అనేక కార్యక్రమాలను అధికారికంగా జరపడం చాలా సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు

భద్రాద్రి కొత్తగూడెం, (మనసులోమాట)సెప్టెంబర్28:దసరా ఉత్సవాల్లో భాగంగా బతుకమ్మ వేడుకలు జిల్లా వ్యాప్తంగా వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఏడవ రోజు వేపకాయల బతుకమ్మను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖ, మున్సిపాలిటీలు , టీజీవోస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు మహిళలు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొని మహిళా అధికారులు, ఉద్యోగులతో కలిసి బతుకమ్మలకు పూజ నిర్వహించారఅనంతరం మాట్లాడుతూ ఆయన బతుకమ్మ పండుగ అనేది తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని, వివిధ రకాల పూలతో సాంప్రదాయబద్ధంగా, సందేశాత్మకంగా బతుకమ్మలను తయారుచేసిన మహిళా ఉద్యోగులు అభినందనీయులని ప్రశంసించారు. అలాగే ఇటీవల కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ప్రకటించిన 'జల్ సంచయ్ జన భాగీదారీ' కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 25 లక్షల రూపాయల నగదు బహుమానం అందుకోవడంపై కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ విజయానికి కారణమైన మహిళా సంఘాలు, సమాఖ్యలు, అన్ని శాఖల అధికారులను ఆయన ప్రత్యేకంగా అభినందించామహిళా సమాఖ్యల ప్రోత్సాహంతో పెద్దఎత్తున చేపట్టిన ఇంకుడు గుంటల నిర్మాణం వంటి



చర్యల వల్లే ఈ గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, వచ్చిన నగదు పురస్కారాన్ని ప్రతి శాఖ వారీగా వారి అవసరాలకు అనుగుణంగా, అభివృద్ధికి వినియోగించనున్నట్లు వెల్లడించారు. సమిష్టి కృషి ద్వారా సాధించిన ఈ విజయం జిల్లాకు గర్వకారణమని, భవిష్యత్తులో కూడా ఇలాగే అన్ని శాఖలు కలిసికట్టుగా పనిచేస్తే మరిన్ని జాతీయ స్థాయి పురస్కారాలు సాధించగలమని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద గీతాలు, మహిళల సాంప్రదాయ నృత్యాలు అందరినీ ఆకట్టుకోగా, బతుకమ్మ పాటలతో కలెక్టర్ కార్యాలయం మార్మోగింది.

# భగత్ సింగ్ జయంతి వేడుకలు



కొత్తపల్లి (మనసులోమాట)సెప్టెంబర్28దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రతి నెల చివరి ఆదివారం నిర్వహించే మన్ కి బాత్ 126వ ఎపిసోడ్ పశ్చిమ జోన్ 17వ డివిజన్ 362వ బూత్ కేంద్రంలో కార్యక్రమాన్ని బిజెపి పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్ రెడ్డి, నాయకులు నరహరి లక్ష్మారెడ్డి, ఖచ్చు మధు, బొంగోని పరశురాములు, భూత్ అధ్యక్షులు శీతల రమేష్ చంద్ర, బండ రాకేష్, చంద్రగిరి వేణు, ఈరెడ్డి తిరుమల్ రెడ్డి, ఆబిడి మాధవరెడ్డి వీక్షించారు. తదుపరి 362 బూత్ కేంద్రంలో సర్దార్ భగత్ సింగ్ 128వ జయంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల పాల్గొంటూ లాలా లజపతిరాయ్ మృతికి కారకుడైన బ్రిటిష్ అధికారి సాండర్స్ ను చంపిన కేసులో భగత్ సింగ్ కు బ్రిటిష్ ప్రభుత్వం ఉరి శిక్ష విధించింది,

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి

కొత్తపల్లి ( (మనసులోమాట)సెప్టెంబర్28:కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో ఆదివారం రోజున సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుల, మండల కార్యదర్శుల సంయుక్త సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యులు నాగెల్లి లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సర్పంచ్ ఎంపీటీసీ స్థానాల పదవీకాలం ముగిసి దాదాపుగా 20 నెలలు అవుతుందని, 73, 74వ రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని చట్టం ఆమోదించినప్పటికీ ఎన్నికలు నిర్వహించకపోవడం మూలంగా గ్రామాలు అభివృద్ధికి నోచుకోక అభివృద్ధి కుంటుపడిందని, కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన వేల కోట్ల రూపాయల నిధులు నిలిచిపోయాయని అన్నారు. స్థానిక సంస్థలకు సంబంధించిన %జూ%పూర్వపరాలను, విధి,విధానాలను, పరిపాలనను,అభివృద్ధిని తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక కమిటీ బృందాన్ని కేరళ రాష్ట్రానికి పంపించి అధ్యయనం చేయించాలని సూచించారు. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా 28 అంశాలు పంచాయతీరాజ్ కు అప్పగించాలని, 18 అంశాలు మున్సిపాలిటీలకు అప్పగించాలన్నారు.స్థానిక సంస్థలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చిన తరుణంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, బీసీలకు 42% రిజర్వేషన్ కేటాయించడం సంతోషకరమైనదే, అలాగే ఎస్సీ ఎస్టీలకు కూడా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కేటాయించి వారికి అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు.ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, అందె స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్, గూడెం లక్ష్మి,బత్తుల బాబు,కసిరెడ్డి సురేందర్ రెడ్డి,నాగెల్లి లక్ష్మారెడ్డి, బోయిని తిరుపతి, పిట్టల సమ్మయ్య, వివిధ మండలాల కార్యదర్శులు బండ రాజిరెడ్డి, చొక్కల్ల శ్రీశైలం, లంకాదసరి కల్యాణ్, ఉమ్మెంతల రవీందర్ రెడ్డి తదితరులు

# అరబిందో ఫార్మాలో పీసీబీ అధికారులు

**ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి హెచ్చరికకు స్పందించిన అధికారులు**
**-కంపెనీ నుంచి బయటికి**
**ఉన్న పైప్‌లైన్‌లను మూసివేయించిన వై**

-జడ్చర్ల,(మనసులోమాట)సెప్టెంబర్28: మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండల పరిధిలోని పోలే పల్లిలోని అరబిందో ఫార్మాను పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు శనివారం తని ఖీ చేశారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరు ధ్‌రెడ్డి అరబిందో కంపెనీని పొల్యూష న్ బోర్డు అధికారులు తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని, లేదంటే ఆదివారం ఉదయం 11 గంటలకు కంపెనీని తగలబెడతానని వీడియోను విడుదల చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా ఈ అంశం చర్చినీయాంశం గా మారిస్పందించిన అధికారులు శనివారం ఉదయం అరబిందో ఫార్మాలో తనిఖీలు చేపట్టారు. కంపెనీ నుంచి బయటి ప్రాంతాలకు ఉన్న పైప్‌లైన్‌లను మూసివేయాలని కంపెనీ నిర్వాహకులకు ఆదేశించా రు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. అరబిందో ఫార్మా నుంచి పైప్ లైన్‌ల ద్వారా పంట పొలాలకు, చెరువులకు విడుదల చేస్తున్నారని ఆరోపణలున్న నీటి శాంపిల్స్ సేకరించామని చెప్పారు. ల్యాబ్‌లలో పరిశీలించి, వచ్చిన నివేదిక ఆధారం గా ఉన్నత అధికారులతో చర్చించి చర్యలు తీసుకు టుంటామని స్పష్టం చేశారు. తనిఖీలు నిర్వహించిన పీసీబీ అధికారుల్లో జాయింట్ చీఫ్ ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్, పీసీబీ ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్, పీసీబీ ఏఇ, జీఎం ఇండస్ట్రీస్ ఉన్నాంతగులబెట్టాలనే నిర్ణయం తాత్కాలికంగా వాయిదా: ఎమ్మెల్యే అనిరుధ్ రెడఅరబిందో ఫార్మా కంపెనీలో కలుషిత జలాల విషయంగా తనిఖీలు చేసిన కాలు ష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారు లు ఇచ్చే నివేదిక కోసం ఎదురు చూస్తానని, వారి నివేదిక చూసిన తర్వాత అరబిందో వ్యవహారంపై ఏం చేయాలో నిర్ణయిస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు. అధికారుల తనిఖీల నేపథ్యంలో శుక్రవారం అరబిందోను తగుల బెట్టాలని తాను తీసుకున్న నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నానని చెప్పారుగతంలో కూడా ఇలాంటి తనిఖీ లు జరిగాయని వాటివల్ల ఒరిగిందేమీ లేద ని, ఇప్పుడు కూడా అధికారులు ఇచ్చే నివేదికలో వాస్తవాలు లేకపోతే తాను అన్నంత పని చేస్తానని ప్రకటనలో హెచ్చరించారు. అరబిందో నుంచి కలుషిత జలాలను ముద్దిరెడ్డిపల్లి చెరువులోకి మల్లిస్తున్న మాట వాస్తవమని, దీని వల్ల రైతులు నష్టపోతున్నది కూడా నిజమేనని, అయితే ఈ వాస్తవా లు పీసీబీ అధికారుల నివేదికలో కన బడకపోతే తాను అన్నంత పని చేస్తానని మరోసారి హెచ్చరించారు. పీసీబీ అధికారులు ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గకుం డా నిజాయితీగా తమ నివేదికను ఇవ్వాలని అనిరుధ్‌రెడ్డి



## మర్పల్లి మండలంలో భారీగా ఆశావాహులు




మర్పల్లి (మనసులోమాట)సెప్టెంబర్28: స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల ఉత్కంఠకు తెరపడింది. జెడ్పీటీసీతో పాటు మండలంలోని గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, వార్డు మెంబర్ల రిజర్వేషన్లు ఎట్ట కేలకు ఫైనల్ అయ్యాయి. రిజర్వేషన్లను బహిర్గత చేయగానే గ్రామాల్లో ఎన్నికల ఆశావహులు ఊపిరి పీల్చుకుంటున్నారు. కోరుకున్నచోట కోరుకున్న విధంగా రిజర్వేషన్లు వచ్చినవారు సంబరపడుతుండగా తమకు అనుకూలంగా రిజర్వేషన్లు రానిచోట కొంతమంది నాయకులు నిరాశ చెందడం జరుగుతుంది.పోటీలో ఉండే అభ్యర్థులంతా ఒక్కసారిగా తెరపైకి వచ్చేశారు. గ్రామాలలో తిరుగుతూ పోటీలో ఉంటామని సంకేతాన్ని ప్రజలకు ఇస్తున్నారు. జెడ్ పిటిసి బీసీ మహిళకు కేటాయించడంతో ఇప్పటి నుంచే ఆశావాహులు టికెట్ రేసులో ఉన్నారు. అలాగే ఎంపిపి కి కూడా బీసీ జనరల్ రిజర్వేషన్ వచ్చింది. ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీనే నమ్ముకొని ఉన్నవారు తమకే టికెట్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న వికారాబాద్ నియోజకవర్గంలో మర్పల్లి ఎంతో కీలకమైంది. ప్రస్తుత స్పీకర్ గతంలో ఎంపీపీగా ఇక్కడి నుంచే ప్రాతినిథ్యం వహించారు. టికెట్ రేసులో ఉన్నవారు పార్టీ పెద్దలతో ఇప్పటికే మంతనాలు మొదలుపెట్టారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఈ సారి జెడ్పీటీసీ, ఎంపీపీ రెండు కూడా బీసీ రావడంతో బీసీ నేతల్లో ఎవరికి ఈ స్థానిలు వరిస్తానేది వేచి చూడాల్సి ఉంది

## నిమిషాంబ అమ్మవారిని దర్శించుకున్న మల్లారెడ్డి



మేడిపల్లి (విజయక్రాంతి): మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బోడుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని నిమిషాంబ దేవాలయంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోడుప్పల్ బిఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి ఏర్పాటుచేసిన అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించి భక్తులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, బిఆర్ఎస్ పార్టీ ఎలాంటి ఎన్నికలు వచ్చినా ఖచ్చితంగా గెలవాలని, అమ్మవారిని వేడుకున్నట్లు మల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పిర్జాదిగూడ, బోడుప్పల్, మాజీ మేయర్లు జక్క వెంకట్ రెడ్డి, సామల బుచ్చిరెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్, మాజీ కార్పొరేటర్ ఎన్ మధుసూదన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దసరా పండగా...మజాకా

**ప్రయాణీకులతో కిటకిటలాడుతున్న బస్ స్టాండ్లు**
**రైళ్లలో వేలాడుతూ ప్రయాణం చేస్తున్న ప్రయాణీకులు**
**జనంతో కిటకిటలాడుతుతన్న రోడ్లు**

విశాఖపట్నం(మనసులోమాట)సెప్టెంబర్28: దసరా పండగ సెలవుల్లో స్వస్థలాలకు వెళ్లే ప్రయాణికులతో రైల్వే స్టేషన్లు, ఆర్టీసీ బస్టాండ్‌లు ప్రయాణీకులతో నిండిపోయాయి. అడుగు పెడదామంటే ఖాళీలేని పరిస్థితి కనబడుతోంది. బస్సులు, రైల్లేకాదు రోడ్ల మీద తిరిగే ఆటోలు కూడా ఖాళీ ఉండడంలేదు. ఎక్కడ చూసినా రద్దీ నెలకొంది. విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ వంటి పెద్దపెద్ద స్టేషన్లే కాదు



జిల్లా కేంద్రాల్లో ఉన్న బస్సుస్టేషన్లు రైల్వే స్టేషన్లు ప్రయాణీకులతో కిక్కిరిసిపోతున్నాయి. సొంతఊళ్లకు వెల్దామనుకునే వారు లగేజీలతో నానా ఇబ్బందులు పడుతున్నారు. చంటి పిల్లలు ఉన్నవారి సంగతి మరి చెప్పనవసరంలేదు. ఓపక్క వర్షాలు, మరోపక్క ఊరువెల్లాలన్న యాతన ప్రయాణీకుల్ని ఉక్కిబిక్కిరి చేస్తున్నాయి. ఎలాగైనా ఊరెల్లి రావాలనే తపనతో ఒకరిమీద ఒకరు కూర్చొని వెళ్లే పరిస్థితి కనబడుతోంది. ట్రైన్లలో అయితే పరిస్థితి మరీ గోరంగా ఉంది. ఆర్టీసీ అదనపు బస్సులు నడుపుతున్న అవి ప్రయాణీకులకు తగ్గఉండడంలేదు. రాబోయే రెండు రోజుల్లో ప్రయాణికుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆర్టీసీ అధికారులు అంచనా వేస్తున్నారు. రైలు ప్రయాణికులు బోగీల్లో అతికష్టం మీద నిలబడి, ఫుట్‌బోర్డులకు వేలాడుతూ రాకపోకలు సాగిస్తున్నారు. గమ్యస్థానాలకు చేరేందుకు మహిళలు, చిన్నపిల్లలతో వచ్చేవారు, వృద్ధుల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయి. పండగ వేళల్లో రైల్వే స్టేషన్‌లో రద్దీ పెరిగినప్పటికీ తొక్కిసలాటలు, ఇతర ప్రమాదాలను నివారించేందుకు అధికారులు అప్రమత్తమవుతున్నారు. ఇదిలా ఉంటే భవానీ మాలాధారణ చేసే భక్తులు సైతం విజయవాడ వెల్లందుకు పయనమవుతున్నారు. దీంతో మరింత రద్దీ ఎక్కువవుతోంది. ఇంకొన్ని రోజుల్లో దసరాశెలవులు ముగియనుండడంతో ప్రయాణరాకపోకలు ఎక్కువుగా ఉండడంతో రవాణాకష్టంగా మారుతోంది.



## ఉప్పొంగుతున్న వాగులు.. నీటిలో పొలాలు



పెద్దపల్లి : పండగల వేళ జిల్లావాసులను ముసురు ఇబ్బందులు పెడుతోంది. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు వెళ్లటం లేదు. జిల్లాలో మానేరు, హుస్సేన్‌మియా వాగులు ఉప్పొంగుతున్నాయి. గోదావరి నిండుగా ప్రవహిస్తోంది. జిల్లాలో శనివారం 2.3 మి.మీల సాధారణ వర్షపాతం ఉండగా.. 37.3 మి.మీలు నమోదైంది. ఓదెల మండలంలో రైతాంగానికి నష్టం వాటిల్లింది. పత్తి పంటల్లో నీరు నిలిచింది. వరి పైరులు నేలకొరిగాయి. చివరి దశలో పంటలు దెబ్బతిని నష్టం జరిగే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఓదెల, ఉప్పరపల్లె రైల్వే అండర్ బ్రిడ్జిల్లో భారీగా నీరు నిలిచి రాకపోకలు నిలిచిపోయాయి. ఓదెల, కొలనూరు గ్రామాల మధ్య ప్రధాన దారిలో.. కొలనూరు-కొత్తపల్లి దారిలో కాజ్‌వేలపై వరదనీటి ప్రవాహంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కాల్వశ్రీరాంపూర్ మండలంలోని చెరువులు, కుంటలు మత్తళ్లు దూకుతున్నాయి. వరుసగా కురుస్తున్న వర్షాలకు పత్తి, మొక్కజొన్న తదితర పంటలు జాలువారుతాయని రైతులు వాపోతున్నారు.ముల్కలపల్లి వద్ద బొక్కల వాగు ఉధృతిమాన్‌పూర్, రామగిరి మండలాల్లో రెండు రోజులు కురుస్తున్న వర్షాలతో వాగులు, వంకలు, ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. గుండారం జలాశయంలోకి గౌరీగుండం వరద నీరు వచ్చి చేరుతుండటంతో అలుగుపారుతోంది. బొక్కలవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ముల్కలపల్లి వద్ద బొక్కుల వాగు వరదతో రాకపోకలకు అంతరాయం కలిగింది. కమాన్‌పూర్ చెరువులోకి వరద నీరు చేరడంతో సిద్దిపల్లి-పెంచికల్‌పేట దారిలో రాకపోకలు నిలిచిపోయాయి. కొన్నిచోట్ల పత్తి, వరి పంటలు నీట మునిగాయి.

**స్వర్ణగిరిలో 1000 మంది**

## భక్తులతో మణిదీప పారాయణం



భువనగిరి(మనసులోమాట)సెప్టెంబర్28 : స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఆదివారం అమ్మవారికి నవకలశ అభిషేకం, సహస్రనామార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్ బాలానగర్‌కు చెందిన శ్రీ వాసవీ మహిళా సమాఖ్యకు చెందిన వెయ్యి మంది భక్తులు ఏకరూప దుస్తులతో మణిదీప వర్ణన పారాయణం చేశారు.

# ట్రాఫిక్ చక్రబంధం.. పగలంతా నరకం

హైదరాబాద్,(మనసులోమాట)సెప్టెంబర్28: నగరం ట్రాఫిక్ చక్రబంధంలో చిక్కుకుపోయింది. భారీ వర్షాలతో మూసీ పరివాహక ప్రాంతాల్లో ముంపు.. వంతెనల మీద నుంచి ప్రవహిస్తున్న వరద.. దీనికితోడు దసరా సెలవులతో లక్షలాది మంది సొంతూళ్ల ప్రయాణాలు.. వెరసి శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వాహనదారులు చుక్కలు చూశారు. మలక్‌పేట, చాదర్‌ఘాట్, లక్డీకాపూల్, నాంపల్లి, కోఠి, ఉప్పల్, నాగోల్, హయత్‌నగర్, ఎల్బీనగర్ ప్రాంతాల్లో రహదారుల మీద వాహనాలు కిలోమీటర్ల మేర బారులు తీరాయి. మూసీ వరదతో హడల్.. మూసీకి భారీ వరద రావడంతో నదీ పరివాహక ప్రాంతాల్లోని కొన్ని వంతెనల మీద నుంచి రాకపోకలు నిలిపేశారు. పరోక్షంగా ఈ ప్రభావం అనేక ప్రాంతాల్లో కనిపించింది. చాదర్‌ఘాట్ లోలెవల్, మూసారాంబాగ్ వంతెనల మీదుగా వరద ప్రవహించింది. దీంతో చాదర్‌ఘట్ వంతెన నుంచి మాత్రమే వెళ్లాల్సి రావడంతో రద్దీ అనూహ్యంగా పెరిగింది. మలక్‌పేట, మొజంజాహి మార్కెట్, నాంపల్లి, అబిడ్స్, లక్డీకాపూల్ ప్రాంతాల్లో రద్దీ ఏర్పడింది. అత్తాపూర్, టోలిచౌకి, మెహిదీపట్నం, మాసబ్‌ట్యాంక్ తదితర ప్రాంతాల్లోనూ అదే పరిస్థితి. మలక్‌పేట నుంచి మొజాంజాహి మార్కెట్ వరకు గంటన్నరకుపైనే



పట్టింది. నాగోల్- సికింద్రాబాద్ మార్గంలో పరిస్థితి దారుణంగా మారింది. ఉప్పల్ జంక్షన్‌లో వాహనాలు బారులుతీరాయి. వరద ఎంజీబీఎస్‌ను చుట్టుముట్టడం, నగరవాసులు ఉప్పల్, ఎల్బీనగర్, దిల్-సుఖ్‌నగర్, హయత్‌నగర్, జేబీఎస్, ఆరాంఘర్ ప్రాంతాల్లో బస్సుల కోసం గుమిగూడటంతో పరిస్థితి అదుపుతప్పింది.

# నదిని పూడ్చారు.. హద్దులు చెరిపారు




హైదరాబాద్,(మనసులోమాట)సెప్టెంబర్28: ఆక్రమణలు, నిర్మాణ వ్యర్థాలతో మూసీ నదికుంచించుకుపోయింది. పూర్వం రెండున్నర లక్షల క్యూసెక్కుల ప్రవాహాన్ని తట్టుకున్న మూసీ నది.. నేడు 35వేల క్యూసెక్కులకే వణికిపోయింది. వరద మరో 20వేల క్యూసెక్కులు పెరిగిందంటే.. వరద నీరు ఇరువైపులా రహదారులపైకి చేరుకునేది. మూసీ నది పరివాహక ప్రాంత అభివృద్ధి సంస్థ(ఎంఆర్‌డీసీఎల్) అధికారులు శనివారం చేపట్టిన క్షేత్రస్థాయి పరిశీలనలో ఈ విషయం వెల్లడైంది. అధికారులు ఎంజీబీఎస్ మెట్రో రైలు స్టేషన్ పై భాగం నుంచి మూసీ హద్దులను, నది ప్రవాహం ఉధృతిని అధ్యయనం చేశారు. చుట్టుపక్కలున్న ఆక్రమణలు, అడ్డంకులు, నిర్మాణ వ్యర్థాల కుప్పలతో బస్టాండు నుంచి మూసారాంబాగ్ వరకు నది సామర్థ్యం తగ్గిందని ప్రాథమికంగా గుర్తించారు. అధికారుల పరిశీలన ప్రకారం.. గతంలో ఇమ్లిబన్ వద్ద 70వేల క్యూసెక్కుల ప్రవాహానికి అవకాశం ఉండేది. ఇప్పుడు 45వేల క్యూసెక్కులకు తగ్గినట్లు అంచనా. నదిని నిర్మాణ వ్యర్థాలతో పూడ్చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టడమే కారణామని అధికారులు గుర్తించారు.

ఎక్కడెక్కడ ఎలాగంటే..ఇమ్లిబన్ నుంచి చాదర్‌ఘాట్ వరకు నదికి కుడివైపున నిర్మాణ వ్యర్థాలను నింపేసి పదుల కొద్దీ నిర్మాణాలు చేపట్టారు. చాదర్‌ఘాట్ చోటా బ్రిడ్జి దిగువన నదిని వ్యర్థాలతో పూడ్చడం వల్ల ఒడ్డున ఉన్న కాలనీల్లోకి వరద చొచ్చుకెళ్లింది. నార్సింగి వద్ద ఓఆర్ఆర్ సర్వీసు రోడ్డు పక్కనే ఓ నిర్మాణ సంస్థ చేపట్టిన భవనంలోకి నీరు చేరింది. కింది వరకు ఆక్రమణలు కొనసాగడంతో ఎంజీబీఎస్‌నే ముంచేసింది. పలు ప్రాంతాల్లో అక్రమంగా వెలసిన కాలనీల్లోకి నీరు చేరింది.

**లోకాన్ని విడిచినా**

## శిక్షణకు రావాల్సిందేనా

అశ్వారావుపేట, ,(మనసులోమాట)సెప్టెంబర్28: చనిపోయి నాలుగు నెలలైన వ్యక్తిని శిక్షణకు రావాలని ఆదేశాలు అందాయి.. బదిలీపై వెళ్లినవారు, ఉద్యోగ విరమణ చేసినవారికీ ఆదేశాలు రావడంతో చూసినవారు ముక్కున వేలేసుకున్నారు. అధికారుల నిర్లిప్తతకు అద్దం పట్టిన తీరు శనివారం వెలుగు చూసింది. పంచాయతీ, మండల పరిషత్ ఎన్నికల నిర్వహణకు పీఓ, ఓపీఓలకు ఒకరోజు శిక్షణ శనివారం నిర్వహించారు. 26న జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం నుంచి మండల పరిషత్‌కు ఆదేశాలు రావడంతో విధుల్లో పాల్గొనే సిబ్బందికి చరవాణి ద్వారా సమాచారం ఇచ్చారు. 436 మందికి 340 మంది శిక్షణకు హాజరయ్యారు.బదిలీపై వెళ్లిన వారికీ ఆదేశాలుదుబ్బతోగులో ఉపాధ్యాయురాలిగా పనిచేసిన కె.సత్యవతి, మామిళ్లవారిగూడెంలో కె.కృష్ణకుమారి, ఉసిర్లగూడెంలో కొర్సా బాబూరావు, బండారుగుంపులో కె.శ్రీను, తిరుమలకుంటలో వసంత, ఊట్లపల్లిలో నాగమణి, నందిపాడులో పార్వతి, గాండ్లగూడెంలో లోకేష్, పెద్దవాగు ప్రాజెక్టులో కంగాల ఆదినారాయణ ఇతర చోట్లకు బదిలీ కాగా.. శిక్షణకు రావాలని ఆదేశాలు ఇచ్చారు. ఎంపీడీఓ అప్పారావును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. శుక్రవారం సాయంత్రం హడావుడిగా ఉన్నతాధికారుల ఆదేశాలతో గతంలో ఇచ్చిన టీ-పోల్ జాబితాలో ఉన్న వారి పేర్లు పంపారని, అందులో చనిపోయిన, బదిలీ అయిన, ఉద్యోగ విరమణ చేసినవారి పేర్లు వచ్చినట్లు గుర్తించామన్నారు. మలివిడత శిక్షణ వచ్చేసరికి సరి చేస్తామని వివరించారు.

# బతికున్నప్పుడే ఇబ్బందులు తీర్చే పాలసీలు కావాలి



పెళ్లి, పిల్లలు వద్దు.. జీవిత బీమా అవసరం లేదు40 ఏళ్ల లోపు యువత తీరు ఇదీపెళ్లి వద్దు, పిల్లలూ వద్దు.. అలాంటపుడు మాకు జీవిత బీమా ఎందుకు? ఇది మిలీనియల్స్, జెన్ 'జడ్'లో ఎక్కువ మంది వైఖరి. ప్రపంచ జీవిత బీమా నివేదిక ఈ విషయాన్ని స్పష్టం చేసింది. మనదేశంతో పాటు వివిధ దేశాల్లో 40 ఏళ్ల కంటే తక్కువ వయసున్న 6,176 మందితో మాట్లాడి ఈ నివేదికను సిద్ధం చేశారు. క్యాప్‌జెమిని రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, లిమ్రా అనే సంస్థలు సంయుక్తంగా దీన్ని రూపొందించాయి. జీవన వ్యయాల వల్లే

పెళ్లి చేసుకోవడం, పిల్లల్ని కనడం సర్వ సాధారణ విషయాలు. కానీ యువతీయువకుల ధోరణి మారుతోంది. పెళ్లి చేసుకుని, పిల్లల్ని కనడానికి ఎక్కువ మంది సిద్ధపడటం లేదు. పెరిగిపోతున్న జీవన వ్యయాలు దీనికి ఒక ప్రధాన కారణం. ఈ నేపథ్యంలోనే జీవిత బీమా వల్ల వెంటనే వచ్చే ప్రయోజనం ఏదీ లేదనే భావనా ఎక్కువ మంది యువతలో కనిపిస్తోంది. ఇంత అధికమా ఈ నివేదిక ప్రకారం, 63% మంది ఇప్పటికిప్పుడు తమకు పెళ్లి చేసుకునే ఆలోచన లేదని స్పష్టం చేశారు. ఇంకా ఎక్కువగా 84% మంది తమకు పిల్లలు వద్దని పేర్కొన్నారు. దీంతో వారికి జీవిత బీమా పాలసీ తీసుకోవాల్సిన అవసరం తగ్గిపోతోందని ఈ నివేదిక విశ్లేషించింది. ఈ నేపథ్యంలో బీమా కంపెనీలు 'కేవలం జీవిత బీమా పాలసీలే అందిస్తామంటే' సరిపోదని.. మారుతున్న అభిరుచులు, అవసరాలకు అనుగుణంగా పాలసీలను కొత్తగా రూపొందించాల్సిన అవసరం కనిపిస్తోందని వివరించింది.

జీవించి ఉన్నపుడే సొమ్ము రావాలి ఒక వ్యక్తి చనిపోయాక.. ఆ వ్యక్తి వారసులకు జీవిత బీమా పరిహారం లభిస్తుంది. కానీ ఆ వ్యక్తి బతికి ఉన్న కాలంలోనే వివిధ అవసరాలకు.. క్రమం తప్పకుండా కొంత సొమ్ము తిరిగి వచ్చే అవకాశం ఉంటే జీవిత బీమా పాలసీ తీసుకోవాలని ఆసక్తి వస్తుంది. ఇదే విషయాన్ని ఈ నివేదిక స్పష్టం చేసింది.వైద్య అవసరాలకు, పిల్లల్ని కనడానికి, ఉద్యోగాలు మారే సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను తట్టుకోవడానికి కొంత సొమ్ము చేతికి వచ్చే అవకాశం ఉండాలని సూచించింది. చనిపోయిన తర్వాత, కుటుంబీకులకు ఒకేసారి వచ్చే సొమ్ము కంటే.. తాము బతికి ఉన్నప్పుడే వివిధ అవసరాలకు ఎంతో కొంత సొమ్ము కావాలనే అభిప్రాయం జెన్ 'జడ్' లో కనిపిస్తోంది. డిజిటల్‌కు ప్రాధాన్యం: పాలసీల జారీలో డిజిటల్ ప్రాధాన్యాన్ని ఈ నివేదిక తేల్చి చెప్పింది. 40 ఏళ్ల కంటే తక్కువ వయసున్న వారిలో 59% మంది ఆన్‌లైన్ విధానంలో పాలసీలు తీసుకునేందుకు మొగ్గుచూపుతున్నారు. కానీ బీమా కంపెనీల్లో 31% మాత్రమే డిజిటల్ పద్ధతిలో సేవలు అందిస్తున్నాయి. దాదాపు 77% మంది వ్యక్తిగత సేవలు అందించాలని, సమాచారం ఆధారంగా సిఫార్సులు ఉండాలని కోరుకుంటున్నారు.వ్యక్తిగత సేవలందించాలిఅందుకే బీమా కంపెనీలు పాలసీలను భిన్నంగా రూపొందించాలని, పాలసీ తీసుకున్న వ్యక్తి బతికి ఉండగానే కొన్ని ప్రయోజనాలు పొందే అవకాశాన్ని కల్పించాలని ఈ నివేదిక సూచించింది. బీమా ఏజెంట్లు/ సలహాదార్లు ఏఐ ఆధారిత సమాచారంతో వ్యక్తిగతంగా సేవలు అందించగలిగే విధంగా వారికి తగిన శిక్షణ ఇవ్వాలని కోరింది. బ్యాంకులు, వైద్యసేవలు అందించే సంస్థలతో వ్యూహాత్మక భాగస్వామ్యాలు కుదుర్చుకుని.. బీమా పాలసీలకు కొత్తదనం తీసుకురావాలని సిఫారసు చేసింది. జీవిత బీమా కంపెనీలు ఒక వ్యక్తి చనిపోయాక, చోటుచేసుకునే అంశాల ఆధారంగా పాలసీలను విక్రయించడం ఇకపై కష్టం కావచ్చు. అందుకే పాలసీదారు బతికి ఉండగానే, అతనికి ఏం విధంగా మేలు చేయగలం..అనే దానిపై ఆధారపడి పాలసీలు రూపొందిస్తేనే మనుగడ అని క్యాప్‌జెమిని జీవిత బీమా విభాగం గ్లోబల్ లీడర్ సమంతా ఛౌ వివరించారు.

# రివైవర్' నౌకలు సిద్ధమవుతున్నాయ్

ఉపగ్రహ శిథిలాలను తీసుకొస్తాం

రోదసిలోకి సరికొత్త ఉపగ్రహాలను పంపడం ఒక ఎత్తయితే.. అక్కడి వ్యర్థాలను శుభ్రం చేయడం మరో ఎత్తు. రెండో సవాలును స్వీకరించింది హైదరాబాద్‌కు చెందిన 'కాస్మోసర్వ్ స్పేస్' అంకురం. భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం(ఇస్రో) మాజీ శాస్త్రవేత్త డాక్టర్ చిరంజీవి ఫణీంద్ర స్థాపించిన ఈ సంస్థ నిరుపయోగంగా మారిన ఉపగ్రహాలను, అంతరిక్ష శిథిలాలను తొలగించేందుకు రోబోటిక్ వ్యోమనౌకలను అభివృద్ధి చేస్తోంది. ఈ సంస్థ ప్రయాణం గురించి ఆయన మాటల్లో. మాది ఏలూరు సమీపంలోని చాటపర్రు. ఐఐటీ కాన్పూర్‌లో ఎంటెక్ పూర్తి చేశాక ఇస్రోలో చేరి, ఒక శాస్త్రవేత్తగా ఎన్నో ప్రాజెక్టుల్లో పాలు పంచుకున్నాను. గగన్‌యాన్ లాంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులో డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గానూ పనిచేశాను. ఇంటర్-ఏజెన్సీ స్పేస్ డెబ్రిస్ కో-ఆర్డినేషన్ కమిటీలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించాను. అంతరిక్ష శిథిలాల సమస్య ఎంత తీవ్రంగా ఉందో అప్పుడే అర్థమైంది. నిరుపయోగ ఉపగ్రహాలు, వ్యర్థ పదార్థాలతో రోదసిలో ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. కొత్త ఉపగ్రహాలకు, భవిష్యత్ అంతరిక్ష యాత్రలకు ఇది పెనుముప్పుగా మారుతోంది. నా ఆలోచనలకు కొత్త దిశానిర్దేశం చేసి, నన్ను అంకుర సంస్థ ప్రారంభించాలనే ఆలోచన ఆ కమిటీ సమావేశంలోనే వచ్చింది.శిథిలాలు కోట్లలో..: అంతరిక్ష వ్యర్థాల విషయానికి వస్తే.. ప్రస్తుతం అక్కడ 50,000కు పైగా పెద్ద వస్తువులు, 1.4 కోట్ల చిన్న శిథిలాలు తిరుగుతున్నాయి. వీటిలో కేవలం 12,000 మాత్రమే పనిచేస్తున్న ఉపగ్రహాలు. మిగతా పాత రాకెట్, ఉపగ్రహ భాగాలు. ఇవి వేగంగా తిరుగుతూ పనిచేస్తున్న ఉపగ్రహాలకు, మానవ సహిత మిషన్లకు ముప్పుగా మారాయి. దీన్ని పరిష్కరించకపోతే, అంతరిక్ష పరిశోధనలు ఆగిపోతాయి.

రివైవర్' నౌకలు సిద్ధమవుతున్నాయ్అంతరిక్షంలోని చెత్తను తొలగించేందుకు 'రివైవర్' పేరుతో రోబోటిక్ వ్యోమనౌకను అభివృద్ధి చేస్తున్నాం. ముందుగా భూమి నుంచి నిరుపయోగ ఉపగ్రహాలు, శిథిలాలను, అవి ఉన్న చోటును గుర్తిస్తాం. ఆ తర్వాత వాటి దగ్గరకి ఈ స్వయంచాలి

త రోబోటిక్ వ్యోమనౌకలు వెళ్తాయి. సాఫ్ట్ రోబోటిక్ ఆర్మ్‌లతో శిథిలాలను సురక్షితంగా పట్టుకొని, వాటిని భూమి దగ్గరగా చేర్చి పారవేస్తాయి. భూకక్ష్యలోకి ప్రవేశించగానే అవి మండిపోయి, సముద్ర జలాల్లోకి పడిపోతాయి. ఈ వ్యోమనౌకలకు ఇంధనం చాలా ముఖ్యం. ఈ సవాలును అధిగమించేందుకు మదర్‌క్రాఫ్ట్‌ను ఏర్పాటు



చేస్తున్నాం. దీని సాయంతో ఒక రివైవర్ 100కు పైగా ఉపగ్రహాలను తొలగించగలదు. దీనికోసం కొంత అధిక పెట్టుబడే కావాలి. ఏ ఆకృతిలో ఉన్నా, అదుపులో లేని వస్తువునైనా పట్టుకునే సామర్థ్యంతో ఈ వ్యోమనౌకలను రూపొందిస్తున్నాం.

వచ్చే ఏడాది చివరకు..20కి పైగా యూనికార్న్‌లలో పెట్టుబడులు పెట్టిన అలాన్ రుట్లెడ్జ్, గూగుల్ తొలి పెట్టుబడిదారు రామ్ శ్రీరాం, స్కైరూట్ సీఈఓ పవన్ కుమార్ చందన వంటి వారు మా ఆలోచన మీద నమ్మకంతో మాకు అండగా నిలిచారు. ఆలోచన దశలోనే రూ.28 కోట్లను సేకరించాం. ఈ నిధులు మా పరిశోధన, అభివృద్ధిని వేగవంతం చేసేందుకు, ఇంజినీరింగ్ బృందాన్ని విస్తరించేందుకు ఉపకరిస్తాయి. టి-హబ్‌లో ప్రారంభమైన మా సంస్థలో 10 మంది బృందం పనిచేస్తుంది. త్వరలోనే వీరి సంఖ్య పెరుగుతుంది. వచ్చే ఏడాది చివరి నాటికి మా రివైవర్ రోదసిలోకి వెళ్లి, పని ప్రారంభించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. అంతరిక్ష వ్యర్థాలను నిర్మూలించాల్సిన బాధ్యత ఆయా ఉపగ్రహాలను ప్రవేశపెట్టిన సంస్థలపైనే ఉంటుంది. ఈ మార్కెట్ 2030 నాటికి దాదాపు 14.3 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా. అందులో మేం భాగం కావాలన్నదే మా ప్రణాళిక.

# మరో 'సెంచరీ' కొట్టాలంటే మాత్రం మారాల్సిందే

కంప్లీట్ మాన్‌కు వందేళ్లు శతాబ్దం కిందటే 'స్వదేశీ'కి బాట బ్రిటిష్ వస్తువుల గుత్తాధిపత్యానికి గండి రేమండ్ ఏ 100అది 1925. భారత్‌లో బ్రిటిషర్లు, బ్రిటిష్ వస్తువులు రాజ్యమేలుతున్న సమయం. థాణేలో ఆల్బర్ట్ రేమండ్ ఒక చిన్న ఉన్ని మిల్లును స్థాపించారు. అత్యున్నత నాణ్యత గల దుస్తుల బ్రాండ్‌గా వందేళ్లు కొనసాగుతుందని ఆ సమయంలో ఆయన అనుకుని ఉండరేమో. గతంతో పోలిస్తే రేమండ్ ప్రస్తుతం ఆర్థికంగా, వ్యూహాత్మకంగా బలంగా ఉంది. పురుషుల దుస్తుల విభాగంలో ఈ బ్రాండ్‌కు తిరుగులేదు. స్థిరాస్తి వెంచర్ బాగానే రాణిస్తోంది. రక్షణ, ఇంజినీరింగ్‌లోకీ అడుగుపెట్టడంతో వృద్ధికి కొత్త ఊతం లభించినట్లే. అయితే దుస్తులు, రిటెయిల్ రంగంలో ఇపుడు జరుగుతున్న మార్పులకు తగ్గట్లు రేమండ్ కూడా వేగాన్ని పెంచగలదా అన్నదానిపైనే ప్రశ్నలు వస్తున్నాయి. రేమండ్ రూ.11,000 కోట్ల టర్నోవరులో రేమండ్ లైఫ్‌స్టైల్‌దే 60% వాటా. మరో 2 లిస్టెడ్ కంపెనీలైన రేమండ్ రియాల్టీ, రేమండ్ లిమిటెడ్‌కు మిగతా వాటా ఉంది. బాండ్ ప్రయోజనాన్ని వాడుకోవాలి ప్రపంచంలోనే అతిపెద్ద ఏకీకృత సూటింగ్ ఫ్యాబ్రిక్ తయారీదార్లలో రేమండ్ కూడా ఒకటి. అయితే 100 ఏళ్ల ఈ కంపెనీ తన బ్రాండెడ్ అపారెల్ విషయంలో తనకున్న ప్రయోజనాలను పూర్తిగా అందిపుచ్చుకోలేదని విశ్లేషకులు అంటుంటారు. ఇతర రంగాల్లోకి అడుగుపెడుతూ గ్రూపును వైవిధ్యీకరిస్తున్నప్పటికీ జౌళి, దుస్తుల వ్యాపారంపై ఎక్కువ దృష్టిని పెట్టాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. ఆదిత్య బిర్లా ఫ్యాషన్, అరవింద్ ఫ్యాషన్స్ వంటివి ఆలస్యంగా వచ్చినా, వేగంగా విస్తరిస్తున్నాయి. దక్షిణాదిన ఈ రెండు బ్రాండ్లను మాల్ డెవలపర్లు ఎంచుకుంటున్నారు. మహిళల దుస్తుల్లోనూ ఇవి విస్తరిస్తున్నాయి. మహిళా విభాగంలోకి రేమండ్



అడుగుపెట్టినా ఇంకా పుంజుకోలేదు. ఎగువ మధ్యతరగతి కూడా కొనలేని ప్రీమియం బ్రాండ్లు రేమండ్స్ ప్రీమియంలో ఉన్నాయి. టాటాకు చెందిన ట్రెంట్ తన బ్రాండ్లయిన వెస్ట్‌సైడ్, జూడియోలతో మధ్యతరగతికి దగ్గరవుతోంది.

రుణ రహిత సంస్థగా ఎఫ్ఎమ్‌సీజీ కంపెనీని విక్రయించి.. లైఫ్‌స్టైల్, స్థిరాస్తి కంపెనీలను విడిగా నమోదు చేయడంతో రేమండ్ గ్రూప్ బలపడింది. రుణాల్లేని సంస్థగా నిలిచింది. దీంతో చేతిలో ఉన్న నగదుతో కొత్త అవకాశాల వైపు అడుగుపెట్టింది. స్థిరాస్తిలో దూకుడుగా వెళుతోంది. అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్‌తో భాగస్వామ్యం ద్వారా రక్షణ, ఏరోస్పేస్‌లోకి అడుగుపెట్టింది. అయితే ఒక విశిష్ట బ్రాండ్‌గా తన వారసత్వాన్ని కొనసాగించాలంటే వినియోగదారు విభాగాలన్నింటిలోకి దుస్తుల బ్రాండ్‌ను విస్తరించాల్సిన అవసరం ఉందని మార్కెట్ వర్గాలు అంటున్నాయి.

# అపోలో హాస్పిటల్స్ సేవలు

అపోలో హాస్పిటల్స్ ఇరాక్‌లో అంతర్గత భద్రతా దళ ఆసుపత్రిని

నిర్వహించనుంది. దీనిపై రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్‌లో అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖతో వ్యూహాత్మక ఒప్పందం కుదుర్చుకుంది. తద్వారా ఇరాక్‌లో భద్రతా దళాలకు, సైనికుల కుటుంబాలకు అత్యాధునిక వైద్య సదుపాయాలను అపోలో హాస్పిటల్స్ అందించే అవకాశం కలుగుతోంది. ఈ ఒప్పందం ద్వారా మనదేశానికి వైద్య సేవల రంగంలో ఉన్న నైపుణ్యం, అత్యుత్తమ ప్రమాణాలను నిర్ధారించినట్లు అవుతోందని అపోలో హాస్పిటల్స్ ఛైర్మన్ ప్రతాప్ సి.రెడ్డి అన్నారు. అంతేగాక అంతర్జాతీయ వైద్య పర్యాటకానికి హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా ఎదిగే అవకాశం కలుగుతుందని వివరించారు. ఇరాక్‌లోని అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి మేజర్ జనరల్ సలాహ్ మహదీ దోహన్, బ్రిగేడియర్ జనరల్ మఖ్దాద్ మిరి హసన్ స్పందిస్తూ తమ దేశంలో వైద్య సదుపాయాలను బలోపేతం చేయటానికి అపోలో హాస్పిటల్స్‌తో కుదుర్చుకున్న ఒప్పందం దోహదపడుతుందని అన్నారు. తమ భద్రతా దళాలకు నాణ్యమైన వైద్య సదుపాయాలు లభిస్తాయని వివరించారు.

# భారతీయ వస్తు ఎగుమతులు



కోల్‌కతా: భారతీయ వస్తు దిగుమతులపై అమెరికా విధించిన అధిక టారిఫ్‌లతో మన దేశ వృద్ధికి ఇబ్బందులు తలెత్తవచ్చని క్రిసిల్ ఇంటెలిజెన్స్ సెప్టెంబరు నివేదికలో వెల్లడించింది. ఈ టారిఫ్‌ల వల్ల భారతీయ వస్తు ఎగుమతులు, పెట్టుబడులపై ప్రభావం పడుతుందని తెలిపింది. అయితే సానుకూల ద్రవ్యోల్బణం, రేట్ల కోతల వల్ల దేశీయ వినియోగం పెరగడంతో వృద్ధికి కొంత మద్దతు లభించే అవకాశం ఉందని వివరించింది. 2025-26 తొలి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో దేశ జీడీపీ వృద్ధి 5 త్రైమాసికాల గరిష్ఠమైన 7.8 శాతానికి చేరింది. అంత క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో ఇది 7.4 శాతంగా నమోదైన సంగతి విదితమే. సాధారణ(నామినల్) జీడీపీ వృద్ధి మాత్రం 10.8 శాతం నుంచి 8.8 శాతానికి పరిమితం కావడం గమనార్హం. వినియోగదారు ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం ఈ ఆర్థిక సంవత్సరంలో 3.5 శాతానికి పరిమితం కావొచ్చని నివేదిక అంచనా వేసింది. 2024-25లో ఇది 4.6 శాతంగా నమోదైంది.వ్యవసాయ వృద్ధి ఆరోగ్యకరంగా ఉండటంతో ద్రవ్యోల్బణం అదుపులోనే ఉంటుందని నివేదిక తెలిపింది.. ముడి చమురు ధరలు తక్కువగా ఉండటం, అంతర్జాతీయంగా ర ద్రవ్యోల్బణం కూడా పరిమిత శ్రేణిలోనే ఉండొచ్చని క్రిసిల్ ఇంటెలిజెన్స్ వెల్లడించింది.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) ఈ

# జొమాటో, పాలసీబజార్‌లో వాటాలపై ఆకర్షణీయ ప్రతిఫలాలు




అత్యంత విజయవంతమైన వెంచర్ ఇన్వెస్టర్‌గా ఇన్ఫోఎడ్జ్ 15 ఏళ్ల కాలంలో పలు సంస్థల్లో రూ.3,959.16 కోట్ల పెట్టుబడులు జొమాటో, పాలసీబజార్‌లో వాటాలపై ఆకర్షణీయ ప్రతిఫలాలు

దిల్లీ: దేశంలో అత్యంత విజయవంతమైన వెంచర్ ఇన్వెస్టర్‌గా నౌకరీ.కామ్ మాతృసంస్థ ఇన్ఫోఎడ్జ్ నిలిచింది. ఓ ఆంగ్ల వార్తా సంస్థ నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది. సంజీవ్ బిఖ్‌చాందనీ నేతృత్వంలోని ఇన్ఫోఎడ్జ్ గత 15 ఏళ్ల కాలంలో వివిధ సంస్థల్లో మొత్తంగా రూ.3,959.16 కోట్లను పెట్టుబడిగా పెట్టింది. వీటి విలువ ప్రస్తుతం ఎన్నో రెట్లు పెరిగింది. ముఖ్యంగా జొమాటో, పాలసీబజార్‌లో ఈ సంస్థ పెట్టుబడిన పెట్టుబడులు.. ఆకర్షణీయ ప్రతిఫలాలను అందించాయి. 2011- 2015 మధ్య జొమాటోలో రూ.483.78 కోట్లు, పాలసీబజార్‌లో రూ.591.40 కోట్లను ఇన్ఫోఎడ్జ్ పెట్టుబడులు పెట్టగా.. ఇప్పుడు ఈ రెండు సంస్థల్లో ఇన్ఫోఎడ్జ్ వాటాల విలువ వరుసగా రూ.38,350 కోట్లుబీ రూ.15,133 కోట్లుగా ఉంది. అంటే మొత్తంగా రూ.1,075.18 కోట్ల పెట్టుబడి.. రూ.53,483 కోట్లకు పెరిగిందన్నమాట. జొమాటో, పాలసీ బజార్ రెండూ ఐపీఓకు వెళ్లగా మదుపర్ల నుంచి విశేష ఆదరణ లభించిన సంగతి తెలిసిందే. దీంతో ఈ సంస్థల్లో పెట్టుబడులు పెట్టిన ఇన్ఫోఎడ్జ్.. అత్యంత విజయవంత వెంచర్ ఇన్వెస్టర్‌గా అవతరించిందని నివేదిక తెలిపింది. అంకుర సంస్థల నమోదు ద్వారా భారీ ప్రతిఫలాన్ని ఆర్జించిన సంస్థగానూ ఇది నిలిచిందని పేర్కొంది. ప్రస్తుతం ఇన్ఫోఎడ్జ్‌కు 111 కంపెనీల్లో పెట్టుబడులు ఉన్నాయి. వీటిల్లో ఉస్ట్రా, షాప్‌కిరాణా, అడ్డా247, జింగ్ బస్, ఇక్సిగో లాంటివి ఉన్నాయి. 1995లో ఇన్ఫోఎడ్జ్‌ను బిఖ్‌చాందనీ స్థాపించారు. నియామకాలు (నౌకరీ), స్థిరాస్తి (99 ఎక్రాస్), మ్యాట్రిమోనీ (జీవన్‌సాథీ), విద్య (శిక్షా) లాంటి రంగాల్లో ఈ సంస్థ కార్యకలాపాలను నిర్వహిస్తోంది. 2007 నుంచి ఈ సంస్థ పెట్టుబడులు పెట్టడం ప్రారంభించింది.




## బాక్సింగ్ దిగ్గజం మేరీ కోమ్
# ఇంట్లో చొరబడ్డ దొంగలు

**ఫరీదాబాద్‌లోని నివాసంలోకి చొరబడ్డ దొంగలు-టీవీ సహా లక్షల విలువైన వస్తువులు అపహరణ-సీసీటీవీ ఫుటేజీలో రికార్డయిన దొంగల కదలికలు-కేసు నమోదు చేసిన పోలీసులు, ఆరు బృందాలతో గాలింపు -వేరే రాష్ట్రంలో ఉన్నప్పుడు విషయం తెలిసిన మేరీ కోమ్**

ఫరీదాబాద్ (మనసులోమాట)సెప్టెంబర్28: భారత బాక్సింగ్ దిగ్గజం, ఆరుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన మేరీ కోమ్ ఇంట్లో భారీ దొంగతనం జరిగింది. ఫరీదాబాద్‌లోని సెక్టార్ 46లో ఉన్న ఆమె నివాసంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మేరీ కోమ్ ఓ కార్యక్రమం నిమిత్తం మేఘాలయలో ఉండగా, ఇంట్లో ఎవరూ లేనిది గమనించిన దొంగలు ఈ దోపిడీకి పాల్పడ్డారు. లక్షల రూపాయల విలువైన వస్తువులను అపహరించుకుపోయారు. మేరీ కోమ్ తన రెండంతస్తుల బంగళాకు కొన్ని రోజులుగా తాళం వేసి మేఘాలయలోని సోహ్రాలో జరుగుతున్న మారథాన్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఇదే అదనుగా భావించిన దుండగులు ఇంట్లోకి చొరబడి విలువైన వస్తువులతో పాటు ఓ టెలివిజన్‌ను కూడా ఎత్తుకెళ్లారు. దొంగలు ఇంట్లో నుంచి వస్తువులను బయటకు తీసుకెళ్తున్న దృశ్యాలు అక్కడి సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి. పొరుగువారు ఈ విషయాన్ని గమనించి మేరీ కోమ్‌కు సమాచారం అందించారు. ఈ ఘటనపై ఆమె స్పందిస్తూ, "నాకు చాలా భయంగా, ఆందోళనగా ఉంది. ఈ చోరీ ఈ వారం మొదట్లోనే జరిగినట్లు తెలుస్తోంది. 24న ఈ ఘటన జరిగిందని పొరుగువారు చెప్పారు. నేను ఇంటికి తిరిగి వెళ్లాకే నష్టం ఎంత జరిగిందో ఖచ్చితంగా చెప్పగలను. సీసీటీవీ ఫుటేజీలో దొంగలు టీవీ, ఇతర వస్తువులు తీసుకెళ్తడం కనిపించింది. పోలీసులకు సమాచారం ఇచ్చాను" అని తెలిపారు. ఈ ఘటనపై ఫిర్యాదు అందుకున్న ఫరీదాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను పట్టుకునేందుకు ఆరు ప్రత్యేక పోలీస్ బృందాలను రంగంలోకి దింపినట్లు అధికారులు వెల్లడించారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా దొంగలను గుర్తించే ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

# బీసీసీఐ అధ్యక్షుడిగా మిథున్ మన్హాస్ ఎన్నిక

ముంబై: ముంబైలో జరిగిన వార్షిక సర్వసభ్య సమావేశం ముగిసింది. భారత క్రికెట్ నియంత్రణ మండలి అధ్యక్షుడిగా మిథున్ మన్హాస్( 45) అధికారికంగా నియమితులయ్యారు. సౌరవ్ గంగూలీ, రోజర్ బిన్నీ తర్వాత వరుసగా ఈ పదవిని చేపట్టిన మూడవ క్రికెటర్ మిథున్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మొన్నటి వరకూ ఈ పదవిలో ఉన్న రోజర్ బిన్నీ స్థానంలో భారత క్రికెట్ పరిపాలనను వృద్ధి, పనితీరు, ఆవిష్కరణలను సమతుల్యం చేసే దృక్పథంతో నడిపించే బాధ్యతను మాజీ క్రికెటర్ మన్హాస్ స్వీకరించారు. 1979 అక్టోబర్ 12న జమ్మూ కాశ్మీర్‌లో జన్మించిన మిథున్ మన్హాస్, జాతీయ జట్టు జెర్సీని ఎప్పుడూ ధరించకపోయినా, భారత దేశీయ క్రికెట్‌లో తనను తాను ఒక ప్రముఖుడిగా స్థిరపరచుకున్నారు. బహుముఖ ప్రజ్ఞకు పేరుగాంచిన మన్హాస్ కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్, ఆఫ్-స్పిన్ బౌలింగ్, వికెట్ కీపర్ కూడా18 ఏళ్ల ఫస్ట్ క్లాస్ కెరీర్‌లో మన్హాస్ 157 మ్యాచ్‌ల్లో ఆడాడు, 46 సగటుతో 9,714 పరుగులు చేశాడు. 2007-08లో సీజన్‌తో అతను 27 సెంచరీలు, 49 అర్ధ సెంచరీలు సాధించాడు. ఆ సంవత్సరం ఢిల్లీ జట్టుకు కెప్టెన్‌గా నేతృత్వం వహించిన మిథున్ రంజీ ట్రోఫీ విజయాన్ని సాధించారు. వ్యక్తిగతంగా 57.56 సగటుతో 921 పరుగులు చేసి భారత దేశవాళీ క్రికెట్‌లో తన వారసత్వాన్ని పదిలం చేసుకున్నారు.మిథున్ మన్హాస్ ఐపీఎల్ ప్రయాణంలో ఢిల్లీ, జమ్మూ %డ% కాశ్మీర్ లతో తన దేశీయ ఆటలతో పాటు మూడు ఫ్రాంఛైజీల జెర్సీలను ధరించాడు. అతను 2008 నుండి 2010 వరకు ఢిల్లీ డేర్ డెవిల్స్ కు ప్రాతినిధ్యం వహించాడు. ఆ తర్వాత, అతను పూణే వారియర్స్ లో చేరి, 2011 మరియు 2013 మధ్య జట్టు తరపున ఆడాడు. 2014 లో చెన్నై సూపర్ కింగ్స్ తో ఒప్పందం కుదుర్చుకున్నాడు. తన టీ20 కెరీర్ కు మరో అధ్యాయాన్ని జోడించాడుగతంలో జమ్మూ మరియు కాశ్మీర్ క్రికెట్ అసోసియేషన్‌కు క్రికెట్ డైరెక్టర్‌గా పనిచేసిన మిథున్ మన్హాస్, కోశాధికారి, ఐపీఎల్ ఛైర్మన్‌తో సహా అనేక పదవులకు అభ్యర్థులను చర్చించడానికి భారత



క్రికెట్‌లోని కీలక నిర్ణయాధికారులు సమావేశమైన తర్వాత బిన్నీ తర్వాత స్థానంలోకి ముందంజలో నిలిచారు.ఉపాధ్యక్షుడిగా రాజీవ్ శుక్లా, కార్యదర్శిగా దేవజిత్ సైకియా, జాయింట్ సెక్రటరీగా ప్రభతేజ్ సింగ్ భాటియా, బోర్డు వనరులను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నారని నిర్ధారిస్తూ ఆర్థిక నిర్వహణకు కోశాధికారిగా ఎ రఘురామ్ భట్ ను ప్రకటించారు.

# కొత్తగా ఏమీ వద్దు.. ఇదే కొనసాగిస్తే చాలు



ఆసియా కప 2025లో టీమ్‌ఇండియా (%టుఖ×అఱఅఱ%) తన సత్తా చాటుతోంది. ఇప్పటి వరకు ఒక్క మ్యాచ్‌లోనూ ఓటమి చవిచూడకుండా ఫైనల్‌కు చేరుకుంది. దుబాయ్ వేదికగా ఆదివారం.. భారత-పాకిస్థాన్ తలపడనున్నాయి. ఇప్పటి వరకు రెండుసార్లు ఈ టోర్నీలో పాకిస్థాన్‌ను భారత సేన చిత్తు చేసింది. ముచ్చటగా మూడోసారి పాక్‌ను ఓడించి ఆసియా కప్‌ను సొంతం చేసుకోవాలని ఉవ్విళ్లూరుతోంది. 21 సార్లు తలపడితే..టీమ్‌ఇండియా ఇప్పటి వరకు అత్యధికంగా ఎనిమిదిసార్లు ఆసియా కప్‌ను కైవసం చేసుకుంటే, పాకిస్థాన్ కేవలం రెండుసార్లు మాత్రమే విజేతగా నిలిచింది. భారత జట్టు ఏడుసార్లు వన్డేఫార్మాట్లో, ఒక్కసారి టీ20 ఫార్మాట్లో దీనిని సొంతం చేసుకుంది. భారత్ , పాక్ ఇప్పటి వరకు ఆసియా కప్‌లో 21 సార్లు ముఖాముఖి తలపడ్డాయి. అందులో టీమ్‌ఇండియా 12 సార్లు విజయం సాధిస్తే.. 6 సార్లు మాత్రం పాకిస్థాన్ గెలిచింది. మూడు మ్యాచుల్లో ఫలితం తేలలేదు.ఒత్తిడి వద్దే వద్దు..పాకిస్థాన్‌తో మ్యాచ్ అంటే టీమ్‌ఇండియా ఆటగాళ్లు ఒత్తిడికి గురికావాల్సిన అవసరం లేదు. దానిని కూడా

# భారత్ పాక్ 'ఫైనల్'కు దుబాయ్ స్టేడియం ఫుల్..

ఆసియా కప్ 20252025) ఫైనల్‌లో తొలిసారి భారత్ - పాకిస్థాన్ తలపడుతున్నాయి. గత రెండు మ్యాచులతో పోలిస్తే ఈసారి పోరుకు అభిమానుల నుంచి భారీ స్పందన వచ్చింది. అందుకు ప్రత్యక్ష సాక్ష్యం.. దుబాయ్ స్టేడియం నిండిపోవడమే. పాక్‌తో గత రెండు మ్యాచులకు ఫ్యాన్స్ ఆసక్తి చూపించలేదు. మరి ఇప్పుడు ఎందుకు ఇలా? ఈ సమయంలో అభిమానుల్లో ఓ టెన్షన్ మొదలైంది. అదేంటో చూద్దాం.పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌తో భారత్‌తొలిసారి తలపడిన టోర్నీ ఆసియా కప్. గ్రూప్ స్టేజ్‌లో 'బాయ్‌కాట్' ట్రెండింగ్ నడిచింది. అప్పుడు దుబాయ్ స్టేడియం కూడా నిండలేదు. క్రికెట్ అభిమానులు కూడా గతంలో మాదిరిగా భారీ సంఖ్యలో వీక్షించలేదు. అసలు భారత్-పాక్ మ్యాచ్‌కు ఉన్న క్రేజ్ ఎక్కడా కనిపించలేదు. అప్పుడు మొదలైంది 'కరచాలనం' వివాదం. భారత ప్లేయర్లు పాక్ క్రికెటర్లకు షేక్‌హ్యాండ్ ఇవ్వకపోవడం, మ్యాచ్ విజయాన్ని పహల్గాం ఉగ్రదాడి బాధితులతోపాటు సైన్యానికి అంకితం చేయడంతో టీమ్‌ఇండియా ఫ్యాన్స్ కుదుటపడ్డారు. ఇక సూపర్-4 మ్యాచ్‌లో పాకిస్థాన్ ప్లేయర్ల వెకిలి చేష్టలతో వాతావరణం వేడెక్కింది. ఇరు జట్ల ప్లేయర్లపై ఐసీసీకి ఫిర్యాదులు చేసుకోవడం వరకూ వెళ్లింది. ఇప్పుడు ముచ్చటగా మూడోసారి భారత్-పాకిస్థాన్ తలపడనుండటంతో ఏమవుతుందనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. అందుకే, దుబాయ్ మైదానం సామర్థ్యానికి తగినట్లుగా 28 వేల టికెట్లు అమ్ముడైపోయాయి. గ్రూప్ స్టేజ్‌లో 20వేలలోపే హాజరైన ప్రేక్షకులు.. సూపర్ 4 మ్యాచ్‌కు ఆ సంఖ్య 17వేలకే పడిపోవడం గమనార్హం. చాలాచోట్ల ఖాళీ సీట్లు దర్శనమిచ్చాయి. ఇప్పుడు అలాంటిదేమీ లేకుండా గతం మాదిరిగా 'ఫుల్' కావడంతో అందరిలోనూ జోష్ వచ్చింది. 41 ఏళ్ల ఆసియా కప్ చరిత్రలో తొలిసారి భారత్ - పాక్ తలపడనుండటం కూడా దీనికి ప్రధాన కారణమై ఉండొచ్చని క్రికెట్ విశ్లేషకులు అంచనా. మోసిన్ నఖ్వీ చేతులమీదుగా..పాకిస్థాన్ క్రికెట్ బోర్డు చీఫ్ మోసిన నఖ్వీనే ఆసియా క్రికెట్ కౌన్సిల్ (%ూజ%) అధ్యక్షుడిగా ఉన్నారు. ఇప్పటికే ఆయన దుబాయ్ చేరుకున్నారని.. నఖ్వీ చేతులమీదుగానే ఆసియా కప్ ట్రోఫీ బహూకరణ ఉంటుందని ఏసీసీ వర్గాలు తెలిపాయి. అయితే, పాక్ క్రికెటర్లకే కరచాలనం ఇవ్వని భారత్.. ఫైనల్‌లో గెలిస్తే నఖ్వీ చేతులమీదుగా ట్రోఫీని తీసుకుంటుందా? అనే సందేహం క్రికెట్ అభిమానుల్లో ఉంది. పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అఘాతో కలిసి ట్రోఫీ ఫొటోషూట్‌కే భారత్ వెళ్లలేదు. అంగీకరించలేదు. తానే ఇస్తానంటూ నఖ్వీ వ్యాఖ్యలు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ అంశంపై బీసీసీఐ (%దీజజ×%) మాత్రం ఇంకా నిర్ణయం తీసుకోలేదని సమాచారం. నఖ్వీతో వేదిక పంచుకోకూడదనే ఉద్దేశంలోనే భారత్ ఉన్నట్లు తెలుస్తోంది. రెచ్చగొట్టేలా ప్రవర్తించిన పాక్ క్రికెటర్ హారిస్ రవూఫ్‌కు విధించిన జరిమానాను నఖ్వీ తన డబ్బుతో చెల్లిస్తానని ప్రకటించడం భారత అభిమానుల ఆగ్రహానికి మరో కారణం.




## భారత్‌తో మ్యాచ్ అంటే
# తీవ్ర ఒత్తిడే: పాక్ కెప్టెన్ సల్మాన్



ఆసియా కప్ 2025లో 2025) భారత్ - పాకిస్థాన్ ముచ్చటగా మూడోసారి తలపడనున్నాయి. ఈసారి టైటిల్ కోసం ఫైనల్‌లో ఢీకొనేందుకు సిద్ధమయ్యాయి. ఈ క్రమంలో పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అఘా మాట్లాడుతూ టీమ్‌ఇండియాతో మ్యాచ్ అంటే తీవ్ర ఒత్తిడి ఉంటుందని వ్యాఖ్యానించాడు. ఇప్పటి వరకు చేసిన పొరపాట్లను పునరావృతం కాకుండా చూస్తామని తెలిపాడు. ఈ మేరకు నిర్వహించిన మీడియా సమావేశంలో సల్మాన్ అఘా మాట్లాడాడు.ఇరు దేశాల మధ్య మ్యాచ్ అంటేనే అభిమానుల్లో తీవ్ర ఉత్కంఠ. క్రికెటర్లపైనా ఒత్తిడి ఉండటం సహజం. మరోలా చెబితే అది కచ్చితంగా తప్పే. భారత్‌తో గత రెండు మ్యాచుల్లో మేం చాలా పొరపాట్లు చేశాం. అందుకే ఓడిపోయాం. తక్కువ తప్పులు చేసిన జట్టే గెలుస్తుంది. తప్పకుండా ఫైనల్‌లో ఆ పొరపాట్లు సరిదిద్దుకొని విజయం సాధించేందుకు ప్రయత్నిస్తాం" అని సల్మాన్ తెలిపాడుఏసీసీ ప్రోటోకాల్స్‌ను ఫాలో అవుతాం'భారత జట్టు ఏం చేయాలనుకుంటే అదే చేయనివ్వండి. మేం మాత్రం ఏసీసీ ప్రోటోకాల్స్‌ను ఫాలో అవుతాం. కలవాలని వారు వస్తే మేం ముందడుగు వేస్తాం. లేకపోతే ఏం చేయలేం. మా చేతుల్లో ఉండే వాటిపైనే దృష్టి పెడతాం. మీడియాలో వచ్చినవి, బయట అనుకొనేవి వదిలేస్తాం. మా లక్ష్యం ఆసియా కప్. మేం ఇక్కడికి నాణ్యమైన క్రికెట్ ఆడటానికే వచ్చాం. తప్పకుండా ఫైనల్ గెలుస్తామని నమ్ముతున్నా" అని వ్యాఖ్యానించాడునేనెప్పుడూ వినలేదు.'అండర్ -16 రోజుల నుంచి నేను ప్రొఫెషనల్ క్రికెట్ ఆడుతున్నా. మా నాన్న కూడా క్రికెట్‌కు పెద్ద అభిమాని. గత 20 ఏళ్లకాలంలో నేనెప్పుడూ మ్యాచ్ సమయంలో ఆటగాళ్లు కరచాలనం చేసుకోకుండా ఉండటం చూడలేదు.

# అదీ భారత్ - పాక్ మ్యాచ్ క్రేజ్.. పీవీఆర్ ఐనాక్స్ '100 స్క్రీన్ల'లో లైవ్

భారత్ - పాకిస్థాన్ మ్యాచ్‌కు ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఆ జట్టుతో మ్యాచ్‌లు కూడా ఆడొద్దని 'బాయ్‌కాట్' ట్రెండింగ్ నడిచింది. ఈ ఎడిషన్‌లో తొలి రెండు మ్యాచుల్లో ఆశించనంత ప్రజాదరణ రాలేదు. అయితే, ఈ పది రోజుల్లో చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో.. మూడోసారి భారత్ - పాక్ తలపడనుండటంతో హైప్ వచ్చేసింది. ఇప్పటికే ఫైనల్ మ్యాచ్ కోసం దుబాయ్ స్టేడియంలోని సీట్లన్నీ అమ్ముడైనట్లు వార్తలు చూశాం. ఇవాళ రాత్రి 8 గంటలకు మ్యాచ్ ప్రారంభమయ్యే సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌ను లైవ్ ఇచ్చేందుకు పీవీఆర్ ఐనాక్స్ సిద్ధమైంది. దేశవ్యాప్తంగా 100 స్క్రీన్లలో లైవ్ ఇవ్వనుంది. ఆసియా క్రికెట్ కౌన్సిల్, ఐటీడబ్ల్యు యూనివర్స్‌తో కలిసి పీవీఆర్ ఐనాక్స్ పనిచేయనుంది.క్రికెట్ అభిమానులకు ఆసియా కప్ ఫైనల్‌ను మరింత చేరువ చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాం. సెప్టెంబర్ 14న భారత్ - పాక్ మ్యాచ్ సందర్భంగా అద్భుతమైన వాతావరణం కనిపించింది. కొన్ని నగరాల్లోని సినిమా థియేటర్లు 90 శాతం ఆక్యుపెన్సీకి చేరాయి. క్రికెట్ అభిమానులు స్టేడియంలో ఉన్నట్లే ప్రతి క్షణం ఆస్వాదిస్తారు. ఇప్పుడు కూడా అలాగే గుర్తుండిపోయేలా ఐటీడబ్ల్యు యూనివర్స్, ఆసియా క్రికెట్ కౌన్సిల్‌తో కలిసి ఎలాంటి యాడ్‌లు లేకుండా, స్టేడియం టు స్క్రీన్ అనుభవంతో లైవ్ ఇచ్చేందుకు 100 థియేటర్లను సిద్ధం చేశాం" అని పీవీఆర్ ఐనాక్స్ డిజిటల్ ప్రతినిధి ఆమీర్ బిజ్లి వెల్లడించారు.మ్యాచ్ షెడ్యూల్ ఇలాభారత్ - పాకిస్థాన్ మధ్య ఫైనల్‌అంటే 7.30 గంటలకు టాస్ వేస్తారు. ఈ మ్యాచ్‌ను సోనీ లివ్ ఓటీటీలోనూ, సోనీ స్పోర్ట్స్ ఛానళ్లలోనూ ప్రత్యక్షంగా వీక్షించొచ్చు. దుబాయ్ పిచ్ సాధారణంగా బ్యాటింగ్‌తోపాటు బౌలింగ్‌కు అనుకూలంగా ఉంటుంది. టాస్ నెగ్గే జట్టు తొలుత బౌలింగ్ తీసుకొనే అవకాశాలు ఎక్కువ. మరి ఆసియా కప్ ఫైనల్‌లో ఏం జరుగుతుందో తెలియాలంటే వేచి చూడాల్సిందే.




## విండీస్‌పై 'చారిత్రక' విజయం
# వారికి అంకితం: నేపాల్ కెప్టెన్ రోహిత్



అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో నేపాల్ ఓ ఘనతను తన ఖాతాలో వేసుకుంది. తొలిసారి ఐసీసీ పూర్తిస్థాయి సభ్యదేశంపై విజయం సాధించడం గమనార్హం. అందుకోసం 180 మ్యాచులు వేచి చూసింది. యూఏఈ వేదికగా వెస్టిండీస్‌తో జరుగుతున్న మూడు టీ20ల సిరీస్‌లో నేపాల్ తొలి మ్యాచ్‌ను 19 పరుగుల తేడాతో గెలిచింది. ఈ విజయాన్ని జెన్ జెడ్ నిరసనల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి అంకితం ఇస్తున్నట్లు నేపాల్ కెప్టెన్ రోహిత్ పౌడెల్ తెలిపాడు. టెస్టు క్రికెట్ ఆడే జట్టుపై విజయం సాధించడం ఆనందంగా ఉంది. ఇందు కోసం మేం చాలా ఏళ్లుగా ఎదురు చూస్తున్నాం. ఇప్పుడు సాకారమైంది. యూఏఈ వేదికగా జరుగుతున్న ఈ సిరీస్‌లో మాకు శుభారంభం దక్కింది. ఇక్కడ 150 పరుగులను కాపాడుకోవచ్చని భావించాం. అందుకు తగినట్లుగానే బౌలింగ్ చేశాం. మా స్పిన్నర్లు అదరగొట్టారు. కరణ్, సోంపాల్ ఎంతో అనుభవం కలిగిన క్రికెటర్లు. ప్లేయర్ ఆఫ్ ది అవార్డును నిరసనల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి అంకితం చేస్తున్నా. గత నెల మాకు అత్యంత దుర్భర కాలం. ఈ విజయంతో మా నేపాల్ ప్రజలకు కాస్త సంతోషం ఇచ్చినట్లు అవుతుంది. ఇది ఆరంభం మాత్రమే. భవిష్యత్తులోనూ మరిన్ని విజయాలు సాధించేందుకు ప్రయత్నిస్తాం" అని రోహిత్ తెలిపాడు. తొలుత బ్యాటింగ్ చేసిన నేపాల్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 148 పరుగులు చేసింది. కెప్టెన్ రోహిత్ పౌడెల్ (38), కుశాల్ మల్లా (30), గోల్సాన్ ఝా (22) రాణించారు. విండీస్ బౌలర్లలో హోల్డర్ 4, నవిన్ బిదైసీ 3, అకీల్ ఒక వికెట్ తీశారు. నవిన్ బిదైసీ (22)నే టాప్ స్కోరర్. నేపాల్ బౌలర్లు సమష్టిగా రాణించి విండీస్‌ను (%దీజూ జఔ×%) కట్టడి చేశారు.


KANCHARLA UPENDRA IN
PRODUCEER KANCHARLA ATCHUTA RAO
IPC 369
STORY - SCREENPLAY - WRITTEN - DIRECTION
VIJAY RAGHUNADHABHATLA
CO PRODUCEERS K SUBBALAKSHMI & K SUNEETHA
DOP GUNA SEKHARAN EDITING & DI SHYAM KUMAR P CO DIRECTORS RAJU & AKHIL


SSLS CREATIONS
వధ
ఒక భీరుడి సంహారం
Producer: Upendra Kancharla Written & Directed by Borra Nani Shankar
Co-producers: Kancharla Subbalaxmi, Kancharla Sunitha
Music director: Siv sriram, D.O.P: Sankirth Raahul Machineni, Poster Designer: Kapil G
Direction Team: Mathala Manikanta, B. Rupesh, Siva Production Manager: Ram Kammari


SRI KANCHARLA ATCHUTA RAO
PROUDLY PRESENTS
SSLS Creatio
Yadha Kumar's
VICTOR OVER ENEMIES
PRODUCER K.UPENDRA DIRECTOR YADHA KUMAR CO PRODUCERS K SUBBA LAKSHMI, K SUNITHA
GUNASEKARAN RAGHU KUNCHE SHYAM KUMAR .P PRASADULA MADHUBABU DRAGON PRAKASH B. KRISHNA DEVARAJ
RAJ KRISHNA BALU LOOKS RAJSEKHAR UTTAR KUMAR CHANDU RAMESH SURYANARAYANA TRINADH BABU
K. JANARDHAN VENKAT SEKHAR SURYA PRAKASH RAO PUSHYAMI RAMANA SUDHEER NAGARAJU

# యాక్షన్ లోకి గుంటూరు పిల్ల!

మీనాక్షి చౌదరి కి చెప్పుకోవడానికి సక్సెస్ లున్నా? చేతిలో అవకాశాలు మాత్రం కనిపించడం లేదు. ప్రస్తుతంఅనగనగా ఒక రోజు%-% చిత్రంలో నటిస్తోంది. తెలుగులో నటిస్తోన్న ఒకే ఒక్క చిత్రమిది. ఇలాంటి సమయంలోనే పక్క పరిశ్రమలు అనుకోకుండా ఆదుకుంటాయి. అది మీనాక్షి విషయంలో కూడా ప్రూవ్ అవుతుంది. ఇటీవలే బాలీవుడ్ హిట్ ప్రాంచైజీ %-%ఫోర్స్%-% లో ఛాన్స్ అందుకుంటున్నట్లు వార్తలొచ్చాయి. తాజాగా అది నిజమేనని కన్ఫమ్ అయింది. ఇప్పటి వరకూ మీనాక్షి బాలీవుడ్ లో లాంచ్ అవ్వలేదు. దీంతో ఇదే బాలీవుడ్ డెబ్యూ అవుతుఅలియాభట్ నో చెప్పడంతఇందులో అమ్మడు జాన్ అబ్రహంతో రొమాన్స్ చేయబోతుంది. అంతేకాదు మీనాక్షి పాత్ర పవర్ పుల్ గానూ ఉంటుంది. ఇది పూర్తి యాక్షన్ ప్యాక్డ్ చిత్రం కావడంతో మీనాక్షి పాత్ర కూడా యాక్షన్ తోనే నిండి ఉంటుంది. దీనిలో భాగంగా యాక్షన్ సన్నివేశాలకు సంబంధించి వర్క్ షాపులకు కూడా హాజరవుతుందన్నది తాజా సమాచారం. నవంబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలు కానుంది. ఈ నేపథ్యంలోనే మీనాక్షి పాత్రను ఫైనల్ చేసి వర్క్ షాప్ లు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి ఈ పాత్ర కోసం బాలీవుడ్ లో అలియాభట్ ని ట్రై చేసాంఇకపై బాలీవుడ్ పై ఫోకస్కానీ అలియా భట్ బిజీ షెడ్యూల్ కారణంగా డేట్లు ఇవ్వలేకపోయింది. దీంతో ఆ ఛాన్స్ మీనాక్షివరించింది. సరిగ్గా టాలీవుడ్ లో అవకాశాలు లేని సమయంలో వచ్చిన అవకాశం కావడంతో మీనాక్షి ఆనందంతో ఉబ్బితబ్బిబుతోంది. ఈ సినిమా సక్సెస్ అయితే అమ్మడు బాలీవుడ్ లో స్థిరపడే అవకాశాలున్నాయి. కెరీర్ టాలీవుడ్ లో మొదలైన ఏ నటి అయినా అంతిమంగా బాలీవుడ్ లో స్థిరపడాలనే గోల్ తోనే ఉంటారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో మీనాక్షి ఇకపై బాలీవుడ్ పై ఫోకస్ చేసే అవకాశం ఉందిఓ సంచలన ప్రాంచైజీ ఇదిఫోర్స్ బాలీవుడ్ హిట్ ప్రాంచైజీలో ఒక్కటి. ఏసీపీ యశ్వర్ధన్ సింగ్ పాత్రలో జాన్ పోర్స్ సినిమాతో ఎంత ఫేమస్ అయ్యాడు. అప్పటి నుంచి %-%ఫోర్స్%-% అన్నది ఓ ప్రాంచైజీ గా మారిపోయింది. ఈ ప్రాంచైజీ నుంచి ఇప్పటి వరకూ రిలీజ్ అయిన రెండు చిత్రాలు మంచి విజయం సాధించాయి. ఈనేపథ్యంలో %-%ఫోర్స్ 3%-%పై భారీ అంచనాలు ఏర్పడు తున్నాయి. జాన్ అబ్రహం ఏసీపీ యశ్వర్ధన్ సింగ్ పాత్రను బలంగా నమ్మడంతో మరోసారి పోర్స్ ప్రాంచైజీని రీబూట్ చేస్తున్నారు. ఈసారి దర్శకత్వం బాధ్యతలు భావ్ దూలియాకు అప్పగించారు.

# ఇదంతా అతడి నమ్మకం వల్లే: త్రిప్తి దిమ్రీ





యానిమల్ విడుదలయ్యాక అనూహ్యంగా త్రిప్తి నేషనల్ క్రష్ అనే టైటిల్ ని కూడా సొంతం చేసుకుంది. సందీప్ వంగా ఆ రోజు తనను నమ్మి జోయా అనే పాత్రను ఆఫర్ చేయకపోతే ఏం జరిగేదో త్రిప్తి ఊహించుకుంటోంతన కెరీర్ గేమ్ ఛేంజింగ్ హిట్ని అందించిన దర్శకుడిని ఏ నటీమణి అయినా మర్చిపోగలరా? ఇప్పుడు త్రిప్తి దిమ్రీ కూడా అందుకు మినహాయింపు కాదు. ఈ బ్యూటీ నటి అయ్యాక, వరుసగా సినిమాల్లో నటిస్తోంది. కానీ ఆశించిన గుర్తింపు దక్కలేదు. లైలా మజ్ను, ఖాళా, బుల్బుల్ లాంటి చిత్రాల్లో నటించింది. కానీ ఆ సినిమాలను ఎవరూ పట్టించుకోలేదు. ఆ సమయంలో త్రిప్తి అస్సలు ఊహించలేదు. తన లైఫ్ గేమ్ ఛేంజింగ్ సినిమాని ఒక తెలుగు దర్శకుడు అందిస్తాడని.. అది కూడా రణబీర్ కపూర్ లాంటి పెద్ద హీరో సినిమాలో నటించే అవకాశంఒకే ఒక్క %-%యానిమల్%-% చిత్రం త్రిప్తి దిమ్రీ దశను మలుపు తిప్పేసింది. యానిమల్లో చేసింది చిన్న పాత్రలోనే అయినా అది తన కెరీర్ గేమ్ ఛేంజర్ గా మారింది. ఈ సినిమా విడుదలైన తర్వాత త్రిప్తి దిమ్రీ ఎవరు? అంటూ గూగుల్ లో ఆరాలు తీసారు. మీడియా విస్తృతంగా తన గురించి ప్రచారం చేసింది. అంతేకాదు త్రిప్తి దిమ్రీ నటించిన గత చిత్రాలు లైలా మజ్ను, ఖళా , బుల్బుల్ లను కూడా ప్రజలు చూడటానికి ప్రయత్నించారు. జీవితం 360 డిగ్రీల మలుపు తీసుకుందని చెప్పింది త్రిపియానిమల్ విడుదలయ్యాక అనూహ్యంగా త్రిప్తి %-%నేషనల్ క్రష్%-% అనే టైటిల్ ని కూడా సొంతం చేసుకుంది. సందీప్ వంగా ఆ రోజు తనను నమ్మి జోయా అనే పాత్రను ఆఫర్ చేయకపోతే ఏం జరిగేదో త్రిప్తి ఊహించుకుంటోంది. అందుకే వీలున్న ప్రతిసారీ సందీప్ ని తలచుకుంటోంది. తన జీవితాన్ని మార్చేసిన సినిమాగా యానిమల్కు క్రెడిట్ దక్కుతుందని త్రిప్తి చెప్పారు.ఫిలింఫేర్తో ఇంటర్వ్యూలో త్రిప్తి మాట్లాడుతూ..%--%యానిమల్ ఒక వరం. లైలా మజ్ను సమయంలో నాకు లభిస్తుందని భావించిన గుర్తింపు, వాస్తవానికి యానిమల్తో వచ్చింది. ఇది చాలా చిన్న పాత్ర కాబట్టి గుర్తింపు వస్తుందా? అని అనుకున్నాను.. కానీ దర్శకుడు సందీప్ వంగా సర్ నాపై నమ్మకం ఉంచారు. ఈ సినిమా నాకు చాలా మంచి అవకాశమని అన్నారు. ఆయన చెప్పినదంతా సరిగ్గా జరిగింది. ఇది గొప్ప ఆశీర్వాదం.. నా నటనకు ప్రేమ కురిసింది. యానిమల్ కారణంగా ప్రజలు తిరిగి నా గత చిత్రాలు బుల్బుల్, ఖాలా, లైలా మజ్ను చూడటం నాకు సంతోషాన్నిస్తోంది%--% అని అన్నారుసెట్లో భయపడతారా? అన్న ప్రశ్నకు త్రిప్తి సమాధానం ఇచ్చింది. %--%నేను ప్రతి సినిమాకి భయపడతాను.. మొదటి ఐదు రోజులు ఈ భయం. ఎదుటి వ్యక్తిని నేను అర్థం చేసుకున్నానా లేదా? అంటూ భయపడుతుంటాను. కొద్దిరోజులు అలవాటయ్యాక ఆస్వాధించడం మొదలవుతుంది. నటిగా స్వీయ విమర్శ సహజం. అది ప్రక్రియలో భాగం%--% అని తెలిపిందికెరీర్ విషయానికి వస్తే.. త్రిప్తీ తదుపరి ప్రభాస్తో %-%స్పిరిట్%-%లో నటిస్తుంది. భూల్ భూలయ్యా 3 సహనటి మాధురీ దీక్షిత్తో %-%మా బెహెన్%-% అనే చిత్రానికి సంతకం చేసింది. సందీప్ వంగా %-%యానిమల్ పార్క్%-%లోను నటించాల్సి ఉంది.



## కొత్త 'కాంతార' కి సెంచరీ సునాయాసమేనా!

కాంతార చాప్టర్ వన్- పై తెలుగు మార్కెట్ లో అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో? చెప్పాల్సిన పనిలేదు. చెప్పుకో వడానికే ఇది కన్నడ సినిమా? కానీ బజ్ మాత్రం తెలుగు స్ట్రెయిట్ సినిమాకు ఉన్నంత ఉంది. ఇటీవల రిలీజ్ అయిన ట్రైలర్ తో అది పీక్స్ కు చేరింది. ఈ చిత్రాన్ని బన్నీ వాస్ సమర్పించడం సినిమాకు కలిసొచ్చింది. ఓ పెద్ద నిర్మాణ సంస్థ కూడా రిలీజ్ లో భాగమవ్వడంతో ఈ రేంజ్ బజ్ కి మరో కారణంగా చెప్పొచ్చు. మరి ఈ సినిమా తెలుగు మార్కెట్ నుంచే వంద కోట్లు రాబట్టే సత్తా ఉందా? అంటే అవుననే టాక్ వినిపిస్తోంది. ట్రేడ్ వర్గాలు సైతం ఈ విషయాన్ని నొక్కి వొక్కాణిస్తున్నాయి.కాంతారా చాప్టర్ వన్ లో ఏం చెప్పబోతున్నారు? అన్న దానిపై తెలుగు ఆడియన్స్ లో ఒకటే ఆసక్తి నెలకొంది. రెండవ భాగాన్ని మరింత రిచ్ గా డిజైన్ చేసినట్లు ట్రైలర్ తో క్లారిటీ వచ్చేసింది. ఇవన్నీగాంతార 2 కలిసొచ్చే అంశాలే. సినిమాలో తెలుగు నటులు లేకపోయినా ఈ రేఉంజ్ లో బజ్ కి కారణం ప్రేక్షకులు చూపిస్తోన్న ఆదరణ కారణమని తెలుగు వెర్షన్ నిర్మాతలు అభిప్రాయపడుతున్నారు. ఓసారి వంద కోట్ల వసూళ్ల లెక్కల్లోకి వెళ్తే..కాంతార ఎలాంటి అంచనాలు లేకుండానే 50కోట్లు తెలుగు నుంచే రాబట్టిందిఅప్పటికి రిషబ్ శెట్టి ఎవరో తెలియదు. కేవలం సినిమాలో కంటెంట్ తో ఈ రేంజ్ లో వసూళ్లు రాబట్టింది. కన్నడ సంస్కృతిని కథలో హైలైట్ చేయడం కలిసొచ్చింది. క్లైమాక్స్ కూడా అంతే ఆసక్తికరంగా ముగిస్తూ %-%కాంతార 2%-%ని ప్రకటించారు. దీంతో %-%కాంతార%-%కు ముందు కథను ప్రేక్షకులు %-%కాంతార 2%-% లో చూడబోతున్నారు. దీంతో అక్కడ పండగ సంప్రదాయానికి కథలో పెద్ద పీట వేస్తారనే అంచనాలు బలంగా ఉన్నాయి.తొలి షోతో టాక్ పాజిటివ్ గా తెచ్చుకుంటే వంద కోట్లు పెద్ద విషయం కాదని ట్రేడ్ అంచనా వేస్తోంది. %-%అక్టోబర్ 2%-%న రిలీజ్ అవుతున్న సినిమాకు పోటీగా కూడా మరే సినిమా లేదు. దసరా కానుకగా రిలీజ్ అవుతోన్న ఏకైక పెద్ద చిత్రంగా %-%కాంతార%-% చాప్టర్ వన్ మాత్రమే కనిపిస్తోంది. దీంతో థియేటర్ల పరంగా ఎలాంటి ఇబ్బంది ఉండదు. కావాల్సినన్ని థియేటర్లు అందుబాటులో ఉంటాయి.

## క్వీన్ ఆఫ్ బ్యూటీ అనసూయ భరద్వాజ్

దీంతో బికినీ కంటే ఘాటుగా ఆ లుక్స్ ఉన్నాయని కొందరు పాజిటివ్ గా రెస్పాండ్ అవుతున్నారు. ఇక ఇప్పటికే నటిగా అనసూయ మంచి క్రేజ్ అందుకుంది.అనసూయ భరద్వాజ్ ఎప్పటికప్పుడు తన ఫ్యాషన్ ఫోటోషూట్లతో, లైఫ్ స్టైల్ అప్డేట్స్తో సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటుంది. లేటెస్ట్ గా ఆమె షేర్ చేసిన స్విమ్మింగ్ పూల్ ఫోటోలు నెట్టింట్లో చర్చనీయాంశంగా మారాయి. బ్లాక్ స్విమ్ సూట్లో ఐస్లాండ్ చల్లని వాతావరణంలో అనసూయ సేదతీరుతున్న ఫోటోలు ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయిసన్ గ్లాసెస్తో స్టైలిష్గా, ఫ్రెష్గా కనిపించిన ఆమె లుక్స్ ఫ్యాన్స్కి కొత్త అనుభూతిని కలిగిస్తున్నాయి. దీంతో బికినీ కంటే ఘాటుగా ఆ లుక్స్ ఉన్నాయని కొందరు పాజిటివ్ గా రెస్పాండ్ అవుతున్నారు. ఇక ఇప్పటికే నటిగా అనసూయ మంచి క్రేజ్ అందుకుంది. ఆమె బుల్లి తెరపై యాంకర్గా కెరీర్ ప్రారంభించి, టాప్ టెలివిజన్ హోస్ట్గా పేరు సంపాదించిందిముఖ్యంగా "జబర్దస్త్" వంటి షోల ద్వారా బుల్లితెర ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించింది. ఆ తరువాత సినిమాల్లో కూడా తన ప్రతిభను చూపించింది. రంగస్థలం, పుష్ప వంటి చిత్రాల్లో కీలక పాత్రలు పోషించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ప్రత్యేకంగా పుష్ప సినిమాలో అనసూయ, తన నెగటివ్ షేడ్స్తో కూడిన నటనకు మంచి ప్రశంసలు అందుకుందిఇక టెలివిజన్లో మాత్రమే కాదు, వెబ్సిరీస్లు, సినిమాలు, స్టేజ్ షోలు ఇలా విభిన్న రంగాల్లో తన ప్రతిభను రుజువు చేస్తూ ముందుకు సాగుతోంది. సోషల్ మీడియాలో అనసూయ ఎప్పటికప్పుడు తన వ్యక్తిగత జీవితంలోని చిన్నచిన్న క్షణాలను, ఫ్యాషన్ లుక్స్ని పంచుకుంటూ అభిమానులతో కనెక్ట్ అవుతోంది. ఇక లేటెస్ట్ గా ఆమె షేర్ చేసిన ఈ పూల్ ఫోటోలు కొన్ని నిమిషాల్లోనే వేల లైక్స్ సంపాదించాయి. క్వీన్ ఆఫ్ బ్యూటీ అంటూ ఎప్పటికప్పుడు సర్ప్రైజ్ చేసే లుక్స్ ఇస్తోందిని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.



### ఇండస్ట్రీని షేక్ చేయడానికి

## దూసుకొస్తున్న జూనియర్ బెబో



%అందమైన నీలికళ్లు, అద్భుతమైన చిరునవ్వు, ప్రతిభతో బెబో కరీనా కపూర్ పెద్ద తెరపై ఎలాంటి మ్యాజిక్ చేసిందో చెప్పాల్సిన పని లేదు. తనదైన అందం, ఆహార్యంతో కుర్రకారు గుండెల్లో ఈ బ్యూటీ గుబులు పుట్టించింది. సాంప్రదాయ కపూర్ కుటుంబం నుంచి మొదటిసారి కరిష్మా కపూర్ కథానాయికగా అడుగు పెట్టగా, తన సోదరి బాటలోనే కరీనా కూడా బాలీవుడ్ లో అడుగుపెట్టింది. హిందీ చిత్రసీమలో వేగంగా తన ప్రభావం చూపించిన మేటి కథానాయికగా కరీనా కపూర్కు ప్రత్యేక స్థానం ఉంది. బెబోగా అభిమానుల గుండెల్లో నిదురించింఅయితే కరీనా తర్వాత కపూర్ ఫ్యామిలీ నుంచి అచ్చం అలాంటి లుక్ తో ఎవరైనా ఉన్నారా? బెబో వారసురాలిగా అర్హత ఎవరికి ఉంది? అంటే.. ఇప్పుడు దానికి సమాధానం దొరికింది. అచ్చు గుద్దినట్టు డిట్టోగా బెబోలా కనిపించే ఒక బ్యూటీ గురించి ఇప్పుడు ఇండస్ట్రీ మాట్లాడుకుంటోంది. ఆర్యన్ ఖాన్ దర్శకత్వం వహించిన తొలి చిత్రం %-%ది బాలిలిలిడ్స్ ఆఫ్ బాలీవుడ్%-% ప్రీమియర్ లో కెమెరా కళ్లు ఈ అందాన్ని క్యాప్చుర్ చేసాంముంబైలో జరిగిన ఈ వేడుకలో తన తండ్రి రజత్ భేడీతో కలిసి అందరి దృష్టిని ఆకర్షించిన ఈ బ్యూటీ పేరు వెరా భేడీ. వివాన్ అనే సోదరుడు తనకు ఉన్నాడు. వివాన్ కూడా ఇండస్ట్రీలో పని చేస్తున్నాడు. %-%ది బాడ్స్ ఆఫ్ బాలీవుడ్%-% చిత్రం కోసం ఆర్యన్ తో కలిసి పని చేసాడు. ఇప్పుడు వెరా భేడి లుక్స్ చూశాక చాలా మంది కరీనా కంటే అందంగా ఉంది! అంటూ కితాబిచ్చారు. నీలి కళ్లతో మాయాజాలం చేస్తోందని ప్రశంసించారు. అచ్చం కరీనాలా కనిపిస్తోందని కొందరు వ్యాఖ్యానించారు. మొత్తానికి ఈ రెస్పాన్స్ చూశాక రజత్ భేడి ఆనందంతో ఉబ్బితబ్బిబ్బవుతున్నాడు. ప్రపంచవ్యాప్తంగా వెరా గురించి ఎంక్వయిరీలు మొదలయ్యాయని చెప్పాడు. అమెరికా, కెనడా, లండన్, దుబాయ్ అన్ని దేశాల నుంచి ప్రజలు ఫోన్ చేస్తున్నారు అని భేడీ ఆనందం వ్యక్తం చేసాడు. వెరా చాలా సింపుల్.. ఎప్పుడూ ఇలాంటివి చూడలేదు. తన జీవితంలో తండ్రితో కలిసి రెడ్ కార్పెట్ కార్యక్రమానికి వెళ్లడం ఇదే మొదటిసారి అని తెలుస్తోందివివాన్, వెరా ఇద్దరూ సినీపరిశ్రమలోకి వస్తారా? అని ప్రశ్నించగా, తప్పకుండా వస్తారని రజత్ భేడి వెల్లడించారు. ప్రస్తుతం వివాన్ ఆరంగేట్రం గురించి ప్లాన్ చేస్తున్నామని, త్వరలోనే కొత్త విషయం వింటారని అన్నారు. వెరా భేడి కూడా నటి అవుతుందా? అన్న ప్రశ్నకు.. ఇప్పటివరకూ లేదు.. ఇప్పుడిప్పుడే ఆలోచిస్తోందని తెలిపాడు. మొత్తానికి బెబో లుక్స్ తో మరో బ్యూటీ బాలీవుడ్ ని షేక్ చేయబోతోంది.

Chief In Editor By KANCHARLA ATCHUTA RAO PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA...D.NO. 1-96-3,LIG-239/5,SECTOR-5,MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. "RNI,Title-Code:-APTEL/25/A2169", PRINTED By CHAITANYAVARADHI PRINTERSD.NO. 3-9, BHARINIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL :kancharlamediapvtltd@gmail.com, CELL : 8374758811